సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మంగళవారం | 11 ఫిబ్రవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 111
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.చతుర్దశి రా.7.00, పుష్యమి సా.6.55, వర్జ్యం లేదు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.36 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.49 వరకు

## కిక్కిరిసిన ప్రయాగ్‌రాజ్ దారులు



6లో

● దాదాపు అన్ని మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు ● వాహనాల రద్దీ దృష్ట్యా గూగుల్‌లో చూసుకొని వెళ్లాలన్న ఎంపి సిఎం మోహన్ యాదవ్ ● స్వచ్ఛంద సంస్థల సహకారంతో యాత్రికులకు భోజనాలు

## నష్టాల్లో ముగిసిన మార్కెట్‌లు



5లో

● స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామన్న ట్రంప్ ● 548 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 178 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## అమెరికా బాటలో బ్రిటన్ పయనం



6లో

● అక్రమ వలసదారులకు యూకే కొరడా ● పార్లమెంటులో కొత్త బిల్లు తీసుకురావాలని నిర్ణయం ● కఠిన నిబంధనలతో కూడిన కొత్త బిల్లుపై పార్లమెంటులో ఓటింగ్‌కు చాన్స్

# పరీక్షలే సర్వస్వం కాదు

## మనం రోబోలం కాదు, మనషులం

● ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దు ● బ్యాటర్‌కు బంతి మాత్రమే కన్పించాలి ● పరీక్షాపే చర్చలో విద్యార్థులకు మోడీ సలహాలు ● చర్చ వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ప్రధాని ● నేరుగా మాత్రం 36 మంది వచ్చువల్‌గా లక్షల్లో పాల్గొన్న కార్యక్రమం



6లో

పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఢిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది.

జగన్‌కు ప్రతిపక్ష నేత

## హోదా రాదు



7లో

● జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే బాగుంటుంది ● 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ● ఢిల్లీలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ ప్రెస్ మీట్ ● 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే జగన్‌పై చర్యలు

విజన్-2047లో బ్యాంకులు

## భాగస్వాములు కావాలి

● ఆహార అలవాట్లు మారాయి, అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వచ్చేస్తోంది ● హార్టికల్చర్ సాగుకు, ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి ● రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదు, దీనికోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి ● ఎస్ఎల్ బిసి సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్‌లను కోరారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు.



## సీఎంకు షర్మిల లేఖ

పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి రంగా పేరు పెట్టాలని వినతి

వివరాలు-2లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


బోదకాలు వ్యాధి నివారణకు

## మందుల పంపిణీ

● ఈ ఏడాది మొదటి విడత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా ● రాష్ట్రంలో 41 వేల బోదకాలు బాధితులు- గత దశాబ్దంలో దాదాపు 200 మందికి వ్యాధి సంక్రమణ ● 2030 నాటికి రాష్ట్రంలో బోదకాలు వ్యాప్తిని అరికడతామన్న రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

దేశ వ్యాప్తంగా 2030 నాటికి బోదకాలు వ్యాధి విస్తరణను అరికట్టే కార్యక్రమంలో భాగంగా నేడు 13 రాష్ట్రాల్లోని 111 జిల్లాల్లో ఈ వ్యాధి నివారణ మందుల పంపిణీని చేపట్టారు.మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌గా పిలవబడే ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారంనాడు ప్రారంభించారు.



2లో

శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు

## సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



2లో

కాళహస్తీశ్వర స్వామి మహాశివ రాత్రి బ్రహ్మోత్స వాలకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుని ఆలయ అధికారులు, అర్చకులు ఆహ్వానిం చారు. సచివాలయం లో సీఎంను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, ప్రధాన అర్చకులు అందించారు. ఈనెల 21వ తేదీ నుంచి మార్చి 6వ తేదీ వరకు శ్రీకాళహస్తిలో జరిగే బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాలని సీఎంను కోరారు.

కోళ్ల మృత్యువాతతో

## ఆందోళన చెందవద్దు

● కోళ్లకు వైరస్ సోకకుండా అధికార బృందం ముందు జాగ్రత్తలను చేపట్టిందని వెల్లడి ● గ్రామంలో, ఫౌల్ట్రీ సంబంధిత ప్రదేశాల్లో అధికారులు శానిటేషన్ ప్రక్రియ చేపట్టాలి ● కానూరు అగ్రహారానికి 10 కి.మీ ల పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించిన మంత్రి దుర్గేష్

నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు అగ్రహారంలో 50వేల కోళ్లు మృాఎత్యువాత పడ్డాయన్న ఘటనపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృాఎతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు.



## అంతా ఇంతే!




ఆయన టైం బాగోలేనప్పుడు ఎవరేం చేస్తారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో

## బీసీ వాదం

● ఎమ్మెల్సీ ఎన్నికల్లో దూసుకెళ్తున్న బీసీ అభ్యర్థులు ● కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వై. అశోక్ కుమార్, మల్క కొమరయ్య ● వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్, సుందర్ రాజు యాదవ్ ● పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం బీసీ అభ్యర్థులు పోటీ ● గెలుపు ర్యాలీని తలపించిన నామినేషన్ దాఖలు

తెలంగాణ రాష్ట్రంలో బీసీ వాదం బలోపేతం అవుతున్న తరుణంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదం బలపడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు.



7లో

## నేర పూరిత నేతలు రాజకీయాలకు పనికొస్తారా?



● క్రిమినల్ కేసులుంటే ఉద్యోగానికే అనర్హులు.. ● అలాంటిది ప్రజాప్రతినిధులుగా అర్హులేలా? ● ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీంకోర్టు

వివరాలు-6లో

చంద్రయాన్-3 శివశక్తి పాయింట్‌కు భూమిపై

## జీవ కోటికున్నంత వయసు

● విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రదేశానికి సంబంధించిన ఆసక్తికర ఆవిష్కరణ ● పలు అంశాలు వెల్లడించిన ఇస్రో

చంద్రయాన్-3 మిషన్ తో భారత ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మారుమోగింది. అప్పగించిన పనిని విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం ఈ మిషన్ చంద్రుడిపై నిద్రాణ స్థితిలోకి వెళ్లిన విషయం తెలిసిందే. అయితే..అందులో అమర్చిన పరికరాలు అందిస్తున్న సమాచారంతో ఇస్రో శాస్త్రవేత్తలు కొత్త ఆవిష్కరణల దిశగా ముందడుగు వేస్తున్నారు.



వివరాలు-6లో

## అమెరికాలో చేనేత ఎక్స్‌పోలు : మంత్రి సవితతో చికాగో ప్రతినిధులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను అమెరికాలోని చికాగో రాష్ట్ర ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏప్రిల్ లో చికాగో లో వురుద్యూ యూనివర్శిటీ, జీఎస్ఏ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జీఎస్ఏ గ్లోబల్ మిల్లిట్స్ ఎక్స్ పో లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి సవితకు చికాగో ప్రభుత్వ ప్రతినిధి లా షాన్ కె.ఫోర్డ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితతో చికాగో రాష్ట్ర ప్రతినిధులు చర్చించారు. అమెరికాలో చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంపై తమవంతు సాయమందిస్తామన్నారు. ఇందుకోసం పలు రాష్ట్రాల్లో చేనేత ఎక్స్ పో లు నిర్వహిస్తామన్నారు. వురుద్యూ యూనివర్శిటీ ఆధ్వర్యంలో చేనేత వస్త్రాల డిజైన్ల తయారీపై ఆంధ్రప్రదేశ్ చేనేతలకు శిక్షణ కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, అమెరికాలో చేనేత ఎక్స్ పోల నిర్వహణపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దృష్టిపెట్టి తీసుకెళతామన్నారు. నేతన్నలకు నూతన డిజైనింగ్ శిక్షణివ్వడానికి ముందుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ ప్రభాకర్, డాకర్టర్ రాజీవ్, డాక్టర్ మహ్మద్ తాజ్ ముల్ హుస్సేన్, విశ్వభారతి, కె.కృాఎష్ణమూర్తి, తిరునగరి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# విజన్-2047లో బ్యాంకులు భాగస్వాములు కావాలి

● ఆహార అలవాట్లు మారాయి, అగ్రికల్చర్ స్థానంలో హార్టికర్చల్ వచ్చేస్తోంది ● హార్టికల్చర్ సాగుకు, ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి ● రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదు, దీనికోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి ● ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసింది, బ్యాంకులు సహకరించాలి ● గత ప్రభుత్వ అక్రమాలపై విచారణల్లో దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి ● పిఎం సూర్యఘర్ పథకం కింద ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం ● ఎస్ఎల్ బిసి సమావేశంలో సీఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లను కోరారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సిఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కువ వృద్ధి సాధించే అవకాశం ఉందని...దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని...దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికర్చల్ సాగు వస్తుందని...దీన్ని దృాఎష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని పోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందని....దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని.....పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.

**ప్రకృాఎతి సేద్యం గేం ఛేంజర్**

బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదు....సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా వురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృాఎతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృాఎతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి.

**రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదు**

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాల్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎంఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సిఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు.

**దర్యాప్తు సంస్థలకు సహకరించండి**

గత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని...వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందని...ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇచ్చి సహకరించాలని సిఎం సూచించారు.

**ఏడాదిలో 20 లక్షల ఇళ్లకు సౌర విద్యుత్**

కేంద్ర పథకాలను అందిపుచ్చుకుని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పానికి బ్యాంకులు మద్దతుగా ఉండాలని సిఎం అన్నారు. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు. 2 కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ కార్యక్రమం అమలు ద్వారా అనూహ్య ఫలితాలు వస్తాయి. ప్రజలకు ఉపయోగపడే ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం అవ్వాలి. ఈ పథకం ద్వారా ఉచితంగా తమ అవసరాలకు విద్యుత్ పొందడమే కాకుండా...తమ ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే విద్యుత్‌తో ప్రజలు ఆదాయం పొందే అవకాశం ఉంది అని సిఎం అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రానున్నాయని...వాటికి బ్యాంకులు రుణాలు ఇచ్చి సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ సీఈఓ మనిమేఖలై, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.... ఏపీ అభివృాఎద్ధిలో వ్యవసాయ, అనుబంధ రంగాలు గ్రోత్ ఇంజన్‌లుగా ఉన్నాయి. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 20 శాతం వృాఎద్ధి సాధించాలని సీయం నిర్దేశించారు. గత ఏడాదితో పోలిస్తే కౌలు రైతులకు రుణాలు అందించడంలో పరిస్థితి మెరుగ్గా ఉంది. డ్రోన్ల వినియోగానికి బ్యాంకులు రైతులకు సహకారాన్ని అందించాలి. కౌలు రైతులకు సంబంధించి కొంతభూమిలో యజమానికి రుణం ఇచ్చినందున మిగతా భూమికి కౌలు రైతులకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకులు నిరాకరిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి. కౌలు రైతులకు కూడా రుణాలు ఇవ్వాలని కోరుతున్నా. అని అన్నారు.

ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... రాష్ట్రాభివృాఎద్ధిలో బ్యాంకుల పాత్ర ఎంతో కీలకమైంది. పేద ప్రజల సంక్షేమానికి మరింత తోడ్పాటును అందించాలి. రాష్ట్ర వునర్నిర్మాణానికి బ్యాంకులు సహకరించాలని కోరుతున్నా. రైతులకు డ్రోన్లు అందించే కార్యక్రమానికి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ప్రజలకు ఫైనాన్షియల్ లిటరసీపై పూర్తి అవగాహన కల్పించేందుకు బ్యాంకులు కృాఎషి చేయాలి. హెల్, వెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో భాగస్వాములు కావాలి అని బ్యాంకర్లను కోరారు.

రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఒక కుటుంబం ఒక ఆంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాన. ఎంఎస్ఎంఇ రంగంలో రుణాల కల్పనకు నూతన విధానాన్ని బ్యాంకులు అనుసంరించాలి. ఔత్సాహికులకు తగిన తోడ్పాటును అందించాలని కోరుతున్నా. స్వయం సహాక బృాఎందాలకు పీఎంఈజీపీ కింద తగిన రుణాలు అందించాలి అని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ.... వ్యవసాయ రుణాల మంజూరులో ప్రగతి మెరుగ్గా ఉందని, ఎంఎస్ఎంఇ, స్వయం సహాయక రంగాలకు మరింత పెద్దఎత్తున రుణాలు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో బ్యాంకులు మరింత సహకారాన్ని అందించాలని, ముఖ్యంగా పియం సూర్యఘర్ పథకానికి తగిన తోడ్పాటునిందించాలని కోరారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల()ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వీటి ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు.

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈఓ, ఎండి ఎ.మణిమేఖలై స్వాగతోపన్యాసం చేస్తూ.... ఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఐటి, పారిశ్రామిక రంగాల్లో తగిన అభివృాఎద్ధి కనబడుతోందని, ఇటీవల ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 2024-25 బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక()అమలుకు సంబంధించి గత డిశంబరు నెలాఖరు నాటికి రూ.5.40 లక్షల కోట్ల రుణాలందించాలని లక్ష్యం కాగా రూ.5.34 లక్షల కోట్ల రుణాలిచ్చి 99 శాతం లక్ష్యాన్ని సాధించినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ2.64 లక్షల కోట్ల రుణాలు లక్ష్యం కాగా రూ.2.37 లక్షల కోట్లు, ప్రాధాన్య రంగంలో రూ.3.37 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.3.26 లక్షల కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఇ రంగంలో రూ.87 వేల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.79, 905 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65 లక్షల కోట్లు రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.2.08వేల కోట్లు విడుదుల చేసినట్లు తెలిపారు.

జాతీయ ఎస్సి కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌బాబు మాట్లాడుతూ... బలహీన వర్గాలకు రుణాలు అందించేందుకు మరింత తోడ్పాటును అందించాలని, ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, విద్యా రుణాల్లో తోడ్పాటును మెరుగుపర్చాలని కోరారు. ముద్రా, స్టాండ్ అఫ్ ఇండియా వంటి వాటిలో లక్ష్యాలకు అనుగుణంగా రుణాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్బీఐ ఆర్డీఎఓ బషీర్ మట్లాడుతూ... డిజిటల్ పేమెంట్స్, సైబర్ సెక్యూరిటీపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈసమావేశంలో నాబార్డు సిజియం ఎంఆర్ గోపాల్, బ్యాకుల రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్లు,వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా ఎల్డీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సోమవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగ నాయకులు మండపం వద్ద ఆయనకు పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డీఎల్వో శ్రీ వరప్రసాదరావు, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, పేష్కార్ శ్రీ రామకృాఎష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ ఇంటికి 8 సీసీ కెమెరాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజకీయాల్లో పెను మార్పులు కనిపిస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఇంట్లో సీఎం క్యాంపు ఆఫీసు ఏర్పాటు చేసుకుని అక్కడే నివాసం కూడా ఉన్న వైఎస్ జగన్ కు ఇప్పుడు కూటమి ప్రభుత్వం చుక్కలు చూపిస్తోంది.తాజాగా జగన్ ఇంటి వద్ద చోటు చేసుకున్న ఘటనల్ని కారణంగా చూపుతూ ఆయన ఇంటికి సీసీ కెమెరాలు పెట్టించింది. తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసం ఉంటున్న రోడ్డులో గతంలో వైసీపీ ప్రభుత్వం భారీ మార్పులు చేసింది. కరకట్టలా ఉన్న రోడ్డును భారీగా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేయించింది. సీఎం నివాసానికి వెళ్లే దారి కాబట్టి రోడ్డుపై బ్యారికేడ్లు పెట్టి ఆంక్షలు కూడా విధించింది. దీంతో ఎవరూ అనుమతి లేకుండా ఆ రోడ్డులోకి వచ్చే వీలుండేది కాదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారిపోయింది.కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక జగన్ ఇంటి రోడ్డుపై ఉన్న బ్యారికేడ్లను తొలగించిన పోలీసులు.. సాధారణ ప్రజలకు రాకపోకలకు అనుమతించారు. దీంతో కొన్ని నెలలుగా ఇక్కడ సాధారణ రాకపోకలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే వరుసగా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తొలుత ఇక్కడ వైసీపీ కార్యాలయాన్ని ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే పోలీసులు కూల్చేశారు. అనంతరం టీడీపీ కార్యకర్తలు నారా లోకేష్ వుట్టినరోజు సందర్భంగా జగన్ ఇంటి ముందు కార్లు, బైక్ లతో హారన్లు కొడుతూ హంగామా చేశారు. తాజాగా ఓ అగ్నిప్రమాదం కూడా చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజా అగ్నిప్రమాదంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ వైసీపీ ఆఫీస్ కమ్ జగన్ నివాసంగా ఉన్న ప్రాంతంలో సీసీ కెమెరాల ఫుటేజ్ ఇవ్వాలని కోరింది. దీనికి వైసీపీ నిరాకరించడంతో చేసేది లేక రోడ్డుపైనే జగన్ ఇంటికి 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ సిబ్బంది నిన్న ఈ సీసీ కెమెరాలను బిగించి వెళ్లారు. ఇవాళ్టి నుంచి ఇవి అందుబాటులోకి వస్తున్నాయి. దీంతో రోడ్డుపై జరిగే ఘటనలతో పాటు జగన్ ఇంటికి వచ్చే వారి కదలికల్ని సైతం గమనించేందుకు వీలు కలిగింది. దీనిపై వైసీపీ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## దక్షిణాది రాష్ట్రాల్లో డిప్యూటీ సీఎం పర్యటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జ్వరం నుంచి కోలుకున్న పవన్.. 12, 13, 14 తేదీల్లో కేరళ, తమిళనాడులోని అనంత పద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుస రామస్వామి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్త సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాల సందర్శించనున్నారు. .. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా పవన్ కల్యాణ్ పర్యటనకు ప్రాధాన్యత లభిస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు.

## మానవత్వం చాటిన హోమ్‌మంత్రి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రోడ్డు ప్రమాద బాధితురాలికి స్వయంగా సపర్యలు చేసి హోంమంత్రి అనిత మానవత్వం చాటుకున్నారు. హోంమంత్రి అనిత గారు రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం వెళ్తుండగా.. నర్సరావుపేట బైపాస్ రోడ్డులోని వై జంక్షన్ వద్ద బైక్ ప్రమాదం జరిగింది. ప్రమాదాన్ని చూసిన హోంమంత్రి అనిత వెంటనే కాన్వాయ్ ఆపి.. బాధితుల దగ్గరకు వెళ్లారు. గాయపడ్డ యువతికి స్వయంగా సపర్యలు చేశారు. హుటాహుటిన వేరే వాహనంలో ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. ప్రమాదంపై హోంమంత్రి స్పందించిన తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతి నిధి : కాళహస్తీశ్వర స్వామి మహాశివ రాత్రి బ్రహ్మోత్స వాలకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుని ఆలయ అధికారులు, అర్చకులు ఆహ్వానిం చారు. సచివాలయం లో సీఎంను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, ప్రధాన అర్చకులు అందించారు. ఈనెల 21వ తేదీ నుంచి మార్చి 6వ తేదీ వరకు శ్రీకాళహస్తిలో జరిగే బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు సీఎం చంద్రబాబుకు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.

## విచారణకు హాజరుకాలేను



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మను వరుస కేసులు వెంటాడుతున్నాయి. సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లపై అనుచిత పోస్టుల పెట్టిన కేసులో ఇప్పటికే ఎపి సీఐడీ విచారణకు వర్మ హాజరయ్యారు. ఇదే సమయంలో ఆయనకు మరో కేసులో సీఐడీ పోలీసులు నోటీసులు అందజేశారు. ఈరోజు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, తాజా సినిమా ప్రమోషన్ లో బిజీగా ఉన్నానని విచారణకు హాజరు కావడానికి తనకు 8 వారాల సమయం ఇవ్వాలని కోరుతూ తన తరవు న్యాయవాదిని సీఐడీ కార్యాలయానికి వర్మ పంపారు. దీంతో, వర్మకు రేవు మరోసారి నోటీసులు ఇవ్వాలని సీఐడీ అధికారులు యోచిస్తున్నారు. తాజా కేసు వివరాల్లోకి వెళితే 2019లో కమ్మ రాజ్యంలో కడప రెడ్లు పేరుతో ఒక సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ చిత్రం టైటిల్ పై కొందరు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు అనే పేరుతో సినిమాను విడుదల చేశారు. అయితే, యూట్యూబ్ లో మాత్రం కమ్మ రాజ్యంలో కడప రెడ్లు పేరుతోనే విడుదల చేశారంటూ మంగళగిరి సమీపంలోని ఆత్మకూర్ కు చెందిన బండారు వంశీకృాఎష్ణ సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సినిమాలోని అభ్యంతరకర సన్నివేశాలను కూడా తొలగించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ మనోభావాల దెబ్బతినేలా సినిమా తీశారని చెప్పారు. దీంతో, మంగళగిరిలోని సీఐడీ పోలీస్ స్టేషన్ లో నవంబర్ 29న కేసు నమోదయింది. ఈ క్రమంలో, ఆర్జీవీకి సీఐడీ పోలీసులు నోటీసులు అందించారు. ఈరోజు విచారణకు హాజరు కావాల్సి ఉండగా ఆయన డుమ్మా కొట్టారు.

# దేశవ్యాప్తంగా బోదకాలు వ్యాధి నివారణకు మందుల పంపిణీ

● ఏపీలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో రెండు మండలాల్లో కార్యక్రమం ● ఈ ఏడాది మొదటి విడత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా ● మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ నుండి వీసీలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ ● రాష్ట్రంలో 41 వేల బోదకాలు బాధితులు - గత దశాబ్దంలో దాదాపు 200 మందికి వ్యాధి సంక్రమణ ● 2030 నాటికి రాష్ట్రంలో బోదకాలు వ్యాప్తిని అరికడతామన్న రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశ వ్యాప్తంగా 2030 నాటికి బోదకాలు వ్యాధి విస్తరణను అరికట్టే కార్యక్రమంలో భాగంగా నేడు 13 రాష్ట్రాల్లోని 111 జిల్లాల్లో ఈ వ్యాధి నివారణ మందుల పంపిణీని చేపట్టారు. మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ గా పిలవబడే ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారంనాడు ప్రారంభించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తో పాటు అన్ని రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా దేశం ముందుకు సాగుతున్నందున 2030 నాటికి దేశంలో బోదకాలు విస్తరణను పూర్తిగా నిర్మూలించే సమిష్టి ప్రయత్నం విజయం సాధించేందుకు రాష్ట్రమంతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజల భాగస్వామ్యంతో బోదకాలు వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వ్యాధి నిర్మూలన లక్ష్య సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృాఎషి చేస్తుందని ఆరోగ్య శాఖా మంత్రి హామీ ఇస్తూ... ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్ని వివరించారు. మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి జరిగిని వీడియో కాన్ఫరెన్స్లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృాఎష్ణబాబు, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్జి.వీరపాండియన్, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే బోదకాలు నిర్మూలనకు ప్రతి ఏడాదీ ఫిబ్రవరి మరియు ఆగష్టు మాసాల్లో వ్యాధి నిరోధక మందుల సరఫరా జరుగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని విజయనగరం జిల్లా గుర్ల, పార్వతీవురం మన్యం జిల్లా బలిజిపేట మండలాల్లో మందుల పంపిణీ చేపట్టారు. రెండేళ్లలోపు చిన్నారులు, గర్భిణీలు, తీవ్ర అనారోగ్యంతో బాధపడే వారిని మినహాయించి ఇతరులందరికీ మందులు పంపిణీ చేస్తారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వయసును బట్టి తగు మోతాదులో డిఇసి( డై ఇథైల్ కార్బామజైన్) మరియు అల్బెండజోల్ బిళ్లలను పంపిణీ చేస్తారు. ఈ మేరకు గుర్ల మండలంలో 61,015 మందికి, బలిజిపేట మండలంలో 57,875 మందికి బోదకాలు నివారణ మందుల పంపిణీ చేపట్టారు. మొత్తంగా 4,16,116 మందు బిళ్లల్ని పంపిణీ చేయాల్సి ఉంటుంది.

రాష్ట్రంలో మొత్తం 40,877 బోదకాలు వ్యాధి గ్రస్థులున్నారు. ఈ వ్యాధి నిరోధక కార్యక్రమాల ఫలితంగా వ్యాధి విస్తరణ తగ్గుముఖం పట్టి 2014 నుండి 196 మంది ఈ వ్యాధి బారిన పడ్డారు. ఇందులో అత్యధికంగా అవిభక్త విజయనగరం జిల్లాలో ఈ కాలంలో 77 మందికి బోదకాలు వ్యాధి సంక్రమించింది. 50 మంది వ్యాధి గ్రస్థులతో తూర్పుగోదావరి జిల్లా రెండో స్థానంలో ఉంది. కేంద్రం రూపొందించిన నియమాల మేరకు ఒక శాతం కంటే ఎక్కువ మంది ప్రజలకు బోదకాలు వ్యాపిస్తే ఆ ప్రాంతాల్లో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమాన్నిచేపడతారు.

**బోదకాలు వ్యాధిపై పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి**

ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ బోదకాలు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాల్ని విడుదల చేశారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృాఎష్ణ బాబు, కమీషనర్ జి.వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు షర్మిల లేఖ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా నగర ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ఆయన పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ రహదారికి ఆయన పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము కోరుతున్నామన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును ఆమె కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సోమవారం లేఖ రాశారు. వంగవీటి మోహన్ రంగా ప్రజలకు చేసిన సేవలు అనిర్వచనీయమని వైఎస్ షర్మిల అభివర్ణించారు. సామాజిక న్యాయంపై దృాఎష్టి సారించి.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన వాదించారని ఆమె పేర్కొన్నారు. భూమి లేని వారికి భూ పంపిణీ చేసి.. ప్రజల గుండెల్లో రంగా చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారిగా పేరు పెట్టాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలంటూ సీఎం చంద్రబాబును రాసిన లేఖలో ఆమెను కోరారు. ఛానల్ ఫాలో అవ్వండిగుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి వరకు..ఈ జాతీయ రహదారిని నిర్మించారన్నారు. సుమారు 47.8 కిలోమీటర్ల మేర దూరమున్న ఈ విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ ఆరు వరుసల జాతీయ రహదారి కారణంగా విజయవాడ వాసులకు ట్రాఫిక్ కష్టాలు కొంత మేర గట్టెక్కుతాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల ఆశాభావం వ్యక్తం చేశారు.

## కోళ్ల మృత్యువాత ఘటనలో ప్రజలెవరూ ఆందోళన చెందవద్దు

● కోళ్లకు వైరస్ సోకకుండా అధికార బృందం ముందు జాగ్రత్తలను చేపట్టిందని వెల్లడి ● గ్రామంలో, ఫౌల్ట్రీ సంబంధిత ప్రదేశాల్లో అధికారులు శానిటేషన్ ప్రక్రియ చేపట్టాలి ● ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నం ● కొన్నాళ్ల పాటు గ్రామస్థులు చికెన్, గుడ్లు తినవద్దని సూచన ● కానూరు అగ్రహారానికి 10 కి.మీల పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించిన మంత్రి దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు అగ్రహారంలో 50వేల కోళ్లు మృాఎత్యువాత పడ్డాయన్న ఘటనపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృాఎతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. ఈ అంశంపై కలెక్టర్ పి. ప్రశాంతితో పాటు స్థానిక ఎంపీడీవో సి.హెచ్ వెంకట రమణ, ఎమ్మార్వో అచ్యుత కుమారిలతో చర్చించానని ప్రజలెవరూ భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. చనిపోయిన 10వేల కోళ్లను గొయ్యి తీసి పూడ్చి పెట్టే కార్యక్రమాన్ని అధికారులు పూర్తి చేశారని పేర్కొన్నారు. మిగిలిన కోళ్లకు వైరస్ సోకకుండా అవసరమైన ముందు జాగ్రత్తలను అధికారులు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నారని భరోసానిచ్చారు. గ్రామంలో, ఫౌల్ట్రీ సంబంధిత ప్రదేశాల్లో అధికారులు శానిటేషన్ ప్రక్రియ చేపట్టారని తెలిపారు. ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. దయచేసి కొన్నాళ్ల పాటు గ్రామస్థులు చికెన్, గుడ్లు తినవద్దని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ సూచించారు. కానూరు అగ్రహారం గ్రామానికి 10 కిలోమీటర్ల పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని మంత్రి దుర్గేష్ పిలువుని చ్చారు. ప్రత్యేకించి ఫౌల్ట్రీ నిర్వాహకులు ఈ అంశంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వైరస్ సోకిన కోళ్లను తగిన జాగ్రత్తలతో పూడ్చిపెట్టాలని, వాటి తరలింపులో అత్యంత సురక్షిత మార్గాలను అనుసరించాలని ఆదేశించారు. చనిపోయిన కోళ్లను ప్రజలకు విక్రయించవద్దని హెచ్చరించారు.కోళ్లకు ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే, వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా ఫారాలు, ఫీడ్ స్టోరేజీ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే నివారణ సాధ్యమన్నారు. త్వరలోనే ముందస్తు టీకాను వేసి కోళ్లలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ప్రభుత్వం తరవున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కందుల దుర్గేష్ ప్రజానీకానికి భరోసానిచ్చారు.



సూర్య
విజయవాడ
మంగళవారం
11 ఫిబ్రవరి 2025




# రామరాజ్యం పేరుతో దాడులు సహించం

- ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది
- మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రామ రాజ్యం పేరుతో దాడులు చేసే వారిని ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. రామరాజ్యం పేరుతో చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు, నిర్వాహకులు అయిన సౌందర్య రాజన్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.
ఇది హేయమైన చర్య, రామరాజ్యం పేరుతో రౌడీయిజం చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేది లేదు. రాముడి పేరును బద్నామ్ చేస్తూ అరాచక అనాగరిక కార్యక్రమాలకు పాలపడడం దుర్మార్గం వారు చేసే ఆగడాలకు రాముడి పేరును వాడుకుంటు రామరాజ్యం అని చెప్పడం క్షమించని నేరం అంతే కాదు రాముడి భక్తుల మనోభావాలను దెబ్బ తీసే చర్య. కొందరు ప్రజలలో ఉన్న హిందుత్వ భావాన్ని ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్నారు ఇలాంటి వారి పట్ల పోలీసులు ప్రజలు రాజకీయ పార్టీలు అందరూ అప్రమతంగా ఉండాలి.
ఇలాంటి దుర్మార్గపు చర్యలు, అరాచక శక్తుల పట్ల ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుంది. ధర్మాన్ని కాపాడుతూ సమాజ హితం కోసం నిస్వార్థంగా పని చేస్తున్న అర్చకుల పట్ల ఇలాంటి దాడులు అమానుషం. ప్రభుత్వం ఇలాంటి దాడులను ఉపేక్షించదు.. కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు.

# దాడులు చేస్తే సహించే ప్రసక్తే లేదు

- చిలుకూరు ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు
- పోలీసు ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- చిల్కూరు ప్రధాన అర్చకులు రంగరాజన్ తో ఫోన్‌లో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి
- దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాం
- రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో వెల్లడి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చిలుకూరు ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి జరిగింది. ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ కీలక నేతలు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. మొయినాబాద్ మండలం చిలుకూరు శ్రీ బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రంగరాజన్‌ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఫోన్‌లో పరామర్శించారు. ఆ దాడికి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు రంగరాజన్‌ను ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ అగ్రనేతలు పరామర్శించారు. ఈ దాడి ఘటనను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. ఇదిలా ఉండగా చిలుకూరు శ్రీబాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడికి సంబంధించిన అంశాలను రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో వివరించారు. ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవరెడ్డిని రిమాండ్‌కు తరలించామన్నారు.
ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, తన సంస్థలో హిందువులను చేర్పించాలంటూ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ దాడి చేసిందని తెలిపారు..అయితే 2022లో రామరాజ్యం పేరుతో సోషల్ మీడియాలో సంస్థను కొవ్వూరి వీర రాఘవ రెడ్డి ప్రారంభించారని చెప్పారు. ఆ క్రమంలో సోషల్ మీడియాలో భగవద్గీత శ్లోకాలతో పాటు హిందువులు.. ఈ సంస్థలో చేరే విధంగా వీడియోలు పోస్ట్ చేశాడన్నారు. ఈ సంస్థలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే రూ. 20 వేలు జీతం ఇచ్చే విధంగా ప్రకటనలు చేశాడని తెలిపారు. ఈ నేపథ్యంలో రాఘవ రెడ్డి మాటలు నమ్మి దాదాపు 25 మంది ఈ రామరాజ్యం ఆర్మీలో చేరారన్నారు. ఈ జనవరి 24వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని తణుకు పట్టణంలో వీళ్ళంతా సమావేశమయ్యారని వివరించారు. ఇక గుంటూరు జిల్లా కోటప్పకొండలో తల రూ. 2 వేలు చెల్లించి యూనిఫామ్ కుట్టించుకున్నారని తెలిపారు. అయితే ఫిబ్రవరి 7వ తేదీ ఉదయం వీరంతా చిలుకూరుకు మూడు వాహనాల్లో వెళ్లి రంగరాజన్‌పై దాడి చేశారన్నారు. అయితే వీరంతా ఈ దాడికి పాల్పడే ముందు యాప్రాల్‌లో కలిసి ఫోటోలు దిగారన్నారు. నల్లని దుస్తులు ధరించిన 20 నుంచి 25 మంది రంగరాజన్ నివాసానికి మూడు వాహనాల్లో వచ్చారని చెప్పారు. ఆర్థికంగా సపోర్ట్ చేయడంతోపాటు "రామరాజ్యం ఆర్మీ"లో వ్యక్తులను రిక్రూట్ చేయాలంటూ రంగరాజన్‌ను వారు డిమాండ్ చేశారన్నారు. అందుకు ఆయన అంగీకరించలేదన్నారు. దీంతో ఆయనపై దాడి చేశారని.. దీంతో ఫిబ్రవరి 8వ తేదీన తమకు ఫిర్యాదు అందిందని తెలిపారు. అయితే అదే రోజు.. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వీర రాఘవరెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఆయన తండ్రి సౌందర్ రాజన్ సైతం ఇదే దేవాలయంలో అర్చకునికా విధులు నిర్వహించారు. ఇక ఈ దేవాలయం ప్రధాన అర్చకుడి రంగరాజన్ పై దాడి ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన విషయం విధితమే.

## ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడిని ఖండించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగ రాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారు. అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం, బాధాకరం, దురదృష్టకరం. చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని ఖండిస్తూ కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు. వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారు. అటువంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం,బాధాకరం, దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్జన్య చర్యలకు, బెదిరింపులకు, భౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సనాతన ధర్మంపై జరిగిన దాడిగా భావించాలి. ఎలాంటి లాభాపేక్ష లేకుండా.. యువతకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తున్న రంగ రాజన్ దేవాలయాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విషయంలో, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడే విషయంలో ముందువరసలో ఉన్నారు. దీన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. సంబంధిత అధికార యంత్రాంగం ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నాను. భారతీయ జనతా పార్టీ రంగరాజన్‌కి అన్నిరకాలుగా అండగా ఉంటామన్నారు.

## బీజేపీ మతతత్వ ఎజెండాతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ

- కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్
- నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు : మంత్రి పొన్నం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, జిల్లా ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలు%"% మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్‌ని అర్బన్ నక్సల్స్ అని ముద్ర వేస్తున్నారు మతోన్మాదులు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ మతతత్వ ఎజెండాతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ కి తగిన గుణపాఠం చెప్పాలని అభ్యర్థిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్నాని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరంర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకమైన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని, గ్రాడ్యుయేట్లకు కాంగ్రెస్ ఎంతో మేలు చేసిందన్నారు. నాలుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, నాటి ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి గడగడలాడించారన్నారు.
ఈ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకమన్నారు. అనంతరం పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అన్ని కోణాల్లో నుంచి పరిశీలించి సత్తా ఉన్న నరేందర్ రెడ్డి ని అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని, కాంగ్రెస్ అంటే కమిట్మెంట్ పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇస్తామని చెప్పాము ఇచ్చామని, బీజేపీ తో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. డిపాజిట్ రాదనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, కేసీఆర్ ఏడాదికి 5వేల ఉద్యోగాలు ఇస్తే సీఎం రేవంత్ నెలకు 5వేల ఉద్యోగాలు ఇస్తున్నారన్నారు. ఖాళీలు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని,




కేంద్రమంత్రిగా ఉండి బండి సంజయ్ రూపాయి కూడ తీసుకు రాలేదన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రూపాయి పెట్టించలేని బీజేపీ నలుగురు ఎంపీ లు సమాధానం చెప్పాలని, కాంగ్రెస్ మాట నిలుపుకుంది కాబట్టి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలన్నారు. ఏడాది కాలం లో రేవంత్ రెడ్డి ,శ్రీధర్ బాబు రెండు లక్షల 30 కోట్లు పెట్టుబడులు తీసుకు వచ్చారని, ఏ ప్రభుత్వం కూడ చేయని కుల సర్వే చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. బీసీ కుల గణన చారిత్రాత్మకం . కాంగ్రెస్ చేసిన కుల గణన వల్లే 56శాతం బీసీలున్నట్లు తేలిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మహాకుంభమేళాలో మంత్రి కోమటిరెడ్డి పుణ్యస్నానం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాకు భక్తులు భారీగా క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతో పాటు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈరోజు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుణ్యస్నానం ఆచరించారు. ప్రయాగరాజ్‌లో వైభవంగా జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. 144 ఏళ్ల తర్వాత జరిగే ఈ కుంభమేళాలో సాధువులతో పాటు రాజకీయ ప్రముఖులు, సామాన్యులు కూడా వేలాదిగా పాల్గొంటున్నారు. కాగా, మహాకుంభమేళాలో ఇప్పటి వరకు 43 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానం ఆచరించారని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. మకర సంక్రాంతి, మౌని అమావాస్య, బసంత్ పంచమి సందర్భంగా 'అమృత స్నానాలు' ముగిసినప్పటికీ భక్తులు ఇప్పటికీ మహా కుంభమేళాకు పెద్ద సంఖ్యలో తరలి వస్తూనే ఉన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిహార్ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ , కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ తదితర ప్రముఖులు పుణ్యస్నానం చేశారు. వీరేకాక సినీనటులు హేమామాలిని, అనుపమ్ ఖేర్, ఒలింపిక్స్ మెడలిస్ట్ సైనా నెహ్వాల్, కొరియోగ్రాఫర్ రెమె డిసౌజా తదితర ప్రముఖులు కూడా పుణ్యస్నానం గావించారు. తాజాగా ఈ పవిత్ర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అక్కడి ఘాట్‌లలో ప్రత్యేక పూజలు చేశారు. ఈరోజు(సోమవారం) ఉదయం 5 గంటల 10 నిమిషాలకు ప్రయాగరాజ్‌లోని సంగం ఘాట్‌లో మంత్రి పుణ్యస్నానం గావించారు. మంత్రి కోమటిరెడ్డి వెంట ఆలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే, విప్ బీర్ల అయిలయ్య యాదవ్ ఉన్నారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలని సంగం ఘాట్‌లో మంత్రి కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు మంత్రికి వేద ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం బడే హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి ఆంజనేయస్వామికి మంత్రి కోమటిరెడ్డి మొక్కులు సమర్పించారు. మంత్రికి తీర్థ ప్రసాదాలు అందించి పూజారులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈరోజు ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో పాల్గొని బ్రహ్మ ముహూర్తంలో షాహీ పుణ్యస్నానం ఆచరించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడేందుకు మరింత శక్తిని ప్రసాదించాలని ఆ దేవదేవుడిని కోరుకున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.



## రాష్ట్రంలో శాంతి భద్రతలు అధ్వానంగా మారాయి

- రంగరాజన్‌పై దాడిని ఖండిస్తున్నాం
- ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం
- చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను పరామర్శించిన సందర్భంగా కేటీఆర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై రామరాజ్యం సంస్థ ప్రతినిధులు దాడికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. ఈ దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఉదయం అర్చకుడు రంగరాజన్‌ను కేటీఆర్ కలిసి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా చిలుకూరు బాలాజీ ఆలయంలో రంగరాజన్ కుటుంబం సేవ చేస్తోందన్నారు. రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నామని.. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా మారాయన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వాళ్ళు ఏ ముసుగులో ఉన్నా.. ఏ జెండా పట్టుకున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి. రాష్ట్రంలో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చూసుకోవాలన్నారు. అవసరమైతే చిలుకూరి బాలాజీ టెంపుల్ వద్ద భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. రంగరాజన్‌ను అవమానించడం అంటే దేవుని అవమానించడమే అని అన్నారు.
రంగరాజన్ కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. మరోవైపు రంగరాజన్‌పై దాడి ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రంగరాజన్‌పై దాడి ఘటనలో 17 మంది ఆచూకీని గుర్తించారు పోలీసులు. మొత్తం దాడి చేసిన వ్యక్తులు 22 మంది కాగా.. వారిలో 17 మందిని పోలీసులు కనుగొన్నారు. తెలంగాణకు చెందిన ఏడుగురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పదిమందిని గుర్తించారు. ఈ ఘటనలో వీర రాఘవ రెడ్డిని ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్న పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అలాగే వీర రాఘవరెడ్డి అనుచరులు ఐదు మందిని ఈరోజు మొయినాబాద్ పోలీసులు.. అరెస్ట్ చేశారు. అలాగే పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.
కాగా.. ఈ నెల 7న వీరరాఘవరెడ్డి తన అనుచరులతో కలిసి రంగరాజన్ నివాసానికి చేరుకున్నారు. చిలుకూరు బాలాజీ ఆలయం ప్రాంగణంలోనే రంగరాజన్ నివాసం ఉంటుంది. ఆయన ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలన్నారు. అలాగే దేవాలయాన్ని తమకు అప్పగించాలని రంగరాజన్‌పై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. దీన్ని వ్యతిరేకించిన రంగరాజన్‌పై వీరరాఘవరెడ్డి, అతడి అనుచరులు దాడి చేశారు. దీనిపై రంగరాజన్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో సుమారు 22 మంది ఈ దాడిలో పాల్గొన్నట్లు తెలుస్తోంది.

## ఆర్ఎంపీ, పీఎంపీలపై వేధింపులు ఆపాలి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఆర్ఎంపీ, పీఎంపీలపై వేధింపులు ఆపాలని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం ఇందిరా పార్కు వద్ద ఉన్న ధర్నాచౌక్‌లో తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు ధర్నాకు దిగారు. ఆర్ఎంపీ, పీఎంపీలపై మెడికల్ కౌన్సిల్ దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. తమకు శిక్షణా తరగతులు నిర్వహించాలని, హెల్త్ గైడ్‌లుగా గుర్తించాలని కోరారు. గ్రామీణ వైద్యులకు మద్దతుగా హరీశ్‌రావు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలను భయపెడుతోందని మండిపడ్డారు. వారిపై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేసి, విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

## కేసీఆర్ పాలన ఐఫోన్‌లా ఉంటే.. రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్‌లా ఉంది

- కేసీఆర్ పాలన ఐఫోన్ లా ఉంటే, రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్ లా ఉందని వ్యాఖ్యలు
- మరో తెలంగాణ పోరాటం తరహాలో సిద్ధంగా ఉండాలని పిలుపు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ సమావేశం ఘనంగా జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కేసీఆర్ పాలన ఐఫోన్ లా ఉంటే, రేవంత్ రెడ్డి పాలన చైనా ఫోన్‌లా ఉందని ఆవిడ పేర్కొన్నారు. ఐఫోన్ స్థిరమైన పనితీరుకు ప్రాధాన్యం కల్పిస్తే, చైనా ఫోన్ బయటకు బాగుంటుందని.. కానీ, సరిగ్గా పని చేయదని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి కూడా మాటలు చెప్పి బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కవిత తమ ప్రసంగంలో బీసీ సమాజంపై జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు. "ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయట పెట్టడం లేదు?" అని ఆమె ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో తూతూ మంత్రంగా సమావేశాలు పెట్టడం కాకుండా, స్వయంగా ముఖ్యమంత్రి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం ఆగదని, మరో తెలంగాణ పోరాటం తరహాలో సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు విడుదల చేయకుండా రైతులను కష్టాల్లో నెట్టిందని, ఎండిపోయిన పొలాలను చూస్తుంటే రైతులు కన్నీళ్లు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులను కాపాడే తెలివి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వ హామీలను ప్రస్తావిస్తూ.. ఆడపిల్లలకు స్కూటీలు, మహిళలకు రూ. 2,500 సహాయం ఏమయ్యాయి? మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి త్వరలోనే ప్రజలు గుణపాఠం చెబుతారని కవిత అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు ప్రస్తావిస్తూ, ఉప ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ పార్టీకి జగిత్యాలలో అడ్రస్ ఉండదని ధీమా వ్యక్తం చేశారు.





## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో దూసుకెళ్తున్న బీసీ అభ్యర్థులు
- కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు వయసు కుమార్, మల్క కొమరయ్య
- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్, సుందర్ రాజ్ యాదవ్
- బీసీ ఉద్యమం నేపథ్యంలో చైతన్య స్ఫూర్తి నింపుతున్న బీసీ నేతలు
- కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ, పట్టబదుల బీసీ అభ్యర్థులు
- వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో సైతం బరిలో బీసీ అభ్యర్థులు
- కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వై అశోక్ కుమార్ నామినేషన్
- పార్టీలకతీతంగా భారీగా తరలివచ్చిన బీసీ కుల సంఘాల నేతలు
- గెలుపు ర్యాలీని తలపించిన నామినేషన్ దాఖలు
- పట్టభద్రుల ఎన్నికల్లో సైతం బీసీ అభ్యర్థులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీ వాదం బలోపేతం అవుతున్న తరుణంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదం బలపడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులు దూసుకెళ్తున్నారు. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో బీసీ గణన విషయంలో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని బిసి సంఘాలు మేధావులు ఆలోచిస్తున్న సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల రావడం ఎట్టి పరిస్థితుల్లోనైనా బీసీ అభ్య ర్థులను గెలిపించు కోవాలని బీసీ కులాలకు సంబంధించిన టీచర్లు, పట్టభద్రులు యోచి స్తున్నారు.
సోమవారం కరీంనగర్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయగా పెద్ద ఎత్తున బీసీ కులాల చెందిన పలువురు పార్టీలకతీతంగా తరలివచ్చారు. కరీంనగర్ ఎన్టీఆర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీతో తరలి వెళ్లారు. అనంతరం బృందావన్ గార్డెన్ భగత్ నగర్ లో భారీ సమావేశం నిర్వహించిన మద్దతుదారులు ఉపాధ్యాయ, అధ్యాపక,లెక్చరర్లు బలపరిచిన కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్ ను గెలిపించాలని కోరారు. బిసి అభ్యర్థి, ఉద్యమ నాయకుడు అశోక్ కుమార్ ను గెలిపించాలని కోరారు. బృందావన్ గార్డెన్ భగత్ నగర్ లో భారీ సమావేశం నిర్వహించిన మద్దతుదారులు ఈ సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పోరాడుతానని అన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్లో 20% నిధులు కేటాయించేలా ఉద్యమిస్తానన్నారు అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చట్టసభలలో ప్రశ్నించే గొంతుకగా ఉంటానన్నారు విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు కోసం కేజీబీవీ టీచర్ల రెగ్యులరైజేషన్ కోసం గురుకుల మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోకుండా విద్యారంగం ఉపాధ్యాయుల యజెండాగా పని చేస్తానని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు.
అగ్రకులాలకు చెందినవారు. గతంలో కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీలుగా గెలిచినవారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా మారి ఉపాధ్యాయులకు మోసం చేస్తున్నారన్నారని బీసీ సంఘాల నేతలు అభిప్రాయ పడ్డారు. ఈ నియోజకవర్గంలో ఉన్న కొన్ని ఉపాధ్యాయ సంఘాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విద్య వ్యాపారులకు టికెట్లు ఇచ్చి డబ్బుతో ఓట్లు కొందామని వస్తున్నారని ఉపాధ్యాయులు వారికి ఈసారి బుద్ధి చెప్పాలన్నారు కరీంనగర్




నియోజకవర్గంలో వై అశోక్ కుమార్ గెలుపు విద్యార్థిలకు ఉపాధ్యాయులకు విద్యారంగానికి అనివార్యత, అదేవిధంగా బీసీల హక్కుల కోసం పోరాడతారని చర్చ జరుగుతుంది. ఇదే నియోజకవర్గంలో నుండి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్క కొమురయ్య సైతం బీసీలను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. మరోవైపు ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పూల రవీందర్, సుందర్ రాజ్ యాదవ్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ పరిస్థితుల్లో బీసీ అభ్యర్థుల ఊపు గెలుపు వైపు కనిపిస్తుందని చెప్పక తప్పదు.

## ప్రజావాణిలో అల్లు అర్జున్ మామ ఫిర్యాదు

- కేబీఆర్ పార్క్ వద్ద రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం
- తన ఇంటి స్థలం సేకరణపై పునరాలోచన చేయాలని ప్రభుత్వాధికారులకు వినతి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: హైదరాబాద్ మహానగరంలో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద రహదారి విస్తరణ పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో తన ఇంటి స్థలం సేకరణపై పునరాలోచన చేయాలని ప్రభుత్వాధికారులను టాలీవుడ్ ప్రముఖ హీరో అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ పార్టీ నేత చంద్రశేఖర్ రెడ్డి కోరారు. అందులోభాగంగా సోమవారం గ్రీన్ లాండ్స్‌లోని మహాత్మ జ్యోతి రావు పూలే భవనంలో నిర్వహిస్తున్నప్రజావాణికి ఆయన ఫిర్యాదు చేశారు. ఈ రహదారి విస్తరణలో భాగంగా తన ప్లాట్‌లో ఓ వైపు 20 అడుగులు, మరో వైపు 36 అడుగుల భూమి సేకరించే అంశంపై వివరణ ఇవ్వాలంటూ అధికారులను ఆయన కోరారు. కేబీఆర్ పార్క్ చుట్టూ జంక్షన్ల అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతంలో కీలక నిర్ణయం తీసుకొంది. అందుకోసం రూ. 1,100 కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ మహానగరంలోని రహదారులన్నీ నిత్యం ట్రాఫిక్‌తో సతమతమ వుతోన్నాయి. ఈ ట్రాఫిక్ కష్టాలను తొలగించేందుకు నగరంలోని వివిధ కీలక ప్రాంతాల్లో జంక్షన్లు అభివృద్ధికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిఫల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా తొలి దశలో కేబీఆర్ పార్క్ చుట్టూ 6 కూడళ్లను అత్యాధునికంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ ప్రాజెక్టులో భాగంగా రూ.826 కోట్లతో జంక్షన్ల డిజైన్లకు రేవంత్ సర్కార్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఓ వైపు అండర్ పాస్‌లు, మరో వైపు ఫ్లై ఓవర్లు నిర్మించబోతున్నారు. తొలి దశలో రూ.421 కోట్లతో జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు జంక్షన్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ అభివృద్ధి చేయనున్నారు. రెండో దశలో రూ.405 కోట్లతో రోడ్ నెంబర్-45 జంక్షన్, ఫిల్మ్‌నగర్, మహారాజా అగ్రసేన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్‌లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.
నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటి. జూబ్లీహిల్స్. ఆ ప్రాంతంలో ఎటు వైపు వెళ్లాలన్న గంటల కొద్ది సమయం పడుతుంది. ఈ క్రమంలో కేబీఆర్ పార్క్‌ను కేంద్రంగా చేసుకొని చుట్టూ జంక్షన్లను అభివృద్ధి చేస్తూ అన్ని వైపులా సులువుగా ప్రయాణించేలా ప్రణాళికలు రూపొందించారు. వాటికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్ వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా గమ్యాన్ని సులువుగా చేరుకోవచ్చు. కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాలతో పాటు జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి.. పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ నేపథ్యంలో పలు ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించే క్రమంలో పలువురి స్థలాల మీదగా వీటిని నిర్మించాల్సి వస్తోంది. దీంతో సదరు స్థలాల యజమానులు ముందుగా స్పందిస్తున్నారు. ఆ క్రమంలోనే అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి స్పందించారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
11 ఫిబ్రవరి 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

ఎట్టకేలకు దాదాపు 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత అనంతరం బీజేపీ పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీని మట్టి కరిపించి మరీ ఢిల్లీ కోటపై కాషాయ జెండా ఎగుర వేయగలగడం ఓ చరిత్రాత్మిక ఘట్టం.ముఖ్యంగా పోలింగ్ కు ముందు నరేంద్ర మోదీజీ సర్కారు గురి చూసి సంధించిన ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి పెంపు ఓ దివ్యాస్త్రంలా,రామబాణంలా పనిచేసి ఢిల్లీ కోటపై బీజేపీ పార్టీ పాగా వేసేలా చేయగలిగింది అనే మాట సత్యదూరం కాదు. అయితే కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ఈ అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయానికి గల కారణాలను ఒక్కసారి విశ్లేషించాల్సి వస్తే ఆమ్ ఆద్మీ పార్టీ ఆదినాయకుడు,వ్యవస్థాపకుడు కేజ్రీవాల్ పై అంటుకున్న అవినీతి మరకలు,ఆమ్ ఆద్మీ పార్టీ పదేళ్ల పాలనపై ప్రభుత్వ వ్యతిరేకత వెరసి ఆమ్ ఆద్మీ పార్టీ కంచుకోట ఢిల్లీ పీఠం కాస్త బీజేపీ పార్టీ పరమైంది అనే మాట అక్షర సత్యం.అదేమాదిరి తన సారథ్యంలోని బీజేపీ పార్టీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించడం ఓ చరిత్రాత్మికం అని తెలియజేస్తునే,తమ పార్టీ ఢిల్లీ నగరంలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తీవ్ర కృషి సల్పుతుందని,అదేవిధంగా వారి హయంలో ఆమ్ ఆద్మీ పార్టీ వారు చేసిన తప్పిదాలను, పాపాలను ప్రక్షాళన చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీజీ ఆ రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చిన నేపథ్యంలో ఆ హామీలు నెరవేర్చాల్సిన గురుతర బాధ్యత బీజేపీ పార్టీ భుజస్కందాలపై ఎంతైనా వుంది. అయితే 2015, 2020 ల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి గొప్ప అండగా నిలిచిన పలు వర్గాల ఓటర్లు కూడా ఈసారి కమలం పార్టీ వైపు మొగ్గు చూపడం వెనుక తాజా బడ్జెట్ లో మోదీజీ సర్కారు ప్రకటించిన ఐటీ ఊరట ప్రదాన పాత్ర పోషించి బీజేపీ పార్టీకి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయాన్ని చేకూర్చిపెట్టేలా చేసింది.ఈ నిర్ణయంతో రాజధాని ఢిల్లీ నగరంలో ఏకంగా మూడింట రెండోంతుల దాకా వున్న ప్రభుత్వోద్యోగులు,వేతన జీవితాల్లో అత్యధికులు బీజేపీ పార్టీకి జై కొట్టడం,అంతకుమించి తమ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ 2,500 అందిస్తామన్న హామీ ఒక తుటాల పేలి బీజేపీ పార్టీకి ఈ అసెం బ్లీ ఎన్నికల్లో ఓట్ల కనక వర్షం కురిపించేలా చేయగలిగింది. ఇంకా చెప్పుకుంటూ పోతే తన హయాంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం,ఢిల్లీ నగరంలో అస్తవ్యస్థమైన మారిన డ్రైనేజ్ వ్యవస్థ,పెరిగిపోయిన కాలుష్యం,మురికికూపంగా మారిన యమునా నది,

## కేజ్రీవాల్ కొంపముంచిన అవినీతి ఆరోపణలు

స్వచ్ఛమైన తాగు నీరు, గాలి లభించకపోవడం వెరసి ఓటర్లు తమ మనస్సు మార్చు కునేందుకు కారణభూతమైంది.అంతేకాకుండా పదేళ్లుగా అధికారంలో కొనసాగుతున్న ఆమ్ ఆద్మీ పార్టీపై సహజంగానే కొంత ప్రజా వ్యతిరేకత ఏర్పడటం తద్వారా జనం మార్పు కోరుకోవడం,అవినీతి ఆరోపణలు చుట్టూ ముట్టడం,అభివృద్ధి లేకపోవడం కేజ్రీవాల్ విశ్వసనీయతను తీవ్రంగా దెబ్బతీసి ఢిల్లీ రాష్ట్ర ప్రజలు మోదీజీ సారథ్యంలోని బీజేపీ పార్టీకి పట్టాభిషేకం చేకూర్చిపెట్టేలా చేసింది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏదిఎమైన అంతిమంగా ప్రజలు వివేకంతో,విచక్షణతో ఇచ్చే తీర్పు ఏ పార్టీని అయిన అందలం ఎక్కిన్చేస్తుంది లేదా ఏ పార్టీని అయిన క్రిందకు దించేస్తుంది అనే చేదు వాస్తవం మరోసారి ఈ ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నూటికి నూరు-పాళ్ళు గూడీ అయ్యింది,వాస్తవ రూపం దాల్చింది. ఏమైనా ఇంతకాలం ఎంతో నిరాడంబరమైన వ్యక్తి అని,ఓ సుపరిపాలన దక్షకుడు అని, అవినీతి మర కలు ఏ మాత్రం అంటని అరుదైన పరిపాలకుడు అని నమ్మి ఇప్పటి వరకు కూడా కేజ్రీవాల్ ను ఆదరిస్తూ, నీరాజనాలు పడుతూ వచ్చిన ఢిల్లీ రాష్ట్ర ప్రజలు ఒక్కసారిగా మద్యం కుంభకోణానికి సంబందించిన మనీ ల్యాండరింగ్ కేసులో గత మార్చి నెలలో కేజ్రీవాల్ అరెస్టు కావడం దగ్గర నుంచి ఆయన పేరు,ప్రతిష్టలు క్రమక్రమంగా ఢిల్లీ రాష్ట్ర ప్రజల్లో మసకబారుతూ వచ్చింది అనేదానికి ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయం ఒక సాక్షిభూతంలా మనందరి కళ్ళ ముందు సాక్షాత్కరించింది అనడంలో ఎంతో వాస్తవం దాగి వుంది. ఇఃజయజయహెూ నరేంద్ర మోదీజీ సారథ్యంలోని బీజేపీ పార్టీ!జైహింద్!మేరా భారత్ మహాన్!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఢిల్లిలో ఆప్ ఓటమికి బాధ్యులెవరు?

- మూడు సార్లు వరుసగా గెలిచిన ఆం ఆద్మీ పార్టి ఈ సారి చతికిల్లపడింది
- ఓటమిలో హేట్రిక్ సాధించిన కాంగ్రెస్ అమ్ ఆద్మీనీ పుట్టిముంచింది
- అవినీతి వ్యతిరేకత నుంచి పుట్టిన కేజ్రీవాల్ అదే అవినీతి రొంపిలో మునిగారు
- గత రెండేళ్లుగా హస్తిన పీఠంపై కన్నేసిన కమలం పెద్దలు పెద్ద వ్యూహాలే అమలు చేసారు
- ఢిల్లీ లిక్కర్ స్కామ్తో సహా బిజేపి గెలుపుకు కలసి వచ్చిన అనేక అంశాలు



తేజస్వి
హైదరాబాద్

"ఈ జన్మలో మీరు ఆం ఆద్మీ పార్టిని ఓడించలేరు. మా పార్టిని మీరు ఓడించాలంటే మీరు మరో జన్మ ఎత్తాలి"అని బహిరంగంగానే ప్రజల సాక్షిగా అరవింద్ కేజ్రివాల్ ఎంతో నమ్మకంతో ప్రకటించారు? కానీ ఏమైంది? డిల్లి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 27 ఏళ్ల తర్వాత అధికారం లోకి వచ్చింది.మూడు సార్లు వరుసగా గెలిచిన ఆం ఆద్మీ పార్టి ఈ ఎన్నికల్లో ఓడిపోయింది. ఇకపోతే కాంగ్రెస్ విషయానికి వస్తే ఘోర పరా భవం పాలై ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. బిజెపి గెలవడం, కాంగ్రెస్ ఓడిపోవడం కంటే ఆంఆద్మీ పార్టీ ఓటమి పాల వ్వడం, అందులోను స్వయంగా అరవింద్ కేజ్రివాల్ ఓడిపోవడం అతి పెద్ద విషయం. ఆం ఆద్మీ పార్టీ ,అరవింద్ కేజ్రివాల్ మాత్రమే కాదు ఉపముఖ్యమంత్రి మనిష్ సిసోడియా కూడా ఓడిపోయారు. ఆప్ ముఖ్య నేతల్లో ముఖ్యమంత్రి ఆతుషి మార్లినా మాత్రమే బిజెపి అభ్యర్థిపై గెలిచారు. అవినీతి వ్యతిరేక పోరాటంతో అరవింద్ కేజ్రివాల్ ప్రస్థానం మొదలైం ది. మరి ఆ అవినీతి ఆరోపణలే అరవింద్ కేజ్రివాల్ కి ఇంత ఘోర పరాజయం చెందడానికి కారణం అయ్యాయా? డిల్లి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం అన్నది బిజెపి కి గొప్ప విజయం. 20 14 నుండి డిల్లి కేంద్రంగానే బిజెపి పాలిస్తున్నప్పటికి కూడా అదే బిజెపి అక్కడ అధికారంలో లేకపోవడం, కొరకరాని కొయ్యలా ఉన్న అరవింద్ కేజ్రివాల్ అధికారంలో ఉండటం బిజెపి కంటకప్రాయమైంది. అందుకే ఆం ఆద్మీ పార్టీని వీలైనంత వరకూ అడ్డుకోవడానికే బిజెపి ప్రయత్నం చేసింది. ఇప్పుడు దేశంలో బిజెపి, డిల్లీలో బిజెపిబీ దేశంలో డబల్ ఇంజన్ పాలన అని చెప్పుకునేలా ఘన విజయం సాధించింది. ఇది ఆం ఆద్మీ పార్టికి ఎలా సాధారణమైన ఓటమి కాదో, బిజెపి కి కూడా ఇది సాధారణమైన విజయం కాదు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో ఉన్న డిల్లిలో 48 సీట్లతో బిజెపి చారిత్రిక విజయాన్ని నమోదు చేసింది. ఆం ఆద్మీ పార్టి 22 సీట్లకి పరిమితమైపోయింది. మూడో అతిపెద్ద పార్టి అయిన కాంగ్రెస్ కి ఒక్క సీటు కూడా దక్కలేదు.

2020 లో తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో మాత్రమే గెలిచిన బిజెపి 2025 నాటికి 48 సీట్లకు విస్తరించుకుని దేశ చిత్రాన్నే మార్చేసింది. ఈ క్రమంలో గమనిస్తే కేజ్రివాల్ ఓడిపోవడానికి ఎన్నో కారణాలు కనిపిస్తాయి. కేజ్రి వాల్ మాములు రాజకీయ నాయకుడు కాదు. ఒక సాధారణ మనిషి, రిటైర్ అయిన ఒక ఐఆర్ ఎస్ అధికారి. అందరికి విద్యా,ఆరోగ్యం,అవినీతి లేని పాలన కోసం పోరాడి ప్రజలని మెప్పించి సామాన్యుడు అధికారంలోకి రావాలని, అన్యాయాన్ని ఊడ్చి పారేయ్యాలని బలంగా నమ్మి చీపురుని ఎన్నికల గుర్తుగా చేసుకుని రాజకీయ ప్రస్థానం ప్రారంభించాడు. అటువంటి అరవింద్ కేజ్రివాల్ పై అవినీతి ఆరోపణలు రావడం దేశమంతా సంచలానత్మక విషయంగా మారింది. బి ఆర్ ఎస్ కవితకు భాగం ఉన్న లిక్కర్ స్కాం లో మనిష్ సిసోడియా అరెస్ట్ అయ్యారు. తర్వాత సిబి ఐ ,ఈ డి పెట్టిన కేసుల్లో అరవింద్ కేజ్రివాల్ కూడా జైలు పాలయ్యారు. దాదాపు ఐదు నెలలు ఆయన జైలులో ఉన్నారు. అక్కడి నుండే కేజ్రివాల్ పతనం మొదలైందని అనుకోవచ్చు. అధికారంలో ఉన్న ఆప్ పార్టీ నాయకులు జైలు పాలవ్వడం అనేది పార్టీ ఇమేజ్ కు భంగం కలిగేలా చేసింది. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఆం ఆద్మీ పార్టీ విఫలమవ్వడం, క్యాడర్ బలహీనపడటం వంటి పరిస్థితులన్నీ బిజెపి కి కలిసి వచ్చాయి. జైలుకి వెళ్లి వచ్చిన తర్వాత నైతిక బాధ్యత తీసుకుని కేజ్రివాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఆతుషి ని ముఖ్యమంత్రిని చేసారు. డిల్లిలో ముఖ్యమంత్రి నివాసమైన శీష్ మహల్ ను పై ఎక్కువ ఖర్చు చేయ్యడం పై కాగ్ నివేదిక రావడం వల్ల కేజ్రివాల్ పార్టీ తీవ్ర విమర్శలు ఎదు-ర్కోవాల్సి వచ్చింది. ఇది కూడా ఓటమికి ఒక కారణం అనుకోవచ్చు. 2015 నుండి అధికారంలో ఉన్న కేజ్రివాల్ విద్య,ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. మొదటి రెండు టర్మ్ లో ప్రభుత్వ స్కూల్స్ లో విద్య ప్రమాణాలు పెంచేలా పని చేసారుబీ అలాగే ఆరోగ్యం కోసం మొహ ల్లా క్లినిక్స్‌ను కూడా ప్రారంభించారు. తెలంగాణలో బస్తి దావాఖానాలు రావడానికి మూలం కూడా ఇదే. అలాగే ప్రజలకు ఉచితంగా నీరు, విద్యుత్తు ఇచ్చే విధానాన్ని కూడా ఆప్ తీసుకువచ్చింది. ఇవన్ని ఆప్ ప్రజలకు చేసినవి. కాని డిల్లి పాలనలో ముఖ్యమంత్రి పాత్ర ఎంతో, అటుఇటుగా లెఫ్టినెంట్ గవర్నర్ పాత్ర కూడా ఇంచుమించు అంతే ఉంటుంది. లెఫ్టినెంట్ గవర్నర్‌ను కేంద్ర ప్రభుత్వం నియమిం చడం వల్ల అది కూడా ప్రతిపక్షంలా పని చేసిందనే అనుకోవచ్చు.

కేంద్రంలో బిజెపికి, రాష్ట్రంలో ఆప్ కి మధ్య ఘర్షణాత్మక వాతావరణం తలెత్తడం,అనుకున్న స్థాయిలో నిధులు కేంద్రం నుండి ఆప్ కి రాకపోవడం ఇవన్ని కూడా ఆప్ కి ప్రతికూల వాతావరణం ఏర్పడేలా చేసాయి. డిల్లిలో 67 శాతం దాకా ఓటర్లు మిడిల్ క్లాస్ వాళ్ళే. కేజ్రివాల్ తీసు కువచ్చిన ఉచిత నీరు, ఉచిత విద్యుత్తు పథకాల వల్ల ఎక్కువ లాభపడింది ఈ వర్గం వాళ్ళే. ఏడూ హామీలతో ఆప్ ఒక మేనిఫెస్టో తీసుకువచ్చారు,అందులో ఇన్కం టాక్స్ పరిమితిని ఏడు లక్షల నుండి పది లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేసారు. కానీ ఊహించని రీతిలో బడ్జెట్‌లో 12 లక్షల వరకు పరిమితి పెంచింది బిజెపి ప్రభుత్వం. కానీ ఈ పెంపు బిజెపి అధికారంలోకి రావడానికి అతి పెద్ద అనుకూల అంశంగా మారింది. ఈ సందర్భంగా బిజెపి ఒకటి కాదు రెండు కాదు మూడు మేనిఫెస్టోలను దఫాల వారిగా విడుదల చేసింది. చివరి నిమిషంలో అనేకమంది బిజెపి వైపు మగ్గు చూపించడానికి కారణంగా ఇది కూడా మారింది. డిల్లీలో 48 శాతం మంది మహిళా ఓటర్లే, అంటే దాదాపు 71 లక్షల మంది మహిళా ఓటర్లే ఉన్నారు. వీరిని ఆకట్టుకోవడానికి ఒక వైపు ఆప్, ఇంకోవైపు బిజెపి రెండు పోటి పడ్డాయి. గతంలో మహిళలకు ముఖ్యమంత్రి సమ్మాన్ యోజన కింద వెయ్యి రూపాయలు ఇచ్చేవారు,ఈ సారి గెలిపిస్తే 2100 ఇస్తామని ఆప్ పార్టీ ప్రచారం చేసింది. అదే తాము గెలిస్తే మహిళలకు 2500, గర్భిణిలు ఒకేసారి ఇరవై ఒక్క వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చింది. మహిళలకు సానుకూలంగా ఆప్ కన్నా ఎక్కువ ఇస్తామని బిజెపి ప్రకటించడం కూడా ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లను బిజెపి గెలవడానికి ఒక కారణమనే అనుకోవచ్చు. ఇలా ఉచిత పథకాలు ,మహిళలను ఆకట్టుకునే పథకాలతో బిజెపి కొంత పట్టుని సాధించింది. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి డిల్లిలో దాదాపు మూడు దశాబ్దాల పాటు అధికారంలో లేకపోవడాన్ని చాల సీరియస్ గా తీసుకుంది. దానికి తగ్గట్టే ఈ ఎన్నికల వ్యూహ రచనను పకడ్బందిగా చేసింది. చివరి వరకు ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండా, ఇంకో పక్క అరవింద్ కేజ్రివాల్ ను టార్గెట్ చెస్తూ,అధికారమే ముఖ్య లక్ష్యంగా సాగింది. ఆప్ నేతలు జైలులో ఉన్న సమయంలో బిజెపి తన పట్టు పెంచుకుంది. ఆప్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలని అమలు పరుస్తూనే, డిల్లిని కాలుష్య రహిత నగరంగా చేస్తామని, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ప్రకటించడం వంటివి డిల్లి ప్రజలను విపరీతంగా ఆకర్షించాయి. దీనికి ఒక కోణం కూడా ఉంది. సరిగ్గా డిల్లిలో పోలింగ్ రోజు అంటే ఫిబ్రవరి 5 న ప్రధానమంత్రి నరేంద్ర మోది కుంభ మేళ లో పుణ్య స్నానం ఆచరిం చారు. బిజెపి ఈ ఎన్నికల్లో గెలవడానికి ఓ ఒక్క అవకాశాన్ని వదులుకోలేదు. దీనికి భిన్నంగా ఇండియన్ బ్లాక్ మాత్రం ముక్కలు ముక్కలుగా చెదిరిపోయింది. ఇండియా బ్లాక్‌తో విభేదాలు అందులోనూ గతంలో జరిగిన హర్యానా ఎన్నికల్లోనూ ,ఇప్పుడు డిల్లి ఎన్నికల్లోనూ అటు కాంగ్రెస్ ఇటు ఆప్ విడిగాపోటి చేయడం,,అలాగే రాహుల్ గాంధి బహిరంగంగానే ఆం ఆద్మీ పార్టి మీద విమర్శలు చేయడంబీ దీనితో బిజెపి వ్యతిరేక ఓట్లను కాంగ్రెస్ కొంత మేరకు చీల్చడం కూడా ఆప్ కి భారీ నష్టాన్ని కలిగేలా చేసింది. ఈ రెండు పార్టీలే కాదు బి ఎస్ పి, ఎం ఐ ఎం, ఎన్ సి పి, వామ పక్షాలు కూడా తమ అభ్యర్థులను బరిలో నిలబెట్టారు. ఇవన్ని కూడా ఆప్ కి ఎంతో నష్టాన్ని చేసాయి. ఇలా తమలో తాము భేదాలు వల్ల అటూ కాంగ్రెస్ ,ఇటు ఆప్ రెండు నష్టపోయాయి. ఇక ఈ ఎన్నికల కోసం బిజెపి చేసిన గ్రౌండ్ వర్క్ అన్ని కన్నా ప్రధానమైంది. ఎనిమిది జోన్లగా డిల్లిని విభజించి, ఈ ఎన్నికల్లో గెలుపు కోసం వేల డ్రాయింగ్ రూమ్ మీటింగ్ లు పెట్టి ,లక్షల మంది ఆర్ ఎస్ ఎస్ వర్కర్స్ దీనిలో పాల్గొన్నారుబీ ఇంటింటికి వెళ్లి బిజెపి తరపున ప్రచారం కూడా చేసారు. ఈ బిజెపి వ్యూహంతో ఆప్ పోటి పడలేకపోయింది. స్వాతి మలీవాల్ ఆప్ నుండి రాజ్యసభ ఎంపి గా ఉన్నారు. ఆవిడ కేజ్రివాల్ ఇంటిలోనే ఆయన పిఏ తనపైన భౌతిక దాడి చేసారని సాక్ష్యాలతో సహా ఇచ్చి ఫిర్యాదు చేసారు. ఈ వ్యాఖ్యలు సంచలనాన్ని సృష్టించాయి. తన పార్టిలోని మహిళా నాయకులకే కేజ్రివాల్ భద్రత కల్పించలేని స్థితిలో ఉన్నారన్న ప్రధాన విమర్శను కేజ్రివాల్ ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇవన్ని యూత్ ను ,న్యూట్రల్ ఓటర్స్ ని ఆప్ కి దూరం చేసేలా చేశాయి. ఆప్ 2015 లో ఏర్పడినప్పుడు ఉన్న అవినీతి వ్యతిరేక నాయకులు అందరూ కూడా కేజ్రివాల్ నియంత లాంటి ప్రవర్తన వల్ల పార్టికి దూరమై పార్టీపై,కేజ్రివాల్ పై విమర్శలు చేయడం కూడా ఆం ఆద్మీ పార్టి ఘోర ఓటమికి కారణమయ్యాయి. ఏదేమైనా 27 ఏళ్ల తర్వాత డిల్లి పీఠాన్ని బిజెపి అధిష్టించబోతుంది. స్వయంగా బిజెపి డిల్లిలో వచ్చే పరిస్థితులు లేకపోయినా అరవింద్ కేజ్రివాల్ ప్రవర్తన, ఆం ఆద్మీ పేరుతో నాయకుడిగా ఎదిగి, తర్వాత అధికారం వల్ల మారిపోయిన సగటు నాయకుడిగా ఓటమి పాలయ్యాడు. ఇక కమలం డిల్లి పట్టుతో తదుపరి ఏ వ్యూహాలు అనుసరిస్తుందో వేచి చూడాల్సిందే!

# చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కావాలి

- పార్టీ పరంగా కాదు ప్రభుత్వపరంగా ఇవ్వాలి
- 34 శాతం రిజర్వేషన్ల నుంచి 22.7శాతానికి తగ్గించింది బిఆర్ ఎస్
- బీసీ కార్పొరేషన్ బిసి పేద రేషన్ల తో ఆదుకుంటామన్నా అంతంత మాత్రమే
- కులవృత్తులకుపెద్దపీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్
- కామారెడ్డి డిక్లరేషన్ పంరకారం బీసీలకు ప్రాధాన్యం ఎంతవరకు?



బూరుగుపల్లి కృష్ణ యాదవ్
9866170384

బి ఆర్ ఎస్ పార్టీ ఓడిపోవడానికికెసిఆర్ మీద కోపం కంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య కారణం కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీ ప్రధాన కారణమన్నది జగమెరిగిన సత్యం,అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ లు 68శాతానికి పెంచుతామని హామీ ఇచ్చినకెసిఆర్ 2019జనవరి నెలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు అమలవుతున్న 34 శాతం రిజర్వేషన్ల నుంచి 22.7శాతానికి తగ్గించి కేవలం 18 శాతం రిజర్వేషన్లు కేటాయించి కెసిఆర్ బిసి లను దగా చేశారు, దాంతోపాటు బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని, అమలు చేయలేదు, బీసీ కార్పొరేషన్ బిసి పేద రేషన్ల ద్వారా,2017 -2018 ఆర్థిక సంవత్సరాలలో ఐదు లక్షల 77 వేల మంది రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకుంటే దాదాపు 40 వేల మందికి బ్యాంకులతో సంబంధం లేకుండా 50వేల రూపాయల విలువ చేసే చెక్కులిచ్చి, చేతులు దులుపుకొని బీసీలను దగా చేశారు, ఎన్నికలకు ముందు బిసి బందు పేరుతో పలు వేదికలలో ప్రకటనలు చేసి బిసి సామాజిక వర్గంలోని అతి కొన్ని కులాలకు మాత్రమే లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేసి బి సి బందును బొంద పెట్టాడు.

కెసిఆర్ బీసీ వ్యతిరేక పాలనలో విసుకు చెందిన బిసి లు, మేము అధికారం లోకి వచ్చిన ఆరు నెలల లోపు సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, బీసీల సమగ్ర అభివృద్ధి కొరకు బీసీసబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి వార్షిక బడ్జెట్లో సాధారణ బడ్జెట్ తో పాటు,అదనంగా 20 వేల కోట్లు, ఐదు సంవత్సరాల కాలంలోలక్ష కోట్ల బడ్జెట్ కేటాయించి,బీసీల సమగ్ర అభివృద్ధికి పాటుపడతామని అంతేకాకుండా బిసి కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లను నియమిస్తామని, కులవృత్తులకుపెద్దపీట వేస్తామని 2023 నవంబర్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి నియోజవర్గంలో, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య,ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించారు.

బీసీ సంఘాలు, ప్రతిపక్ష పార్టీల డిమాండ్ మేరకు అధికారంలోకి వచ్చినసంవత్సర కాలానికి, సమగ్ర కుటుంబ సర్వే పేరుతో సమగ్ర కులాల గణన చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, సమగ్ర కుటుంబ సర్వే, మరియు డేడికేషన్ కమిషన్ చైర్మన్ నివేదికను ఈ నెల నాలుగో తారీఖున ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటుచేసి, రాష్ట్రంలోని కులాల జనాభా లెక్కలను ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హిందు బీసీలు46.25శాతం ముస్లిం బీసీలు10.08శాతం అంటూ మొత్తం బీసీ జనాభాను56.34శాతం ప్రకటించి దాదాపు 24 లక్షలకు పైగా బీసీ జనాభాను ఉద్దేశపూర్వకంగా రాలే బాబుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బీసీలను మరో మారు దగా చేశారు, 2018లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి,బీసీలకు 34 సీట్ల కేటాయిస్తామని నమ్మబలికి 22 సీట్లు మాత్రమే కేటాయించారు, 2023 నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బీసీలకు 34 సీట్లు కేటాయిస్తామని కేవలం 24 సీట్ల కేటాయించి దగా చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది, టిఆర్ఎస్ పార్టీ ఒక రోజులో నిర్వహించిన సకల జనుల సర్వే ప్రకారంహిందు బీసీలజనాభా 52శాతం అని ప్రకటించారు, ఆ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం 17 కులాలను బీసీ జాబితాలో చేర్చింది.

మైనార్టీ ముస్లింలతో కలిపి తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 64% బీసీలు ఉంటారు, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ను సమర్థించడానికే కాంగ్రెస్ ప్రభుత్వంబీసీల జనాభా లెక్కలను ఉద్దేశపూర్వకంగా తగ్గించి ఓసీల కల్పిత లెక్కలను 15 శాతం పైగా చూపించారని, మైనార్టీ ముస్లిం ఓసీలతో కలిపి 18 శాతం జనాభాను ప్రకటించిన వాస్తవానికి సత్య దూరమని బీసీలు ఆవేదన చెందుతున్నారు. సిక్కులు, పార్సీలు, బౌద్ధులు, జైనులు, క్రిస్టియన్ల లెక్కలు ప్రభుత్వం ప్రకటించకుండా దాచి పెట్టారాలేక ఓసి జాబితాలో చేర్చుకున్నారా అని బీసీ సామాజిక వర్గంఅనుమానం వ్యక్తం చేస్తున్నది.

రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదన్న సీలింగ్ విధానం గురించి కనీస రాజకీయ అవగాహన ఉన్న గ్రామీణ పౌరులకు కూడా తెలుసు, ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియనిది కాదు, అధికారమే పరమావధిగా స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి బీసీ జనాభా లెక్కల పేరుతో సంవత్సర కాలంగా, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించకుండా ఒక ప్రణాళిక ప్రకారం ఆలస్యం చేశారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ జనాభా లెక్కలుసత్యదూరం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మరోమారు చిత్తశుద్ధితోసమగ్ర కులగణన చేపట్టాలనిమేధావులు, విద్యావంతులు, ఉద్ధమకారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు, మేము బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నాం కానీ రాజ్యాంగ సవరణ జరగకుండా రిజర్వేషన్లు పెంచడం అసాధ్యమని, కేంద్ర ప్రభుత్వం సహకరించకుంటే పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని, బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీలు కూడా బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేయడం సిగ్గుచేటు.

గతంలో బీసీలపై కపట ప్రేమ చూపి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాయమాటలకు మోసపోవడానికి సిద్ధంగా లేరు,పార్టీపరంగా రిజర్వేషన్లు కేటాయిస్తారని నమ్మకం బిసిలకు లేదు కేటాయించే ఉద్దేశం ముఖ్యమంత్రి కి లేదన్న విషయం బహిరంగ రహస్యం.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీపరంగా కాకుండా ప్రభుత్వపరంగా చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు. 75 సంవత్సరాలుగా పలు పార్టీలు ఎన్నికల సమయంలో అలవికాని హామీలిచ్చి బీసీలను మోసం చేస్తూనే ఉన్నాయి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు మోసపోవడానికి సిద్ధంగా లేరు, బిసి సామాజిక వర్గానికి చెందినమంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్లమెంటు సభ్యులు,మరియు బీసీ కమిషన్ చైర్మన్ చొరవ తీసుకొని సమగ్ర కుటుంబ సర్వే లోని బీసీల జనాభాను నిష్పక్షపాతంగా ప్రకటించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బీసీ సామాజిక వర్గం కోరుకుంటున్నది.

# పేద విద్యార్థుల ఉన్నత విద్యకు మార్గం "విద్యాశక్తి'

విద్య కోసం చేయు సంస్కరణలు , ప్రణాళికలు అనునవి భవిష్యత్ తరాలకు పెట్టుబడి లాంటిది. ఏ ప్రభుత్వం అయినా తమ రాష్ట్రాలను మనస్ఫూర్తిగా అభివృద్ధి వైపు నడిపించాలంటే అక్కడ తలపెట్టే ప్రణాళిక అనునది రాబోవు భవిష్యత్ తరానికి పెద్ద భరోసగా ఉండాలి అనేది సత్యవాక్కు. మరి ఈ మార్గాన్నే అనుసరించి ఆర్థిక బలహీనత కలిగిన అనగా ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గాన్ని సులభతరం చేయుటకు కృషి చేసే ఏ ప్రభుత్వమైనా రాష్ట్ర భవిష్యత్తుకు పునాది వేసినట్లేననే అభిప్రాయం కలగక మానదు విశ్లేషకులకు. ఈ విధంగానే నేడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిన 'విద్యాశక్తి' అనే ప్రణాళిక నిర్ణయం అనునది అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శప్రాయమైనదనే అభిప్రాయం కలుగుతుంది. రాబోవు మన భవిష్యత్ తరాలైన మన విద్యార్థులు ఈ విద్యాశక్తి నీ ఆసరాగా తీసుకొని ఉన్నత సాంకేతిక విద్య వైపు పరుగులు తీయడానికి ఎంతో ఉపయోగకరమైనదని భావించవచ్చు. పేద,దిగువ మధ్యతరగతి,మధ్యతరగతి కి చెందిన విద్యార్థులు ఉన్నత సాంకేతిక విద్యలో చేరడానికి విద్యాశక్తి రూపకల్పన అనేది గొప్ప నిర్ణయం అని, విద్యావేత్తలు భావించే పరిస్థితి నెలకొన్నది.ఇప్పటివరకు కూడా దిగువ మధ్య తరగతి వారు మరియు పేదవారికి ఉన్నత విద్య అయినా బీటెక్, ఐఐటి మరియు కొన్ని టెక్నికల్ కోర్సులు అనేవి అందని ద్రాక్షగా ఉన్న విషయం తెలిసిందే. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరిన పిదప వారికి ఉన్నత విద్యకు ఎటువంటి కోచింగ్ కూడా అక్కడ దొరకని పరిస్థితి ఉండేది.అంతేకాకుండా సంవత్సరం చివర పబ్లిక్ పరీక్షలు అయిన తర్వాత వారు ఒక నెల కోసం కోచింగ్ కు వెళ్లాలంటే అది దూర భారంతో పాటు ఆర్థిక భారంగా ఉండే పరిస్థితులు ఉన్న సందర్భాలు ఆ విద్యార్థులకు ఎదురయ్య సమస్యలుగా భావించాల్సిన పరిస్థితిని గమనించవచ్చు. అప్పటికి వారు శక్తిని కూడగట్టుకుని ఒక నెలపాటు ప్రైవేట్ కోచింగ్ కు వెళ్లినప్పటికీ ఆ నెల రోజులు అన్నది వారి ఎంట్రన్స్ పరీక్షలకు ఎంత మాత్రం ప్రాక్టీస్ కు సరిపోదు అనేది సత్యం.ఇలాంటి పరిస్థితుల వలన పేద విద్యార్థుల భవిష్యత్తు అంతా ఉన్నత విద్య అయినా టెక్నికల్ కోర్సులకు దూరంగా ఉండిపోవాల్సి వస్తున్నట్లుగా అర్థమవుతుంది. ముఖ్యంగా ఇలాంటి పరిస్థితులు పట్టణాలకు దూరంగా ఉన్నవారికి మరియు గిరిజన ప్రాంతాల వారికి ఎదురయ్యే ప్రధాన సమస్యగా చూడాల్సిన పరిస్థితి అని అభిప్రాయపడాలి.

ఇలాంటి సమస్యలను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి విద్యాశాఖ సంస్కరణలో భాగంగా నేడు విద్య, ఐటీ శాఖ వారు పేద విద్యార్థులపై తమ ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులు ఇంక మీదట ఉన్నత విద్యకు చేరువ అవ్వాలనే ఉద్దేశంతో వారికి, వారి కళాశాలలోనే ఉన్నత విద్య కోసం "విద్యాశక్తి" అనే నామకరణంతో కోచింగ్ తరగతులను అందుబాటులోకి తీసుకురావడం అనేది గొప్ప నిర్ణయంగా విద్యావేత్తలు భావించాల్సిన తరుణమిది.

ఇందులో భాగంగా మొదటగా వివిధ ప్రాంతాలలో సుమారుగా 1800 మంది విద్యార్థులకు చెన్నైలోని ఐఐటి ప్రొఫెసర్లతో ఆన్లైన్ క్లాసులు చెప్పించడం జరుగుతుంది. ఇది గత కొద్ది నెలలుగా స్థానిక అధ్యాపకుల పర్యవేక్షణలో నిత్యం తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కోచింగ్ విధానాన్ని విద్యాశాఖ వారు విద్యార్థుల భవితకు భరోసా ఇస్తున్నట్లుగా ఉన్నదని విద్యా వేత్తలకు అభిప్రాయం కలుగుతుంది. అనగా రాబోయే రోజులలో మనము ఏ విద్యార్థి కూడా దూరాభారంతో గాని లేక ఆర్థిక పరిస్థితుల వలన గాని ఉన్నత సాంకేతిక విద్యను అందిపుచ్చుకోలేని పరిస్థితులు లేకుండా ఉండటానికి అవకాశం కలదని భావించవచ్చు. అంతేకాకుండా ఈ తరగతుల వలన ప్రభుత్వ అధ్యాపకులకు కూడా మంచి అవగాహన పెంపొందింపగా, రాబోవు రోజుల్లో మన అధ్యాపకుల ద్వారా అకాడమీ సంవత్సరం మొదలు అయ్యే




రోజు నుండి వారి వారి విద్యార్థులకు కోచింగ్ తరగతులు నిర్వహించుకోవడానికి అవకాశం ఏర్పడనున్నది. అంటే మారుమూల కళాశాల విద్యార్థులకు సైతం ఇంక ముందు ఈ తరగతులు నిర్వహించుటకు అవకాశాలు మొదలైనట్లేనని భావించవచ్చు. ఈ విధంగా చూసుకుంటే ' విద్యాశక్తి ' అనునది భవిష్యత్ తరానికి పెట్టుబడిగానే భావించాల్సిందే. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం లేనివారు నిరక్షరాస్యులతో సమానం అనేది నానుడి. మరి ఈ విధంగా చూస్తే గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు తమ కళాశాలలో టెక్నికల్ కోర్సులు చదువుటకు ఎంట్రన్స్ ఎగ్జామ్ కు కోచింగ్ అందుబాటులో లేకపోవడం అంటే వారు నిరక్షరాశులు గానే ఉండేందుకు అవకాశం లేకపోలేదు. మరి ఇలాంటి సందర్భంలో వారి కోసం ' విద్యాశక్తి ' రూపంలో ఆసక్తిగల విద్యార్థులు టెక్నికల్ కోర్సులకు అందిపుచ్చుకోని, రాష్ట్ర విధాన రూపకల్పనలో భాగస్వాములు అవ్వగలరని భావించడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనే అభిప్రాయపడాలి. ఈ విధంగా చూస్తే ఆంధ్రాలో టెక్నికల్ కోర్సులకు విద్యార్థుల సంఖ్య పెరిగి వారి స్కిల్స్ ను డెవలప్మెంట్ చేసుకోగలరని, దానితో వారికి ఉపాధి పెరిగి నిరుద్యోగ సంఖ్య తగ్గుముఖం పట్టవచ్చు అనిపిస్తుంది.

వి వి రమణ. 8919862019.

## స్కిన్ కేర్ & వెల్ నెస్ ఉత్పత్తులలో మరువా x సరితా హండా

న్యూఢిల్లీ: అందాన్ని అన్వేషించడమనేది పర్యావరణ పరిరక్షణ కోసం అన్వేషణతో ఎక్కువగా సమలేఖనం అవుతున్న యుగంలో, మరువా x సరితా హండా భాగస్వా మ్యం లగ్జరీ మరియు వెల్నెస్ను పునర్నిర్వచించే ప్రామాణి కమైన మరియు మార్గదర్శక సహకారంగా ఉద్భవించింది. ఇది వెల్నెస్ రంగంలోకి సరితా హండా యొక్క మొదటి ప్రయత్నాన్ని సూచిస్తుంది, ఆఫ్రికన్ వృక్షశాస్త్ర చర్మ సంరక్షణలో తమ నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన బ్రాండ్ అయిన మరువాతో చేతులు కలిపింది. గీతా మరియు ఆశిష్ చౌదరి స్థాపించిన మరువా, స్వదేశీ ఆఫ్రికన్ మొక్కల సహజ శక్తిని ఉపయోగించుకోవడంలో దాని అంకితభావానికి ప్రసిద్ధి చెందింది. మరువా సహ వ్యవస్థాపకురాలు గీతా చౌదరి మాట్లాడుతూ, "మరువాలో మా లక్ష్యం, కళాకారుల నైపుణ్యాన్ని వేడుక జరుపుకునే అవకాశాలను సృష్టించడం ద్వారా వారికి సాధికారత కల్పించడం, స్థిరమైన పద్ధతులను ఏకీకృతం చేయడం. నిజమైన లగ్జరీ ప్రజలను మరియు గ్రహాన్ని ఉద్ధరించాలని మేము నమ్ముతున్నాము" అని అన్నారు. సరితా హండాతో ఈ భాగస్వామ్యం, సరితా హండా డిజైన్ సెన్సిబిలిటీతో మరువా వృక్షశాస్త్ర నైపుణ్యం యొక్క సామరస్యపూర్వక ఏకీకరణను సూచిస్తుంది. విలాసవంతమైన గృహాలంకరణ మరియు సంక్లిష్టమైన డిజైన్లకు పేరుగాంచిన సరితా హండా, ఎల్లప్పుడూ తన సృష్టిలో వృక్షశాస్త్రాలను చేర్చింది. ఈ భాగస్వామ్యం సరితా హండా యొక్క సిగ్నేచర్ సువాసనలను మరియు మరువా యొక్క వృక్షశాస్త్ర గొప్పతనాన్ని కలుపుతుంది , దీని ఫలితంగా ప్రత్యేకమైన మరియు సంపన్నమైన కలెక్షన్ లభిస్తుంది.



# భారీ నష్టాలలో స్టాక్ మార్కెట్లు

● 6 లక్షలు కోట్లు ఆవిరి ● సెన్సెక్స్ 548, నిఫ్టీ 178 పాయింట్లు చొప్పున నష్టం



ముంబై : స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు షాక్ల మీద షాక్లు ఇస్తుంది. ఈ క్రమంలోనే సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్ మరోసారి భారీ నష్టాలతో ముగిసింది. ఈ క్రమంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్ 548.39 పాయింట్లు పడిపోయి 77,311.80 వద్ద ముగిసింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 50 కూడా 178.35 పాయింట్లు తగ్గి 23,381.60 వద్ద ముగిసింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 178 పాయింట్లు పడిపోగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ ఏకంగా 1138 పాయింట్లు దిగజారింది.

**ఈ స్టాక్స్ మాత్రం..**

ఈ క్రమంలో సెన్సెక్స్లో నష్టపోయిన షేర్లలో టాటా స్టీల్, పవర్ గ్రిడ్, ఎన్టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఉన్నాయి. మరోవైపు ఎం అండ్ ఎం, భారతీ ఎయిర్టెల్, అదానీ పోర్ట్స్, ఎస్బీఐ షేర్లు కొన్ని ప్రారంభ లాభాలను నమోదు చేశాయి. దీంతో పలువురు మదుపర్లు పెద్ద ఎత్తున నష్టపోగా, మరికొంత మంది మాత్రం లాభపడ్డారు. ఇది అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం వల్ల క్షీణించిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ట్రంప్ నిర్ణయాలు కూడా..**

సోమవారం రోజున ట్రంప్ తన ప్రకటనలో మాట్లాడుతూ వచ్చే సోమవారం లేదా మంగళవారం నాటికి అమెరికా ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై కొత్త సుంకాలు విధించనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో అమెరికా అంతర్జాతీయ వ్యాపారాన్ని తనకు అనుకూలంగా మార్చే ప్రయత్నాలు పెంచుతున్నట్లు వెల్లడించారు. దీంతో మార్కెట్లు మరింత దిగజారాయి. గత వారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో వాణిజ్య యుద్ధానికి సంబంధించిన కొత్త సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత కూడా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లపై ప్రభావం పడింది.

**తగ్గిన రూపాయి విలువ**

అంతర్జాతీయ అంశాలు మార్కెట్లపై ప్రభావం చూపిన నేపథ్యంలో రూపాయి విలువ మరింత తగ్గింది. ఈ క్రమంలో రూపాయి విలువ 0.2% తగ్గి రూ. 87.59కి చేరుకుంది. రూపాయి విలువ తగ్గిన నేపథ్యంలో ఆహార ధరలు పెరగడం, విదేశీ పెట్టుబడులు మరింత తగ్గి కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. స్టాక్ మార్కెట్ క్షీణతకు మరో కారణం ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య పోటీ పెరగడం.

**మార్కెట్ అంతటా..**

ఈ క్రమంలో డాలర్ ఇండెక్స్ 108 స్థాయికి చేరుకుంది. 10 సంవత్సరాల ఖూ బాండ్ దిగుబడి 4.4 శాతానికిపైగా చేరింది. ఇదే సమయంలో ఫారెన్ ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్లు మరింత అమ్మకాలు చేశారు. ఈ నేపథ్యంలో మార్కెట్ అంతటా అస్థిరత పెరిగింది. ఇండియా ఎ×శ (భారత మార్కెట్ అస్తిరత సూచిక) 5% పైగా పెరిగింది. ప్రస్తుతం సెంట్రల్ బ్యాంక్ పాలసీ నిర్ణయాల ప్రస్తుత పరిణామాలను నమ్మినప్పటికీ, మార్కెట్లలో స్థిరమైన ర్యాలీకి దారితీసే అవకాశం చాలా తక్కువగా కనిపిస్తోంది.

**నష్టాలకు కారణాలు ఇవే..**

అమెరికా దిగుమతి చేసుకునే స్టీల్, అల్యూమినియంపై 25 శాతం సుంకం విధించబోతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఏ దేశాలపై? ఎప్పటి నుంచి? అనే వివరాలు పంచుకోనప్పటికీ దాని ప్రభావం మార్కెట్లపై పడింది. అంతేకాదు తమపై సుంకాలు విధించే వారిపై సుంకాలు తప్పవంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా నష్టాలకు కారణమయ్యాయి.

దేశీయ మార్కెట్లో విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. అమెరికన్ డాలర్ బలపడడం, అక్కడి పదేళ్ల బాండ్ల రాబడులు 4.4 శాతం పైనే ఇస్తుండడం ఇందుకు కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

దేశీయంగా కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు సైతం నిరుత్సాహకరంగా ఉండడం కూడా మార్కెట్ కరెక్షన్కు కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

# కాలిఫోర్నియా బాదంపప్పులతో వాలెంటైన్స్ డే

ప్రేమికుల దినోత్సవం అంటే ప్రేమను వేడుక జరుపుకోవడం మరియు మీ పట్ల శ్రద్ధను చూపించడం. వివిధ ఆరోగ్య ప్రయోజనాలతో నిండిన బహుమతితో మీ ప్రేమను వ్యక్తపరచడానికి మించిన మంచి మార్గం ఏముంటుంది? ఈ సంవత్సరం, సాంప్రదాయ బహుమతులను దాటి, మంచి ఆరోగ్యం అనే బహుమతిని ఎంచుకోండి – అది కాలిఫోర్నియా బాదంపప్పుల పెట్టె కావొచ్చు!. కాలిఫోర్నియా బాదంపప్పులు రుచికరమైనవి మాత్రమే కాకుండా, మొత్తం ఆరోగ్యంకు మద్దతు ఇచ్చే ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటాయి, అవి మీ ప్రియమైనవారి ఆరోగ్యం పట్ల మీ శ్రద్ధను కూడా ప్రదర్శిస్తాయి.

15 ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న కాలిఫోర్నియా బాదంపప్పులు విటమిన్ ఈ, మెగ్నీషియం, డైటరీ ఫైబర్, ఆరోగ్య కొవ్వులు మరియు ప్రోటీన్ యొక్క సహజ మూలం. ఈ బాదంపప్పులు విస్తృత శ్రేణి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మీ రోజువారీ దినచర్యలో బాదంపప్పులను చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి, బరువు నిర్వహణకు మరియు రోగనిరోధక శక్తికి మద్దతు ఇస్తుంది. 200 కంటే ఎక్కువ శాస్త్రీయ అధ్యయనాలు వాటి వైవిధ్యమైన ఆరోగ్య ప్రయోజనాలకు మద్దతు ఇస్తున్నాయి.

ఫిట్నెస్ మరియు సెలబ్రిటీ ఇన్స్ట్రక్టర్ యాస్మిన్ కరాచీవాలా మాట్లాడుతూ, "బాదం పప్పులు ఆరోగ్యకరమైన కొవ్వులతో నిండి ఉంటాయి, ఇవి శక్తి ప్రోటీన్ యొక్క అద్భుతమైన మూలం. వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం అందరికీ చాలా ముఖ్యం. ఇవి మిమ్మల్ని శక్తివంతం చేయడానికి సహాయపడతాయి" అని అన్నారు.

న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ, "బాదం పప్పులు ఆరోగ్యానికి గొప్ప బహుమతి, ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కొన్ని విటమిన్లు మరియు ఖనిజాలతో సహా 15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటుంది. ఈ సహజమైన, పోషకాలు అధికంగా ఉండే, అనుకూలమైన, వైవిధ్యమైన గింజలను ఎప్పుడైనా ఆస్వాదించవచ్చు.."

ప్రముఖ నటి శ్రియ శరణ్ మాట్లాడుతూ "మీరు ఇవ్వగల ఉత్తమ బహుమతులలో బాదం ఒకటి. నా రోజువారీ ఆహారంలో బాదం పప్పులను జోడించడం వల్ల నా చర్మ ఆరోగ్యం మెరుగుపడింది, నా బరువును నిర్వహించడంలో సహాయపడింది మరియు నన్ను శక్తివంతం చేసింది" అని అన్నారు.



ప్రముఖ దక్షిణ భారత నటి వాణి భోజన్ మాట్లాడుతూ "వాలెంటైన్స్ డేను అందరికీ మరింత గుర్తుండిపోయేలా చేయడానికి నేను ఎల్లప్పుడూ ప్రత్యేకమైనదాన్ని తయారు చేయడం ఆనందిస్తాను. నాకు ఇష్టమైన బాదం ఆధారిత డెజర్ట్లలో ఒకటి చాక్లెట్ మరియు బాదం బాల్, ఇది చాలా రుచికరమైనది మరియు ఆరోగ్యకరమైనది" అని అన్నారు.

# అమెరికా పాలనా విధానాలు భారతీయులపై ప్రభావం

అమెరికాలోని కొత్త పరిపాలన భారతీయ పౌరులను, ముఖ్యంగా ఉపాధి ఆధారిత వీసాలు, గ్రీన్ కార్డులు మరియు చట్టపరమైన నివాస పద్ధతులను కోరుకునే వారిని బాగా ప్రభావితం చేసే అనేక వలస సంస్కరణలను ప్రతిపాదించింది. అభివృద్ధి చెందుతున్న వలస ప్రక్రియలో వ్యక్తులు మరియు వ్యాపారాలకు మార్గదర్శకత్వం అందించడానికి గెహిస్ ఇమ్మిగ్రేషన్ మరియు ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ ఈ మార్పులను నిశితంగా పర్యవేక్షిస్తోంది. యుఎస్ ఇమ్మిగ్రేషన్ కోసం చూస్తున్న భారతీయులను ప్రభావితం చేసే కొన్ని తాజా విధానాలు ఇక్కడ ఉన్నాయి: యుఎస్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న కనీసం 18,000 మంది భారతీయ పౌరులను స్వదేశానికి రప్పించడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. అనుకూలమైన యుఎస్-ఇండియా సంబంధాలను కొనసాగించడానికి మరియు వంటి వీసా కార్యక్రమాలకు నిరంతర ప్రాప్యతను నిర్ధారించడానికి విస్తృత దౌత్య ప్రయత్నాలలో భాగంగా ఈ చర్య వచ్చింది. ప్రస్తుతం హెచ్-1బి డాక్యుమెంట్లు లేని స్థితిలో ఉన్న భారతీయ పౌరులు అధిక అమలు చర్యలను ఎదుర్కోవలసి రావచ్చు, దీని వలన చట్టపరమైన సంప్రదింపులు తప్పనిసరి. గ్రీన్ కార్డ్ బకాయిలను తగ్గించడానికి అమెరికా కాంగ్రెస్లో ద్వైపాక్షిక బిల్లు ప్రవేశపెట్టబడింది, ఇది దేశ పరిమితుల కారణంగా భారతీయ దరఖాస్తుదారులను అసమానంగా ప్రభావితం చేస్తుంది. ప్రతిపాదిత చట్టం వీటిని లక్ష్యంగా పెట్టుకుంది:

ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డ్లపై దేశానికి 7% పరిమితిని దశలవారీగా తొలగించడం, భారతీయ నిపుణుల కోసం ప్రాసెసింగ్ను వేగవంతం చేయడం. హెచ్-1బి వీసాదారుల పిల్లలు 21 ఏళ్లు నిండిన తర్వాత అమెరికాలో నివసించడం మరియు పని చేయడం కొనసాగించడానికి అనుమతించడం, 'వృద్ధాప్యం నుండి బయటపడటం' సమస్యలను నివారించడం.

ఈ అభివృద్ధి అమెరికాలో శాశ్వత నివాసం కోరుకునే భారతీయ కుటుంబాల కోసం, మరియు మీ వలస ప్రయాణంపై దాని సంభావ్య ప్రభావాన్ని అంచనా వేయడానికి మేము వెంటనే సంప్రదించాలని సిఫార్సు చేస్తున్నాము.



ఫ్లోరిడాలో, కొత్త విధానం ప్రకారం ఆసుపత్రులు రోగుల వలస స్థితి గురించి విచారించాలి, ఇది భారతీయ వలసదారుల సమాజంలో ఆందోళనలను రేకెత్తిస్తోంది. దీనివల్ల సంభావ్య చట్టపరమైన పరిణామాల కారణంగా వైద్య సంరక్షణ కోరడం గురించి ఆందోళన పెరిగింది. ఈ కొత్త నిబంధనల ద్వారా ప్రభావితమైన వారికి చట్టపరమైన సహాయం సూచించబడింది.

# సంజయ్ & జ్యోతి అగర్వాల్ ఫౌండేషన్ మెగా రక్తదాన శిబిరం

జైపూర్ : సంజయ్ & జ్యోతి అగర్వాల్ ఫౌండేషన్ (ఎస్ జె ఎఫ్) భారతదేశంలో అతిపెద్ద స్మాల్ ఫినాన్స్ బ్యాంక్ అయిన ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఏయు ఎస్ ఎఫ్ బి)తో కలిసి దేశవ్యాప్తంగా ఉన్న పలు నగరాల్లో భారీ స్థాయిలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఢిల్లీ, ముంబై, పుణే, నాగపూర్, ఇండోర్, రాయ్ పూర్, అహ్మదాబాద్, జిరక్పూర్, షాపురా, ఉదయ్పూర్, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, మరియు జైపూర్ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడేందుకు ప్రజలను ప్రోత్సహించడం, సమాజానికి సేవ చేయడం, మరియు దయాభావాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గత మూడు సంవత్సరాల విజయాన్ని కొనసాగిస్తూ, ఈ ఏడాది రక్తదాన శిబిరం మరింత విశేష స్పందనను పొందింది. 1,000 మందికి పైగా దాతలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఏయు స్మాల్ ఫినాన్స్ బ్యాంక్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, మరియు వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీ శ్యామ్ మహోత్సవ సేవా సమితి, లైఫ్ బ్లడ్ డొనేషన్ కౌన్సిల్, మరియు సేవా మొబ్ ట్రస్ట్ వంటి సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో చేపట్టారు. రక్తాన్ని సేకరించడం మాత్రమే కాకుండా, స్వచ్ఛంద రక్తదాన ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, మరియు అవయవదానానికి ప్రజలను ప్రేరేపించడమే ప్రధాన లక్ష్యాలు. ఈ కార్యక్రమంలో అనాథాశ్రమాలను సందర్శించడం, అక్కడ ఉన్న పిల్లలతో సంతోషాన్ని పంచుకోవడం వంటి సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారు.

ఈ కార్యక్రమం సంజయ్ & జ్యోతి అగర్వాల్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకులు, ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ %ు% సీఈఓ అయిన సంజయ్ అగర్వాల్ గారి 55వ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించబడింది.



ఈ సందర్భంగా, సంజయ్ & జ్యోతి అగర్వాల్ ఫౌండేషన్ (ఎస్ జె ఎఫ్) వ్యవస్థాపక ట్రస్టీ అయిన శ్రీమతి జ్యోతి అగర్వాల్ మాట్లాడుతూ, "ప్రతి ఏడాది నిర్వహించే ఈ రక్తదాన శిబిరంలో నిస్వార్థ సేవా భావంతో దాతలు, వైద్య నిపుణులు, మరియు స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొనడం మాకు గర్వకారణం. ఏటా పెరుగుతున్న ఈ స్పందన మానవత్వం గల సమాజాన్ని నిర్మించడానికి చేసే కృషికి నిదర్శనం. ఒక్కొక్కరు ఇచ్చే ఈ రక్తదానం ప్రాణాలను రక్షించే జీవిత రేఖగా నిలుస్తుంది. మనం కలిసికట్టుగా ఉంటే మరింత ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని సృష్టించగలుగుతాం" అని అన్నారు.

## బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్
## మహిళల కోసం హెర్ ఐజోన్ కేర్




పూణే భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరర్ అయిన బజాజ అలియం జ్జనరల్ ఇన్సూరెన్స్ ఈ రోజు ప్రత్యేకంగా మహిళల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి పెరుగుతున్న అవసరాలను తీర్చే ఆలోచనతో రూపొందించబడిన సమగ్ర హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ 'హెర్ ఐజోన్ కేర్' ను ప్రారంభించింది. ఈ సమగ్ర పాలసీ తీవ్రమైన అనారోగ్యాలు, ప్రసూతి మరియు పునరుత్పత్తి ఆరోగ్యం, వెల్నెస్ మరియు మరెన్నింటి కోసం ఉపయోగపడుతుంది, మహిళలకు వారి జీవిత దశలలో ఆర్థిక భద్రతను అందిస్తుంది. హెర్ ఐజోన్ కేర్ కేర్ అనేది భారతదేశంలో ఒకే పాలసీలో అనేక ప్రత్యేక కవర్లను అందించే మొదటి హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్, ఇది మహిళల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన సమగ్ర రక్షణను అందిస్తుంది.

హెర్ ఐజోన్ కేర్కే ర్ రెండు సమగ్ర కవర్లను అందిస్తుంది: నిర్దిష్ట ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ఆప్షనల్ కవర్లతో పాటు వీటా షీల్డ్ మరియు క్రాడిల్ కేర్.

**వీటా షీల్డ్ –** క్రిటికల్ ఇల్నెస్ మరియు హోలిస్టిక్ వెల్నెస్ ప్రొటెక్షన్

వీటా షీల్డ్ కింద, క్రిటికల్ ఇల్నెస్ కవర్ సాధారణ మరియు మహిళా-నిర్దిష్ట పరిస్థితులను కలిగి ఉన్న 34 తీవ్రమైన అనారోగ్యాల నుండి రక్షణను అందిస్తుంది. అదనంగా, పాలసీదారులకు మరింత మద్దతు ఇవ్వడానికి ఈ కవర్ను ఆప్షనల్ పొడిగింపులతో మెరుగుపరచవచ్చు, అవి:

– పిల్లల విద్య, ఇది క్రిటికల్ ఇల్నెస్ రోగనిర్ధారణ సందర్భంలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలకు విద్యను అందిస్తుంది.

– ఉద్యోగం కోల్పోవడం, ఇది అనారోగ్యం కారణంగా లేదా ఉపాధి నష్టం కారణంగా జరిగిన ఆర్థిక అస్థిరతను తగ్గిస్తుంది.

– ఆకస్మిక ఖర్చుల కవర్, ఇది పునర్నిర్మాణ శస్త్రచికిత్స, ఫిజియోథెరపీ, హోమ్ నర్సింగ్, పోస్ట్-సర్జికల్ ఇంప్లాంట్లు లేదా రీహాబిలిటేషన్ కౌన్సిలింగ్తో సహా అవసరమైన వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది, ఇది సులభమైన రికవరీ ప్రయాణానికి వీలు కల్పిస్తుంది.

వీటా షీల్డ్లో కమ్యూనిటీ సపోర్ట్, డైట్ మరియు న్యూట్రిషన్ కన్సల్టేషన్లు, ఎమోషనల్ వెల్నెస్ ప్రోగ్రామ్లు, టెలీకన్సల్టేషన్లు మరియు రెగ్యులర్ మానిటరింగ్ మరియు ముందస్తు గుర్తింపును ప్రోత్సహించే ప్రివెంటివ్ హెల్త్ చెక్-అప్లతో సహా శారీరక మరియు మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇచ్చే వనరులకు యాక్సెస్ అందించే ఒక సమగ్ర వెల్నెస్ ఇకోసిస్టమ్ కూడా ఉంటుంది.

**క్రాడిల్ కేర్ –** మహిళల పునరుత్పత్తి ఆరోగ్య కవరేజ్ను పునర్నిర్వచించడం

హెర్ ఐజోన్ కేర్ కేర్ పాలసీ కింద క్రాడిల్ కేర్ కవర్ మహిళలకు ప్రత్యేకమైన పునరుత్పత్తి ఆరోగ్య ప్రయాణాల ద్వారా మద్దతు ఇస్తుంది. ఇందులో సరోగేట్ కేర్, సరోగసీ ప్రెగ్నెన్సీ సమయంలో సరోగేట్ తల్లుల కోసం వైద్య ఖర్చులను కవర్ చేయడం మరియు ప్రసవానంతర రికవరీ, ప్రాసెస్ అంతటా సమగ్ర సంరక్షణను అందించడం ఉంటాయి. అదనంగా, ఓసైట్ డోనర్ కవర్ ఓసైట్ రిట్రీవల్కు సంబంధించిన సమస్యల కోసం ఇన్పేషెంట్ హాస్పిటలైజేషన్ సమయంలో అయ్యే వైద్య ఖర్చులకు ఆర్థిక రక్షణను అందిస్తుంది.

## న్యూరోబియాన్ 'సబ్సే బడా బి' ప్రచారం




ముంబై, : దాదాపు సగం మంది భారతీయ పెద్దలు జలదరింపు, తిమ్మిరి మరియు బలహీనత వంటి విటమిన్-బి లోపం యొక్క లక్షణాలతో బాధపడుతున్నారు. ఇది పేలవమైన నరాల ఆరోగ్యం కారణంగా సంభవించవచ్చు, ఈ పరిస్థితిని పెరిఫెరల్ న్యూరోపతి అని పిలుస్తారు. ముఖ్యంగా, ఈ సూక్ష్మ లక్షణాలు తరచుగా గుర్తించబడవు, ఫలితంగా మిలియన్ల మంది నరాల దెబ్బతినే అవకాశం ఉంది. అడ్రస్ చేయకుండా వదిలేస్తే, విటమిన్-బి లోపం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది, రోజువారీ జీవితం, శారీరక సామర్థ్యాలు మరియు నిద్ర నాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది, చివరికి నరాల దెబ్బతినడం మరియు చలనశీలత బలహీనపడుతుంది.

ఆరోగ్యకరమైన నరాలను నిర్వహించడం ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో, భారతదేశం యొక్క ౘ1 నరాల సంరక్షణ బ్రాండ్ అయిన న్యూరోబియాన్ తన కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది – 'సబ్సే బడా బి'. ఈ ప్రచారం విటమిన్ బి యొక్క ప్రయోజనాలు మరియు నరాల నష్టం యొక్క ప్రారంభ లక్షణాల చుట్టూ ఉన్న జ్ఞాన అంతరాన్ని తగ్గించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలకు ఒక అడుగు ముందుకు వేసింది. దిగ్గజ నటుడు, మిస్టర్ అమితాబ్ బచ్చన్ను 'బిగ్-బి' అని ముద్దుగా పిలుస్తారు, ఈ ప్రచారం న్యూరోబియన్ యొక్క విటమిన్-బి యొక్క 3%ఞ% బలాన్ని సాధారణ విటమిన్-బి టాబ్లెట్లకు వ్యతిరేకంగా హైలైట్ చేస్తుంది.

హెల్త్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మిలింద్ థాట్ మాట్లాడుతూ, "భారతదేశంలో, చాలా మంది వ్యక్తులు నరాల సంబంధిత అసౌకర్యాలను మరియు దాని సంబంధిత లక్షణాలైన జలదరింపు, తిమ్మిరి మరియు బలహీనతలను భరించలేనంత వరకు ఆలస్యం చేస్తారు. ఇది లెక్కలేనన్ని సందర్భాలలో విటమిన్ బి లోపం-లింక్డ్ పెరిఫెరల్ న్యూరోపతికి దారి తీస్తుంది,

## వోల్ఫ్ హౌల్, బిజినెస్ లీడర్గా వినయ్ భాస్కర్



హైదరాబాద్: ముంబైకి చెందిన బ్రాండ్ స్ట్రాటజీ అండ్ మార్కెటింగ్ కన్సల్టెన్సీ, తెలుగు రాష్ట్రాలలో అధికారికంగా ప్రారంభించబడింది, వినయ్ భాస్కర్ను తెలుగు రాష్ట్రాలు మరియు దక్షిణాది రాష్ట్రాలకు కన్సల్టెంట్-బిజినెస్ లీడ్గా నియమించింది.

వినయ్ భాస్కర్ దాదాపు 15ం సంవత్సరాలుగా అమ్మకాలు మరియు మార్కెటింగ్లో లోతైన నేపథ్యం కలిగి ఉన్నాడు, ప్రకటనలు మరియు డిజైన్ రెండింటిలోనూ అనుభవం కలిగి ఉన్నాడు. అతను వోల్ఫ్హౌల్ కోసం వ్యాపార మేధస్సు, వ్యాపార అభివృద్ధి మరియు క్లయింట్ సంబంధాల పద్ధతులకు నాయకత్వం వహిస్తాడు. అనుభవజ్ఞుడైన సేల్స్ & మార్కెటింగ్ ప్రొఫెషనల్గా, అతను క్రాఫ్ట్ యొక్క వ్యూహం & ఆలోచన భాగానికి కూడా అపారమైన విలువను జోడిస్తాడు. వోల్ఫ్హౌల్ బిఎఫ్ఎస్ఐ, ఫార్మా, రియాల్టీ, ఎఫ్ఎంసిజీ మరియు రిటైల్ వంటి పరిశ్రమలలోని క్లయింట్లతో నేరుగా సహకరించడానికి ప్రణాళికలు కలిగి ఉంది, ఐసిఐసిఐ, అబాట్, ఎంఎస్ది, బికాజీ, టిసిపిఎల్, హాట్బార్, టోటల్ ఎన్విరాన్మెంట్, పిరమల్ రియాల్టీ మరియు షాపర్స్ స్టాప్ వంటి బ్రాండ్లతో వారి పని ద్వారా పొందిన నైపుణ్యాన్ని ఉపయోగించ ుకుంటుంది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లలో బ్రాండ్లను నిర్మించడానికి మరియు వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి స్థానిక ప్రకటనలు, డిజిటల్ మరియు పిఆర్ ఏజెన్సీలతో భాగస్వామ్యం చేసుకోవాలని వోల్ఫ్హౌల్ ఉద్దేశించింది.

## అమృత్ డిస్టిలరీస్ & మోనికా ఆల్కోబెవ్ లిమిటెడ్
### కదంబం సింగిల్ మాల్ట్ విస్కీ




హైదరాబాద్ : మోనికా ఆల్కోబెవ్ లిమిటెడ్ సహకారంతో అమృత్ డిస్టిలరీస్ ఈరోజు జిఎంఆర్ హైదరాబాద్ డ్యూటీ ఫ్రీలో అమృత్ కదంబం విస్కీని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది. ఈ ఆవిష్కరణ ప్రీమియం ఇండియన్ విస్కీ ప్రపంచంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ప్రయాణికులకు అమృత్ యొక్క అత్యుత్తమ సృష్టిలలో ఒకదాన్ని ఆస్వాదించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది. భారతదేశంలోని జిఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం డ్యూటీ ఫ్రీ స్టోర్లలో ప్రత్యేకంగా అమృత్ కదంబం అందుబాటులో ఉంది.

## గ్రామీ నామినీ వరిజశ్రీ వేణుగోపాలన్



గ్రామీ నామినీ వరిజశ్రీ వేణుగోపాలన్, ప్రతిష్టాత్మక గ్రామీ అవార్డులలో ఆర్ట్ డెకో కలెక్షన్ నుండి రా మ్యాంగోస్ ఎడ్నా వారణాసి సిల్క్ బ్రోకేడ్ చీరను ధరించి అద్భుతంగా కనిపించింది. సంక్లిష్టమైన ఆల్-ఓవర్ గోల్డ్ జరీ నేతను కలిగి ఉన్న ఈ చీర, ఆర్ట్ డెకో ఉద్యమం యొక్క కాలాతీత చక్కదనం నుండి ప్రేరణ పొందిన సమరూపత మరియు పదునైన, కోణీయ ఆకారాల ఆకర్షణీయమైన సమతుల్యతను సంగ్రహిస్తుంది.

రా మ్యాంగోస్ చిల్డ్రన్ ఆఫ్ ది నైట్ కలెక్షన్ నుండి సొగసైన పూరకమైన కెల్లీ జాకెట్ను జోడించడంతో వరిజశ్రీ సమిష్టి పూర్తయింది. ఈ అధునాతన జాకెట్ చేనేత మల్బరీ సిల్క్తో రూపొందించబడింది, పాపము చేయని ఫిట్ కోసం లైక్రాతో నింపబడి, స్లీవ్లలో ప్రత్యేకమైన బాడ్లా వెఫ్ట్ వివరాలతో అలంకరించబడి, సున్నితమైన ఐశ్వర్యాన్ని జోడిస్తుంది.

క్రాఫ్ట్మన్షిప్ మరియు కాలాతీత చక్కదనంపై దృష్టి సారించి బోల్డ్, కళాత్మక డిజైన్లను రూపొందించడంలో రా మ్యాంగో యొక్క అంకితభావాన్ని ఈ సమిష్టి ప్రతిబింబిస్తుంది. చీర మరియు జాకెట్ కలిసి బ్రాండ్ యొక్క సిగ్నేచర్ శైలిని ప్రదర్శిస్తాయి, నేత కళ మరియు వస్త్ర రూపకల్పన పట్ల లోతైన గౌరవంతో ప్రత్యేకమైన సౌందర్యాన్ని మిళితం చేస్తాయి.

## స్టాబిల్సర్ టెక్నాలజీ ఆవిష్కరించిన ఎల్జీ



ఇండస్ట్రియల్ ఎయిర్ కంప్రెషన్లో గణనీయమైన పురోగతిగా, ప్రపంచంలో అగ్రగామి ఎయిర్-కాంప్రెసర్ తయారీ దారులలో ఒకటైన ఎల్జీ ఎక్విప్మెంట్స్ తన వినూత్న కంప్రెస్డ్ ఎయిర్ స్టెబిలైజేషన్ టెక్నాలజీను ప్రకటించింది. "స్టాబిల్సర్ "సిస్టమ్ డైనమిక్ ఎయిర్ డిమాండ్ ఉన్న ప్లాంట్లలో కాంప్రెసర్ ఆపరేషన్ను విప్లవాత్మకంగా మార్చేందుకు రూపొందించబడింది. ఇది అస్థిరమైన కాంప్రెసర్ పనితీరు, అదనపు కులుసాని మరియు తరచుగా జరిగే లోడ్/అన్లోడ్ చక్రాల వల్ల ఏర్పడే కులుసాని సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

ఇండస్ట్రియల్ సెట్టింగ్లలో, కాంప్రెసర్ సామర్థ్యం మరియు ప్లాంట్ గాలి అవసరం మధ్య గల వ్యత్యాసం డైనమిక్గా మారుతూ ఉంటుంది. ఈ వేరియబిలిటీ తరచుగా కట్-ఇన్ మరియు కట్-అవుట్ ఆపరేషన్లు జరగటానికి దారితీస్తుంది, దీని వలన కాంప్రెసర్ అస్థిరత పెరిగి, ఫ్లో మరియు కైనమాటిక్ భాగాల పనితీరు ప్రభావితం అవుతుంది

ఎల్జీ ఎక్విప్మెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ జైరం వరదరాజ్ మాట్లాడుతూ "స్టాబిల్సర్ సిస్టమ్ మొట్టమొదటి సారిగా ప్రిన్సిపల్ను అమలు చేస్తుంది, ఇది కాంప్రెసర్ సామర్థ్యాన్ని ప్లాంట్ గాలి అవసరానికి అనుగుణంగా సమకాలీకరించేందుకు నియంత్రిత రీసర్క్యులేషన్ మరియు రికవరీ టెక్నిక్లను ఉపయోగిస్తుంది "స్టాబిల్సర్ సిస్టమ్ ద్వారా ఎయిర్ఫ్లోలను స్థిరపరిచడం వల్ల లోడ్/అన్లోడ్ చక్రాలను తగ్గించడంతో పాటు, కాంప్రెసర్ ఆయుష్షును పొడిగించగలదు. ఇది శక్తి వినియోగాన్ని సమర్థవంతంగా మార్చి, సగటు అప్లికేషన్లలో 15% వరకు ఎనర్జీ పొదుపును అందించగలదు. ఎనర్జీ-ఎఫిషియంట్ డిజైన్, తక్కువ %ఎబశ్రీబయిఖఅఱ%తో పనిచేసే సామర్థ్యం, మరియు గ్లోబల్ సస్టైనబిలిటీ లక్ష్యాలకు అనుగుణంగా ఉండటం వలన, ఇది ఆధునిక, తక్కువ ఖర్చుతో కూడిన మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్లకు మార్గదర్శిగా నిలుస్తుంది" అని అన్నారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
11 ఫిబ్రవరి 2025



## క్రిమినల్ కేసులుంటే ఉద్యోగానికే అనర్హులు..

**అలాంటిది ప్రజాప్రతినిధులుగా అర్హులెలా?**
**ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీంకోర్టు**

దిల్లీ: ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీంకోర్టు లో విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం నేడు విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది.

42 మంది లోక్సభ ఎంపీలపై క్రిమినల్ కేసులున్నాయని.. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు.
దీనిపై సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ.. క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని.. అలాంటిది ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని.. దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. అనంతరం కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.



# పరీక్షలే సర్వస్వం కాదు

- మనం రోబోలం కాదు, మనషులం
- ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దు
- బ్యాటర్కు బంతి మాత్రమే కన్పించాలి
- 'పరీక్షాపే చర్చ'లో విద్యార్థులకు మోడీ సలహాలు
- చర్చ వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ప్రధాని
- నేరుగా మాత్రం 36 మంది వచ్చువల్గా లక్షల్లో పాల్గొన్న కార్యక్రమం

దిల్లీ: పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది.
ఎప్పుడూ ఒక పెద్ద హాల్లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్గా పాల్గొన్నారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.

**ఒక బ్యాట్స్మన్లా ఫోకస్ పెట్టాలి..**
"బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి" అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.

**ప్రతిఒక్కరికీ ఒక్కో టాలెంట్..**
"ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి" అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు.

**ఒక పేపర్ తీసుకొని రాసుకోవాలి..**
"సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్టు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి" అని సలహా ఇచ్చారు. "స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండి" అని అన్నారు.



**ఆశ్చర్యపోయిన మోదీ..**
కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్హా ప్రధాని మోదీ ని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. "నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా" అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు.

**పరీక్షలో చర్చ ప్రాముఖ్యత ఏమిటి?**
ఈ సంవత్సరం 'పరీక్ష పే చర్చ' ఢిల్లీలోని సుందర్ నర్సరీలో నిర్వహించారు. 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎదుర్కోవడంలో సహాయపడటమే కాకుండా జీవితంలోని వివిధ అంశాలపై వారికి మార్గదర్శకత్వం కూడా అందిస్తుంది. ప్రధానమంత్రి మోదీతో ప్రత్యక్ష సంభాషణ విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. అలాగే వారి ప్రశ్నలకు సమాధానాలు పొందే అవకాశాన్ని ఇస్తుంది.

## శుద్ధ జలాలు లేవు.. కానీ, సైకిల్ ట్రాక్లా?

**పిటీషనర్ అభ్యర్థనపై మండిపడిన సుప్రీం కోర్టు**



డిల్లీ: సైకిళ్ల కోసం దేశంలో ప్రత్యేకంగా ట్రాక్లు ) ఏర్పాటు చేయాలంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ అభ్యర్థనపై కాస్త మండిపడింది. మురికివాడలోని ప్రజలకు తాగేందుకు శుద్ధ జలాలు లేవని.. అలాంటిది సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్లు కావాలని కోరుకుంటున్నారా అంటూ వ్యాఖ్యానించింది.
అనేక రాష్ట్రాల్లో రోడ్లపై సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్లు ఉన్నాయని.. దేశవ్యాప్తంగా ఈ సౌకర్యాన్ని కల్పించాలంటూ ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం.. "ఒకసారి మురికివాడకు వెళ్లి చూడండి. వారి పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోండి. కనీస సౌకర్యాలు ఉన్నాయో లేవో చూడండి. ప్రజలకు ఇళ్లు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాల వద్ద డబ్బు లేదు. తాగేందుకు శుద్ధ జలాలు లేవు. అలాంటిది సైకిల్ ట్రాక్ల గురించి పగటి కలలు కంటున్నారు" అని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్లతో కూడిన ధర్మాసనం పిటిషనర్ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది.
"మనం ఎలాంటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. వాటిపై ఒకసారి పరిశీలన చేసుకోవాల్సి అవసరం ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఉద్దేశాన్ని గుర్తు చేసుకోండి. తాగేందుకు సరైన నీటి సౌకర్యం లేదు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. కానీ, మీకు మాత్రం సైకిల్ ట్రాక్లు కావాలా..?" అంటూ సుప్రీం కోర్టు ప్రశ్నించింది.

**హసీనా మద్దతు దారులే**

## "ఆపరేషన్ డెవిల్ హంట్" టార్గెట్



ఢాకా : బంగ్లాదేశ్ తాత్కాలిక దేశాధినేత మహ్మద్ యూనస్ తనకు ఎదురు లేకుండా చేసుకుంటున్నారు. ముఖ్యంగా మాజీ ప్రధాని షేక్ హసీనా మద్దతుదారుల్ని దేశవ్యాప్తంగా వేటాడేందుకు "ఆపరేషన్ డెవిల్ హంట్"ని ప్రారంభించాడు. దేశవ్యాప్తంగా అస్థిరత, ఆర్థిక కష్టాలు వెన్నాడుతున్న నేపథ్యంలో అక్కడి ప్రజల్లో అసహనం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో షేక్ హసీనా అవామీలీగ్ పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపునిస్తుందనే భయంతో వారిని అణిచివేసే ప్రయత్నంలో యూనస్ ఉన్నారు.
బంగ్లాదేశ్ భద్రతా దళాలు దేశవ్యాప్తంగా 1308 మంది వ్యక్తుల్ని అరెస్ట్ చేశాయి. గత వారం గాజీపూర్ లో మాజీ అవామీ లీగ్ మంత్రి ఇంటిపై దాడి చేసిన సందర్భంలో విద్యార్థి కార్యకర్తలపై ప్రతిదాడి జరిగింది. ఆ తర్వాత శనివారం నుంచి ఈ ఆపరేషన్ని ప్రారంభించేందుకు మహ్మద్ యూనస్ ఆదేశాలు జారీ చేశారు. సైన్యం, పోలీసులు, ప్రత్యేక విభాగాలు ఉమ్మడి ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. మెట్రోపాలిటన్ ప్రాంతాల నుంచి కనీసం 274 మందిని, దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి మరో 1034 మందిని అరెస్ట్ చేసినట్లు బంగ్లాదేశ్ మీడియా పేర్కొంది.
ఈ ఆపరేషన్ కింద అరెస్ట్ చేయబడిన వ్యక్తుల్లో ఎక్కువ మంది అవామీలీగ్, దాని అనుబంధ సంస్థలకు చెందిన కార్యకర్తలే ఉన్నారు. గాజీపూర్లో అవామీ లీగ్కి చెందిన 81 మంది నాయకుల్ని, కార్యకర్తల్ని అరెస్ట్ చేశారు. కమిల్లాలో షేక్ హసీనా పార్టీకి చెందిన మరో ముగ్గుర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నోఖాలిలో ని హతియా సబ్ డిస్ట్రిక్ట్లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన రైడ్స్లో యూనియన్ పరిషత్ చైర్మన్తో పాటు ఏడుగురు అవామీ లీగ్ నాయకుల్ని అరెస్ట్ చేశారు.

**ఈ ఆపరేషన్పై బంగ్లా ఏం చెబుతోంది..?**
దేశవ్యాప్తంగా అశాంతిని అరికట్టడం, ప్రజా భద్రతను నిర్ధారించడం లక్ష్యంగా యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం శనివారం 'ఆపరేషన్ డెవిల్ హంట్' అనే ప్రత్యేక డ్రైవ్ను ప్రారంభించింది. షేక్ హసీనా అవాలీ లీగ్ కార్యకర్తలు, మద్దతుదారులు విద్యార్థులపై దాడులు తీవ్రం చేసిన తర్వాత ఆ ఆపరేషన్ ప్రారంభమైంది. దీని గురించి ఆ దేశ హోంశాఖ అడ్వైజర్ ఎండీ జహంగీర్ ఆలం చౌదరి మాట్లాడుతూ.. దెయ్యాలను న్యాయం ముందు నిలబెట్టాలి, ఒక్క దెయ్యాన్ని కూడా వదిలపెట్టకూడదని షేక్ హసీనా మద్దతుదారుల గురించి వ్యాఖ్యానించాడు.
ఆదివారం తరువాత, హోం మంత్రిత్వ శాఖ సీనియర్ కార్యదర్శి నసిముల్ ఘని మాట్లాడుతూ, ఆపరేషన్ అవసరమైనంత కాలం కొనసాగుతుందని అన్నారు. "దేశాన్ని అస్థిరపరచడానికి ప్రయత్నాలు జరుగుతున్న ప్రాంతాలను తటస్థీకరించడం మా లక్ష్యం" అని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్ కోసం ఢాకలో ఒక కమాండ్ సెంటర్ ఏర్పాటు చేశారు.

**చంద్రయాన్-3 'శివశక్తి' పాయింట్కు**

# భూమిపై జీవకోటికున్నంత వయసు!

- విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రదేశానికి సంబంధించిన ఆసక్తికర ఆవిష్కరణ
- పలు అంశాలు వెల్లడించిన ఇస్రో



న్యూఢిల్లీ : చంద్రయాన్-3 మిషన్ తో భారత ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మారుమోగింది. అప్పగించిన పనిని విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం ఈ మిషన్ చంద్రుడిపై నిద్రాణ స్థితిలోకి వెళ్లిన విషయం తెలిసిందే. అయితే..అందులో అమర్చిన పరికరాలు అందిస్తున్న సమాచారంతో ఇస్రో శాస్త్రవేత్తలు కొత్త ఆవిష్కరణల దిశగా ముందడుగు వేస్తున్నారు. ఈ మిషన్లో భాగంగా విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రదేశానికి 'శివశక్తి' అని పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రదేశం భూమిపై జీవం ఆవిర్భవించిన నాటికన్నా పురాతనమైనదని ఇస్రో శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికి దగ్గరగా ఉన్న ఆ ప్రాంత తొలి భౌగోళిక పటాన్ని తాజాగా భారత ఫిజికల్ రీసెర్చ్ ల్యాబోరేటరీ బృందం రూపొందించింది. దీన్ని విశ్లేషించిన శాస్త్రవేత్తలు.. ఆ ప్రాంతం దాదాపు 3.7 బిలియన్ సంవత్సరాల పూర్వం ఏర్పడిందని అంచనా వేశారు. భూమిపై తొలి జీవ రూపాలు కూడా ఆ సమయంలోనే ఆవిర్భవించడం గమనార్హం. దీనికి సంబంధించిన అధ్యయనం 'సైన్స్ డైరెక్ట్'లో పబ్లిష్ అయ్యింది. భౌగోళిక మ్యాపింగ్ అనేది ఓ ప్రాథమిక ప్రక్రియ అని ఆ బృందం పేర్కొంది. ఒక గ్రహం ఉపరితల ఆకృతి ప్రాదేశిక, తాత్కాలిక క్రమాలను అర్థం చేసుకోవడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించింది.

**ఈ- వ్యర్థాలు బంగారంగానూ!**

చంద్రయాన్-3 మిషన్ ఆగస్టు 23, 2023లో చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన విషయం తెలిసిందే. భారత వైజ్ఞానిక సత్తాను ఇది ప్రపంచానికి చాటిచెప్పింది. దీంతో చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. చంద్రుని దక్షిణ ధ్రువానికి చేరుకున్న తొలి దేశంగా రికార్డు సృష్టించింది.
ఇక భారత్ ప్రస్తుతం చంద్రయాన్-4 ప్రయోగానికి సిద్ధమవుతోంది. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని 2027లో చేపట్టనున్నట్లు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ ఇటీవల తెలిపారు. అందులో భాగంగా ఎల్వీఎం-3 రాకెట్ను కనీసం రెండుసార్లు ప్రయోగించి.. చంద్రయాన్-4 మిషన్కు సంబంధించిన ఐదు భిన్న భాగాలను నింగిలోకి పంపిస్తామన్నారు. వాటిని కక్ష్యలోనే బిగిస్తామని చెప్పారు.

## పటియాలాలో భారీగా ఆయుధాలడంప్

**పోలీసుల స్వాధీనంలో ఏడు రాకెట్లు**



డిల్లీ: పంజాబ్లో భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. వీటిల్లో ఏడు రాకెట్లు కూడా ఉండటంతో స్థానికులతోపాటు అధికారులు కూడా ఉలిక్కిపడ్డారు. స్థానికంగా రాజ్పురా రోడ్లోని ఓ పాఠశాల సమీపంలోని చెత్త కుప్పలోని ఓ సంచిలో ఏవో అనుమానాస్పద వస్తువులు ఉండటంతో పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు అక్కడకు చేరుకొని తనిఖీలు చేయగా ఆయుధ డంపు బయటపడింది.
ఈ ఘటనపై ఎస్ఎస్పీ నానక్ సింగ్ మాట్లాడుతూ "ప్రాథమికంగా దర్యాప్తు ప్రకారం ఓ చెత్త వ్యాపారి వాటిని తీసుకొచ్చి ఇక్కడ పడేసి ఉండొచ్చు" అని వెల్లడించారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం సైన్యానికి కూడా సమాచారం అందించినట్లు వెల్లడించారు. అసలు ఈ రాకెట్ లాంచర్లకు అక్కడకు ఎలా చేరాయి, ఎవరు తీసుకొచ్చారు అనేది దర్యాప్తు చేస్తున్నారు. దీని వెనుక ఉగ్ర కోణాన్ని మాత్రం వారు కొట్టిపారేయలేదు.
2022లో తరన్తరన్ జిల్లాలోని సర్హాలీ పోలీస్ స్టేషన్పై రాకెట్ లాంచర్తో దాడి చేశారు. అక్కడికి సమీపంలోని జాతీయ రహదారి మీదుగా రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్ను వాడినట్లు గుర్తించారు. నాడు ఈ దాడికి ఓ ఖలిస్థానీ ముఠా కారణమని తేలింది. కానీ, 2023లో ఈ దాడికి సంబంధించి గురుపిందర్ అలియాస్ పిండూను అరెస్టు చేశారు. ఇతడు కెనడాకు చెందిన ఉగ్రవాది లక్బీర్ సింగ్కు సన్నిహితుడిగా గుర్తించారు.

# కిక్కిరిసిన ప్రయాగ్‌రాజ్ దారులు

- దాదాపు అన్ని మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్లు
- . వాహనాల రద్దీ దృష్ట్యా.. గూగుల్లో చూసుకొని వెళ్లాలన్న ఎంపి సిఎం
- మోహన్ యాదవ్
- స్వచ్ఛంద సంస్థల సహకారంతో యాత్రికులకు భోజనాలు

భోపాల్: మహా కుంభమేళాలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మధ్యప్రదేశ్ నుంచి ప్రయాగ్రాజ్కు వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్లు అవుతున్నాయి. వాహనాల రద్దీ దృష్ట్యా.. రాబోయే రెండు రోజులపాటు ప్రయాగ్రాజ్ వైపు వెళ్లొద్దని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ యాత్రికులకు సూచించారు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్లో చూసుకుంటూ ముందుకు సాగాలన్నారు.
"ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలతో రివాంచల్తోపాటు ప్రయాగ్రాజ్కు సమీపంలో ఉన్న జిల్లాలపై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగింది. మరో రెండురోజులు ఈ మార్గంలో వెళ్లవద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా. గూగుల్లో చెక్ చేసుకొని.. రద్దీ లేకుంటే ముందుకు సాగాలని కోరుతున్నా. ఆ మార్గంలో ఏమైనా ట్రాఫిక్ ఇబ్బందులుంటే అనువైన ప్రదేశంలో వేచి ఉండండి" అని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పేర్కొన్నారు. ప్రయాగ్రాజ్కు భారీ సంఖ్యలో తరలిరావడం శుభపరిణామమే అయినప్పటికీ వారి సురక్షిత ప్రయాణం, భద్రతపై ఆందోళన చెందుతున్నామన్నారు. రద్దీకి అనుగుణంగా మహా కుంభమేళాలో ఏర్పాట్లు కల్పించడం సవాలుగా మారిందని, ప్రయాగ్రాజ్ యంత్రాంగంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నామని సీఎం యాదవ్ పేర్కొన్నారు. ఈ మార్గాల్లో ప్రయాణించేవారికి నీరు, ఆహారంతోపాటు ఇతర అత్యవసర సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, స్వచ్ఛంద సంస్థలు కూడా సేవలో నిమగ్నమయ్యాయని చెప్పారు.

**గంటలపాటు ట్రాఫిక్లోనే..**
ప్రయాగ్రాజ్ వైపు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. మధ్యప్రదేశ్లోని జబల్పుర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్నా, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్లు



అవుతున్నాయి. దాదాపు 200-300 కి.మీ మేర ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్లు ఉన్నట్లు ఎంపీ పోలీసులు చెబుతున్నారు. 50 కి.మీ మేర దూరానికే 10 నుంచి 12గంటల సమయం పడుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రయాగ్రాజ్కు వెళ్తున్న వాహనాల రద్దీ దృష్ట్యా.. మధ్యప్రదేశ్లోని అనేక జిల్లాల్లో ట్రాఫిక్ను ఎక్కడికక్కడే నిలిపివేశారు.
ఇదిలాఉంటే, జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా ఫిబ్రవరి 26తో ముగుస్తుంది. త్రివేణీ సంగమంలో నిత్యం దాదాపు కోటి మంది పుణ్యస్నానాలు ఆచరిస్తున్నట్లు అంచనా. ఇప్పటివరకు దాదాపు 44కోట్ల మంది ప్రయాగ్రాజ్ను సందర్శించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది.

## మిత్రుడు"ట్రంప్"ని కలవబోతున్నా

**యూఎస్ పర్యటనకు ముందు ప్రధాని మోడీ సందేశం..**
**ఏఐ యాక్షన్ సమ్మిట్లో పాల్గొననున్న ప్రధాని**




న్యూఢిల్లీ ప్రధాని నరేంద్రమోడీ తన అమెరికా పర్యటనకు ముందు కీలక సందేశం ఇచ్చారు. ఫిబ్రవరి 12, 13 తేదీల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో మోడీ భేటీ కానున్నారు. ఈ నేపథ్యంలో .." నా మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ని కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని ఎక్స్లో ట్వీట్ చేశారు. ట్రంప్ మొదటి పదవీకాలంలో నిర్మించబడిన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడాని పర్యటన సహకరిస్తుందని మోడీ అన్నారు.
ప్రధాని మోడీ ముందుగా మూడు రోజుల పర్యటన కోసం ఫ్రాన్స్ వెళ్తున్నారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్తో కలిసి ఏఐ యాక్షన్ సమ్మిట్లో పాల్గొంటారు. ఆ తర్వాత అక్కడ నుంచి ఆయన అమెరికా వెళ్తారు. ట్రంప్ జనవరిలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మొదటిసారిగా అమెరికా పర్యటనకు వెళ్తున్నారు.
"ఫ్రాన్స్ నుండి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు నేను రెండు రోజుల అమెరికా పర్యటనకు వెళ్తాను. నా స్నేహితుడు అధ్యక్షుడు ట్రంప్ను కలవడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. జనవరిలో ఆయన చారిత్రాత్మక ఎన్నికల విజయం, పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది మా మొదటి సమావేశం అయినప్పటికీ, భారతదేశం, అమెరికా మధ్య సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడంలో ఆయన మొదటి పదవీకాలంలో కలిసి పనిచేయడం నాకు గుర్తుంది" అని ఆయన సందేశాన్ని తెలిపారు.
టెక్నాలజీ, వాణిజ్యం, రక్షణ మరియు శక్తితో సహా కీలక రంగాలలో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ పర్యటన మంచి అవకాశంగా ఉంటుందని ప్రధాని మోడీ అన్నారు. వాషింగ్టన్లో ట్రంప్తో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించిన తర్వాత అక్కడ వ్యాపారవేత్తలు, ఇండియన్ కమ్యూనిటీతో మోడీ మాట్లాడనున్నారు. సుంకాలు విధిస్తానని, అక్రమ వలసదారుల్ని అమెరికా నుంచి పంపిస్తానని ట్రంప్ హెచ్చరిస్తున్న నేపథ్యంలో, మోడీ పర్యటన కీలకంగా మారింది.

# అమెరికా బాటలో బ్రిటన్ పయనం

- అక్రమ వలసదారులకు యూకే కొరడా..
- పార్లమెంటులో కొత్త బిల్లు తీసుకురావాలని నిర్ణయం
- కఠిన నిబంధనలతో కూడిన కొత్త బిల్లుపై పార్లమెంటులో ఓటింగ్ కు చాన్స్

బిటన్ : అమెరికా బాటలోనే పయనిస్తున్న బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులను నియమించుకునే వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్లు విజయవంతం అయ్యాయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసల విభాగం అధికారులు ఏకంగా 5 వేల సార్లు రెయిడ్లు నిర్వహించారని పేర్కొంది. అక్రమ వలసదారులకు పని కల్పించే నెయిల్ బార్స్, షాపులు, వేప్ షాపులు, రెస్టారెంట్లు, కార్ వాష్ షాపుల్లో మెరుపు తనిఖీలు నిర్వహించి 4 వేల అరెస్టులు చేసినట్టు పేర్కొంది. కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి కంటే అధికంగా అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. ఈ కాలంలో మొత్తం 16 వేల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించినట్టు కూడా వెల్లడించింది. అక్రమ వలసదారులను సొంత దేశాలకు తరలిస్తున్న వీడియో ఒకటి విడుదల చేద్దామని యూకే ప్రభుత్వం భావిస్తుండగా అప్పుడే విమర్శలు మొదలయ్యాయి
మరోవైపు, అక్రమవలసలపై ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరిని యూకే హోమ్ ఆఫీస్ మినిస్టర్ ఆంజెలా ఈగల్ సమర్థించుకున్నారు. "నిబంధనలను గౌరవించి అమలు చేసే వ్యవస్థ బ్రిటన్లో ఉంది. నిబంధనల అమలు అందరికీ స్పష్టంగా కనిపించడం కూడా ముఖ్యమే. యూకేపై ఆశలతో అక్రమంగా ఇక్కడకు వచ్చే వారి భవితవ్యం ఏమిటో తెలిసేలా సందేశం పంపించాలి" అని ఆమె పేర్కొన్నారు.
బ్రిటన్లో సులువుగా బతుకుతెరువు లభిస్తుందన్న భావన అక్రమ వలసదారులను యూకేవైపు ఆకర్షిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో, అక్రమ వలసదారులకు ఉపాధి కల్పించే సంస్థలు, వ్యాపారాలను టార్గెట్ చేస్తోంది. గతేడాది ఇంగ్లిష్ ఛానల్ దాటి 38 వేల పైచిలుకు మంది బ్రిటన్లో ప్రవేశించారు. ఈ ప్రమాదకర ప్రయాణంలో మరో 70 మంది అసువులు బాసారు. అక్రమ వలసల వెనకున్న క్రిమినల్ గ్యాంగులు ప్రపంచ భద్రతకు ప్రమాదమని పేర్కొన్నారు. ఈ గ్యాంగులు



ఉగ్రవాదులతో సమానమని వ్యాఖ్యానించారు.
అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసే బిల్లు సోమవారం పార్లమెంటు ముందుకు రానుంది. వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలను చేర్చారు. లేబర్ పార్టీకి సభలో ఉన్న మెజారిటీ రీత్యా ఈ బిల్లు సులభంగా పాసవుతుందని అక్కడి విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, మ మానవ హక్కుల సంఘాలు మాత్రం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉగ్రవాద చర్యల అడ్డుకట్టు వినియోగించే కఠిన నిబంధనలు ఇతర నేరాలపై ప్రయోగించడం విపరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నాయి.

# హిందూ ధర్మం ఎన్నో నదులను తనలో కలుపుకునే మహాసముద్రం వంటిది

**● తెలంగాణలో రామ రాజ్యం పేరుతో రావణ రాజ్యం చేస్తామంటే తీవ్ర చర్యలు ● దుండగుల దాడిలో గాయపడి నిర్వేదంలో వున్న చిలుకూరు బాలాజీ ఆలయ భావోద్వేగాలకు లోను కాకుండా సంయమనం పాటించాలని పిలుపు ● ప్రధానార్చకులు రంగరాజన్‌ను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హిందూధర్మం ఎన్నో నదులను తనలో కలుపుకునే మహాసముద్రం వంటిదని, అదే హిందూ ధర్మం గొప్పతనమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. రామరాజ్యం పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అశాంతిని సృష్టిస్తూ రావణ రాజ్యం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని మంత్రి స్పష్టం చేశారు. కొందరు దుండగుల దాడిలో గాయపడి తీవ్ర విచారంలో వున్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ తో పాటు వారి తండ్రి సౌందర రాజన్ ను మంత్రి సురేఖ వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి అన్నివేళలా అండగా వుంటుందని మంత్రి వారి కుటుంబానికి భరోసానిచ్చారు. సీఎస్ రంగరాజన్ పై జరిగిన దాడిని మంత్రి సురేఖ తీవ్రంగా ఖండించారు. సంఘవ్యతిరేక శక్తులు తమ స్వప్రయోజనాల కోసం రాముని పేరుతో రాజకీయాలు చేస్తూ, ప్రశాంతంగా సాగుతున్న తెలంగాణ సమాజాన్ని అశాంతికి గురిచేసే చర్యలను ఉక్కుపాదంతో అణచివేస్తామని తేల్చి చెప్పారు. ఎంతో ప్రాచీనమైన హిందూ ధర్మంలో ఎవరి నమ్మకాలు వారివని, తమ నమ్మకాలను ఇతరుల పై రుద్దడం వారి స్వేచ్ఛను హరించడమేనని మంత్రి అన్నారు. తన జీవిత పర్యంతం ధర్మానికే కట్టుబడి జీవించిన శ్రీరాముని పేరుతో హింసకు పాల్పడటం విచారకరమని అన్నారు. ఈ దాడికి కారకులైన వారిని చట్టబద్ధంగా శిక్షిస్తామని తేల్చి చెప్పారు. భవిష్యత్ లో ఇలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర చర్యలుంటాయని మంత్రి సురేఖ హెచ్చరించారు.

## మహా శివరాత్రి పర్వదినం

# వైభవంగా నిర్వహించాలి

**● మంత్రి ఆనంకు సీఎం కీలక ఆదేశాలు ● 21వ తేదీ నుంచి మార్చి 6వ తేదీ వరకు శ్రీశైల బ్రహ్మోత్సవాలు**



నంద్యాల : శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. సీఎం ఆదేశాలతో.. సనాతన ధర్మం, ఆగమ శాస్త్ర పండితుల ఆలోచనతో ఈ శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఫిబ్రవరి 23వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు.. శ్రీశైల భ్రమరాంబిక సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి వార్లకు ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. సోమవారం నంద్యాలలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 25, 26 తేదీలలో రెండు రోజుల పాటు శ్రీశైలం టోల్ గేట్ల వద్ద భక్తుల వాహనాలకు ఎటువంటి రుసుం లేకుండా ఉచితంగా అనుమతిస్తామన్నారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని.. శ్రీశైలంలో స్వామి వారిని దర్శించుకొనేందుకు.. అటవీ మార్గంలో వచ్చే భక్తులకు గిరిజన గ్రామాల్లో మంచి నీరు, ఆహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాటు చేస్తామన్నారు. అయితే గత సంవత్సరం కంటే ఈ ఏడాది 30 శాతం మంది భక్తులు అధికంగా వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల కోసం పార్కింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా స్వామి వారి దర్శనానంతరం భక్తులు సత్రాలకు వెళ్లేందుకు మినీ వ్యాన్లు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ఆనం వివరించారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రధానమైన నాలుగు రోజులు.. భక్తులకు ఉచితంగా లడ్డూ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. స్వామి, అమ్మవార్ల దర్శనాలకు సామాన్య భక్తులకు అధిక సమయం కేటాయించి.. వీఐపీ దర్శన సమయాన్ని అవసరమైతే అర్ధగంట పాటు తగ్గించాలని ఇప్పటికే అధికారులకు సూచించామన్నారు. ఇక భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అందులోభాగంగా అన్ని ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని.. అలాగే డ్రోన్ కెమెరాల ద్వారా భక్తుల రాకపోకలు పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. రోప్ పార్టీలను ఏర్పాటు చేసి.. భక్తులను క్యూలైన్లలోకి పంపిస్తామని.. ఎక్కడా తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శ్రీశైలం బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19వ తేదీన ప్రారంభంకానున్నాయి. ఇవి మార్చి 1వ తేదీతో ముగియనున్నాయి. మరోవైపు శ్రీకాళహస్తిలో కొలువు తీరిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవం జరగనున్నాయి. ఇవి



ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మార్చి 6వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అయితే ఈ బ్రహ్మోత్సవాలకు రావాలంటూ స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సోమవారం అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు స్వామి వారి తీర్థ ప్రసాదాలతోపాటు చిత్ర పటాన్ని సీఎంకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తిలో జరుగతోన్న ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు గురించి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ అడిగి తెలుసుకున్నారు.

# పార్టీ మారి 10 నెలలు అయింది

**● ఇది రీజనబుల్ టైం కాదా..? అని ప్రశ్నించిన ధర్మాసనం ● ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసును వాయిదా వేసిన సుప్రీంకోర్టు ● తదుపరి విచారణ ఫిబ్రవరి 18కి వాయిదా**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: సుప్రీం కోర్టులో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ వారు ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ ప్రక్రియను ఫ్రస్ట్రేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా.. మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని కోరారు రోహిత్గి. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. వీరి పట్ల అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఓటు అడిగే హక్కే లేదు

**● కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో కొండా సురేఖ ● మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు, పొన్నం, జూపల్లితో ర్యాలీలో పాల్గొన్న మంత్రి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మెదక్-కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో సోమవారం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు జిల్లా ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్సీలు మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, జీవన్ రెడ్డితో పాటు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో జీవన్ రెడ్డిని గెలిస్తే పట్టభద్రుల గొంతుకగా నిలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ అభ్యర్థి నరేందర్ రెడ్డి కూడా అదే మాదిరిగా పని చేస్తారని భరోసానిచ్చారు. నరేందర్ రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల కోసం కృషి చేస్తారని హామీనిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థలో చాలా మార్పులు తీసుకువచ్చామని సురేఖ విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, వచ్చే సంవత్సరం 2 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. గత పదేళ్లలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ఏడాది పాలనలో జరిగిందని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

తాము అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్ , రైతు భరోసా, రైతు రుణ మాఫీ 500 గ్యాస్ సిలిండర్ ను అమలు చేశామని చెప్పారు. పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

# ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

**● ఉపాధ్యాయ, అధ్యాపక, లెక్చరర్లు బలపరిచిన ● కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్‌ను గెలిపించాలి ● ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి ● ఉద్యమ నాయకుడు అశోక్ కుమార్‌ను గెలిపించండి ● ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పిలుపు**




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: టిఎస్ యుటిఎఫ్, ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపరిచిన కరీంనగర్ నియోజకవర్గ టిపిటిఎఫ్ టీచర్లఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ ఉదయం 11 గంటల నుండి 12:00 వరకు ఎన్టీఆర్ విగ్రహం నుండి వందలాది మంది మద్దతు దారులతో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేసినారు . ఈ నామినేషన్ కార్యక్రమంలో నల్గొండ ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్ ,తిరుపతి,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చావ రవి ,వెంకట్ ,అన్ని రకాల గురుకులాల రాష్ట్ర బాధ్యులు, టిఎస్ ఎమ్మెస్ టీఎఫ్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్గొండ ప్రస్తుత టీచరు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగం మీద,ఉపాధ్యాయుల సమస్యల మీద అవగాహన ఉన్న వ్యక్తులను చట్టసభలకు పంపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు . నల్గొండ నియోజకవర్గంలో గత ఆరేండ్లుగా టీచర్ల, విద్యారంగ సమస్యల మీద పోరాడానని, నల్గొండలో మరొక మారు నేను గెలుస్తున్నానని నాకు తోడుగా గత 30 ఏళ్లుగా నిజాయితీగా నీతిగా ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై పోరాడిన వై అశోక్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు అశోకుని గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పోరాడుతానని అన్నారు విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్లో 20% నిధులు కేటాయించేలా ఉద్యమిస్తానన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చట్టసభలలో ప్రశ్నించే గొంతుకగా ఉంటానన్నారు విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు కోసం కేజీబీవీ టీచర్ల రెగ్యులరైజేషన్ కోసం గురుకుల మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోకుండా విద్యారంగం ఉపాధ్యాయుల యజెండాగా పని చేస్తానని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. టిపిటిఎఫ్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ చావ రవి గార్లు మాట్లాడుతూ గతంలో కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీలుగా గెలిచినవారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా మారి ఉపాధ్యాయులకు మోసం చేస్తున్నారన్నారు ఈ నియోజకవర్గంలో ఉన్న కొన్ని ఉపాధ్యాయ సంఘాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విద్య వ్యాపారులకు టికెట్లు ఇచ్చి డబ్బుతో ఓట్లు కొందామని వస్తున్నారని ఉపాధ్యాయులు వారికి ఈసారి బుద్ధి చెప్పాలన్నారు కరీంనగర్ నియోజకవర్గంలో వై అశోక్ కుమార్ గారి గెలుపు విద్యార్థిలకు ఉపాధ్యాయులకు విద్యారంగానికి అనివార్యత అని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సిహెచ్ అనిల్ కుమార్, నన్నెబోయిన తిరుపతి ,చావ రవి , ఏ వెంకట్, సురేష్ ,కొమ్ము రమేష్ ,కొంగుల వెంకట్ ,కొండయ్య, జాడి రాజన్న ,సురేష్ కుమార్ ,ప్రవీణ్ కుమార్ ,నరేందర్ రెడ్డి ,ఎల్లయ్య, ప్రకాష్ రావు, నరసింహారెడ్డి ,హనుమాన్లు,వేణుగోపాల్ ,రాములు ,కొండల్ రెడ్డి ,రాజేందర్, రామచంద్రం, రఘునందన్, శ్రీనివాసులు,రాజమల్లు, తిరుపతి రెడ్డి ,రవీందర్ ,లక్ష్మారెడ్డి ,మహేందర్ రెడ్డి ,లక్ష్మయ్య యాదవ్ ,శ్రీనివాస్ ,భుజంగరావు ,రావుల రమేష్ ,విజయ్ , బోగ రమేష్,దామెర రాజయ్య ,ఎస్ కవిత ,శాంతి కుమారి ,సత్యానంద్ ,గోల్కొండ శ్రీధర్ లు పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 60కి పైగా నామినేషన్లు

**● వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి వరకు 17 మంది ● ఈ నామినేషన్లు ఉప సంహరించుకొనే గడువు 13 ● ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్**




తెలంగాణ బ్యూరో/ప్రతినిది: నేటితో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు వెల్లువెత్తాయి. ఇప్పటి వరకు 60కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ రోజు సాయంత్రంతో నామినేషన్ల దాఖల గడువు ముగిసింది. ఈ ఎన్నికల్లో దాఖలైన నామినేషన్లను మంగళవారం పరిశీలించనున్నారు. అయితే ఈ నామినేషన్లు ఉపసంహరించుకోనే గడువు 13వ తేదీతో ముగియనుంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను మార్చి 8వ తేదీలోగా పూర్తి చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు గడువు నేటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ, నల్లగొండ - ఖమ్మం - వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీకి ఇప్పటి వరకు మొత్తం 85 నామినేషన్లు దాఖలైనాయి. ఇక వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటి వరకు 17 మంది 23 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డితోపాటు బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, టీజేఏసీ అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్‌ను వేశారు. అయితే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉండడం గమనార్హం. తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ రెండు రాష్ట్రాల్లో మూడు, మూడు చొప్పున మొత్తం 6 ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది మార్చి 29వ తేదీన ఈ ఆరు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నిలకు అనివార్యమైనాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థులు ముమ్మరం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి.

# అన్ని పార్టీలదీ బీసీ జపం

**● కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన నివేదిక తప్పుల తడక అంటున్న బీఆర్ఎస్, బీజేపీ ● బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు కులగణన చేపట్టలేదంటున్న కాంగ్రెస్ ● బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సర్వేచేయలేదని కాంగ్రెస్ నేతల ఎదురు దాడి ● తెలంగాణలో బీసీల జపం చేస్తున్న రాజకీయ పార్టీలు**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఎక్కడా కులగణనకు సంబంధించి సర్వే చేయలేదని.. పూర్తి స్థాయిలో లక్ష మందికిపైగా సిబ్బందిని ఉపయోగించి తెలంగాణ రాష్ట్రంలో శాస్త్రీయంగా సర్వే చేశామంటూ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. తదనుగుణంగా పథకాలు, రిజర్వేషన్లు ఉంటాయని.. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్ఎస్ గత పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ ఎందుకు కులగణనకు సంబంధించి సర్వే చేయలేదని, ఇవాళ ఎందుకు విమర్శలు చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. కులగణనపై బీజేపీకి మాట్లాడే అర్హత లేదని అంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలల్లో ఇప్పటి వరకు కులగణనకు సంబంధించి సర్వే చేవారా.. బీసీలకు న్యాయం చేశారా.. మరి ఇవాళ బీసీల గురించి బీజేపీ ఎందుకు మాట్లాడుతోందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. కాగా నిన్న (ఆదివారం) బీసీలతో సమావేశం నిర్వహించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ చాలా విషయాల గురించి చర్చించామని.. రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన కులగణన సర్వే నివేదిక ఓ చిత్తుకాగితంతో సమానమని అన్నారు. బీసీ డిక్లరేషన్‌లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్.. ఇప్పుడు పార్టీపరంగా బీసీలకు 42 శాతం ఇస్తామనడం తగదన్నారు. ఖచ్చితంగా ఆ రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనంటూ కేటీఆర్ అన్నారు. అలాగే శాస్త్రీయత లేదని, సర్వేకు సంబంధించి రీ సర్వే చేయాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు కౌంటర్ ఇచ్చారు. అసలు కేటీఆర్, ఆ పార్టీకి సంబంధించిన నేతలు.. ముఖ్యంగా ఆయన కుటుంబమే సర్వేలో పాల్గొనకుండా.. కులగణన శాస్త్రీయంగా జరగలేదని ఎలా చెబుతారని, రీ సర్వే చేయమని ఎందుకు అడుగుతున్నారని.. ఇదంతా కుట్ర చేసే ప్రయత్నమని కాంగ్రెస్ నేతలు అన్నారు. కావాలనే రాజకీయం చేస్తున్నారే తప్ప.. కులగణనలో ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు. 42 శాతం అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇచ్చినమాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని హరీష్ రావు డిమాండ్ చేశారు. మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ది ఒకే విధానంగా కనిపిస్తోందని.. గతం నుంచి ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. ఆ రెండు పార్టీలు కలిసే వెళుతున్నాయని.. బీసీల్లో ముస్లింలను చేర్చే ప్రయత్నం చేసి.. ఇక్కడ బీసీలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. దీనిపై తాము కూడా ఉద్యమిస్తామని చెబుతున్నారు. దీనిపై భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ఎక్కడైతే ప్రకటించిందో ఆదే ప్రాంతంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సభకు కేసీఆర్ కూడా హాజరవుతారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. అలాగే కులగణణ సర్వే అంశం, ప్రజలకు అందున్న పథకాల గురించి తదనుగుణంగా చేయబోయే పథకాలు తదితర అంశాలపై సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. అలాగే బీజేపీ కూడా ఉద్యమిస్తామని చెబుతోంది. పార్టీల పోటా పోటీ సభలతో రాష్ట్రంతో రాజకీయం వేడెక్కింది.

# జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా రాదు

**● ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా రాదని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు...18 మంది ఎమ్మెల్యేలు ఉంటే గానీ ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే వీలు లేదన్నారు. స్పీకర్ గా తనకు ఇష్టం వచ్చిన నిర్ణయం తీసుకోలేనన్నారు. అసెంబ్లీ, నియమాలు, నిబంధనలు జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి వారి నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలపై చర్చించాలని సూచించారు.

# మృతదేహానికి రెండు రోజులుగా చికిత్స చేస్తున్నట్లు వార్తలు

**● వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం ● విచారణకు ఆదేశం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సిద్దార్థ ఆసుపత్రిలో రెండు రోజుల పాటు మృతదేహానికి చికిత్స చేసినట్లు మీడియాలో కథనాలు రావడంతో మంత్రి స్పందించారు. ఆసుపత్రిలో తని ఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైద్యారోగ్య శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్

**● మహేష్ కుమార్ గౌడ్ విసుర్లు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీకి రాష్ట్రంలో 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ – బీజేపీ రెండు పార్టీలు దోస్తీ చేస్తున్నాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాంహౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. ఇవాళ(సోమవారం) గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్– బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు..మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ – కవిత – హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# కిరణ్ రాయల్‌పై ఫిర్యాదు చేసిన లక్ష్మి అరెస్ట్

**● తిరుపతిలో అదుపులోకి తీసుకున్న జైపూర్ పోలీసులు**



తిరుపతి: జనసేన నేత కిరణ్ రాయల్ తనను మోసం చేశాడని ఆరోపణలు చేసిన లక్ష్మి.. సోమవారం ఉదయం ఎస్పీకి ఫిర్యాదు చేశా రు. గ్రీవెన్స్‌లో కిరణ్ రాయల్ వ్యవహారంపై ఆమె ఫిర్యాదు చేశారు. తనకు న్యాయం చేయాలని, తనకు రావాల్సిన సొమ్ము ఇప్పించాలని ఎస్పీని కోరారు. అనంతరం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించి తన బాధలు చెప్పుకుంది. ఇంతలో అకస్మాత్తుగా రాజస్థాన్ నుంచి వచ్చిన పోలీసులు ప్రెస్ క్లబ్ సమీపంలో లక్ష్మిని అరెస్టు చేసి తీసుకెళ్లడం హాట్ టాపిక్ అవుతోంది. జైపూర్‌లో లక్ష్మీపై పలు చీటింగ్ కేసులున్నట్లు సమాచారం. పలు రాష్ట్రాల్లోనూ లక్ష్మిపై కేసులు నమోదు కాగా, పోలీసులు ఆమె కోసం అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. **లక్ష్మీ ఆరోపణలు ఇవే :** జనసేన నేత కిరణ్ రాయల్ తన నుంచి కోట్ల రూపాయాలు తీసుకుని మోసం చేశాడని లక్ష్మి ఎస్పీని కలిసి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. ‘కిరణ్ రాయల్ చేసిన అన్యాయానికి సంబంధించి పూర్తి ఆధారాలు అందిస్తాను. డబ్బులు ఉన్నంత వరకు నన్ను వాడుకున్నాడు. ఇప్పుడు నా పిల్లల భవిష్యత్ కోసం పోరాటం చేస్తా. కిలాడి లేడీ అంటూ అని కిరణ్ రాయల్ నాపై అసత్యప్రచారం చేస్తున్నాడు. అతడి మాటలు విని మోసపోయా. లక్ష రూపాయల చెక్ బౌన్స్ కేసు ఉంది. గొడవలు, ఆర్థిక సమస్యలతో నా కుటుంబం నన్ను దూరం పెట్టింది. నా బిడ్డకు సర్జరీకి డబ్బులడిగితే, నా నుంచి నుంచి ఖాళీ చెక్ తీసుకున్నాడు. నన్ను ఎంతో అవమానించాడు. తన వెనక పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ ఉన్నారంటూ నన్ను భయపెట్టాడు. ఏపీ ఎన్నికల తరువాత మొత్తం నగదు తిరిగి ఇచ్చేస్తా అంటే నమ్మి మోసపోయాను. అమ్మాయిలను మోసం చేయమని కిరణ్ రాయల్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారా? పార్టీకి దూరంగా ఉండాలని జనసేన ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది. 2013 నుంచి సంబంధాలు ఉన్నాయని 2015 తో ముగిశాయని అసత్య ప్రచారం చేశాడు. మానస అనే అమ్మాయిని మోసం చేశాడు. తరువాత వేరొక అమ్మాయితో చనువుగా ఉండి మోసం చేశాడు. ఆ అమ్మాయి జీవితం కదా అని, ఇబ్బంది పెట్టవద్దనుకుని ఇన్నాళ్లు బయట పెట్టలేదు. నాకు ఎవరూ మద్దతు లేరు. నాకు న్యాయం చేయాలని పవన్ కళ్యాణ్, చంద్రబాబు, జగన్ అందర్నీ కోరుతున్నాను. అలాంటి నీచుడ్ని వదిలొద్దు. నాకు డబ్బులు ఇస్తే లక్ష్మిని వదులుకుంటానని వేరొక మహిళతో కిరణ్ రాయల్ చెప్పాడు. ఆ మహిళ ఆడియో విడుదల చేస్తున్న. వాళ్లింట్లోనే ఆ అమ్మాయిని కొట్టాడు. ఇన్ని సాక్ష్యాలు చూసిన తర్వాత కొంత మంది అతడికి ఎందుకు సపోర్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదు. అతని అవసరం తీరిపోతే వదిలిపోతాడు. అతనికి సంబంధించి అన్ని ఆధారాలు నా వద్ద ఉన్నాయి. నాకు ఇవ్వాల్సి రూ.1.2 కోట్లు ఇప్పించండి. తనకు డబ్బులు ఇవ్వాల్సింది లేదని కిరణ్ రాయల్ కాణిపాకంకు వచ్చి ప్రమాణం చేస్తే.. నేను ఇప్పుడే వదులు కుంటా. చంపుతానని బెదిరిస్తే ఇన్ని రోజులు భయపడి మీడియా ముందుకు రాలేదు. కానీ అత్తగారి ఆస్తులమ్మి కిరణ్ రాయల్‌కు ఇచ్చి మోసపోయా. 25 సవర్ల బంగారం తీసుకున్నాడు. నాకు రూ.5 లక్షలు మాత్రమే ఇచ్చాడు. పదేళ్లుగా అతడికి సెల్ ఫోన్లు నేనే కొనిచ్చాను. అతడి ప్రతి పైసా నాదే. అప్పుల వాళ్ల నుంచి ఒత్తిడి పెరిగి ఆత్మహత్యాయత్నం చేశాను. జనసేన నేతలతో ఫోన్ చేయించి బెదిరిస్తున్నాడు. జనసేన నుంచి వీర మహిళలు ఓట్ ఫర్ కిరణ్ అని ప్రచారం చేయడం బాధాకరం. ఒంటరి మహిళకు న్యాయం చేయండి. 2023లో నాకు ఎందుకు చెక్స్ ఇచ్చాడు. అది బౌన్స్ అయి కష్టాలు పడ్డాను అని’ లక్ష్మీ చెప్పుకొచ్చారు.



# దేశమంతా కమలం గుభాళింపు

**ఎన్డిఏ కూటమి ఇప్పుడు 21 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో పాలన**

**ఢిల్లీతో సహా 15 రాష్ట్రాల్లో బిజెపి ఒంటరిగా ప్రభుత్వం**

**కేవలం రెండు సీట్ల నుంచి దేశ వ్యాప్త విస్తరణ**

**ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బిజెపి) భారీ విజయం దిశగా పయనిస్తోంది, దేశ రాజధానిలో అధికారం కోసం 27 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలికింది. ప్రస్తుతానికి, 70 సీట్లలో, బిజెపి 48 సీట్లలో ఆధిక్యంలో ఉండగా, ఆమ్ ఆద్మీ పార్టీ 22 సీట్లలో ఆధిక్యంలో ఉంది. బిజెపి ముఖంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ఎన్నికలు జరిగాయి. ఈ విజయంతో, బిజెపి నేతృత్వంలోని కూటమి ఇప్పుడు 21 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో పాలన సాగిస్తుంది. ఢిల్లీతో సహా 15 రాష్ట్రాల్లో బిజెపి ఒంటరిగా ప్రభుత్వం ఉంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

కమలం వెలిగిపోతోంది. కాషాయ దండు సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. ఒక్కో రాష్ట్రంలో పాగా వేస్తూ వెళ్తున్న పార్టీని ముందుం డి నడిపిస్తున్నారు ప్రధాని మోదీ. పదేళ్లలో ఎన్నో విజయాలు సాధించినా.. ఈరోజు దక్కిన విజయం బీజేపీకి వెరీ స్పెషల్. అయితే ఇప్పటివరకు ఎన్నిరాష్ట్రాల్లో బీజేపీ ఉంది? ఎన్డీఏ పాలిత రాష్ట్రాలేంటి? తెలియా లంటే ఈ స్టోరీ చదవాల్సిందే..

**అలుపెరుగని పోరాటం**

దేశంలో బీజేపీ హవా నడుస్తోంది. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి.. పదకొండేళ్లు గడుస్తున్నా.. బీజేపీ గ్రాఫ్ పైపైకి వెళ్తోంది తప్ప.. ఇప్పట్లో తగ్గేలా కనిపించడంలేదు. ప్రధాని మోదీ నేతృత్వం లో కమల వికాసం నడుస్తూనే ఉం ది. లేటెస్టుగా ఢిల్లీ కూడా తమ ఖాతాలో పడడంతో.. 15 రాష్ట్రాలకు పెరిగింది బీజేపీ అధికారం. NDA కాకుండా కేవలం బీజేపీ 15 రాష్ట్రాల్లో సత్తా చాటింది. ఎన్డీఏ కూడా కలుపుకుంటే.. 19 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది. కాగా.. ఢిల్లీలోని 70 స్థానాల్లో బీజేపీ 48, ఆప్ 22 స్థానాల్లో విజయం సాధించాయి.. కాంగ్రెస్ ఖాతా కూడా తెరువలేకపోయింది. అయితే.. ఢిల్లీలో విజయానికి ఎన్నోకారణాలున్నాయి. బీజేపీ ఆప్ ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేయడం వల్ల.. ఈ విజయం సాధ్యమైంది. అయితే బీజేపీ రాష్ట్రాల్లో ముఖ్యంగా.. రాజస్థాన్లోనూ అదేవిధంగా గెలిచింది. 2023లో బీజేపీ నుంచి భజన్లాల్ శర్మ సీఎం అయ్యారు. ఛత్తీస్గఢ్లో విష్ణుదేవ్ సాయ్ ఆధ్వర్యంలో 2023లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉత్తర్ ప్రదేశ్ సీఎంగా యోగి ఆదిత్యనాథ్ రెండు టర్మ్లుగా గెలుస్తూ వచ్చారు. రెండేళ్లలో ఆ రాష్ట్రంలో ఎన్నికలు రానున్నాయి. ఇక ఉత్తరాఖం డ్లో ధామి ప్రభుత్వం నిరాటం కంగా కొనసాగుతోంది. మహా రాష్ట్రలో గతేడాది దేవేంద్ర ఫడ్న వీస్ ప్రభుత్వం కొలువుదీరింది. పొత్తులోనే అయినా.. బీజేపీకి అత్యధిక సీట్లు వచ్చా యి. ఇక మధ్య ప్రదే శ్లో వరుసగా బీజేపీనే ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూ వచ్చింది. ప్రస్తుతం మోహన్ యాదవ్ సీఎంగా ఉన్నారు. హర్యానాలో గతేడాది అనూహ్యంగా బీజేపీ ఘనవిజయం సాధించింది. సీఎంగా సైనీ.. మరో నెలలో ఏడాది పూర్తిచేసుకుంటారు. గోవాలో బీజేపీ సీఎం ప్రమోద్ సావంత్ అప్రతిహతంగా ముందుకెళ్తున్నారు. ఇక గుజరాత్ సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మోదీ పగ్గాలు చేపట్టిన దగ్గర్నుంచి బీజేపీ ఓటమి ఎరుగలేదు. ప్రస్తుతం భూపేంద్రపటేల్ సీఎంగా ఉన్నారు. అస్సాంలో హిమాంత బిశ్వ శర్మ, అరుణాచల్ ప్రదేశ్లో పెమాఖండు, మణిపూర్లో బీరేన్ సింగ్, త్రిపురలో మానిక్ సాహా బీజేపీ సీఎంలుగా కొనసాగుతున్నారు.





**బిజెపి – మిత్ర పక్షాల ఎన్డీఏ సర్కార్లు**

ఇక బీజేపీ మిత్రపక్షాలైనా ఎన్డీఏ పార్టీలు కూడా పలు రాష్ట్రాల్లో పాలిస్తున్నాయి. వాటిలో ఏపీ కూడా ఒకటి%ొ% గతేడాది జరిగిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. సీఎంగా చంద్రబాబు మరో నాలుగు నెలల్లో ఏడాది పూర్తి చేసుకుంటారు. ఇక బీహార్లో నితీష్ కుమార్ కూడా ఎన్డీఏలో ముఖ్య మైన భాగ స్వామి. ఆయన జేడీయూ చీఫ్గా.. బిహార్ సీఎంగా రెండు దశాబ్దాలుగా పలుమార్లు గెలిచారు. నార్త్ఈస్ట్లో మిజోరం తప్ప అన్ని బీజేపీ, ఎన్డీఏ రాష్ట్రాలే. పుదుచ్చేరి కూడా ఎన్డీఏ ఖాతాలో ఉంది. అయితే దక్షిణ భారతంలోని ఐదు రాష్ట్రాలకు నాలుగు రాష్ట్రాల్లో NDA యేతర పార్టీలే పాలిస్తున్నాయి.

**దేశంలో బీజేపి ఒక్కటే**

%దేశంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలహీనపడినప్పటికీ నేటికీ దేశవ్యాప్తంగా దానికి బలమైన క్యాడర్, ఓటు బ్యాంక్ ఉ న్నాయి. అందుకే లోక్సభ ఎన్నికలలో అనూహ్యంగా 99 సీట్లు సొంతంగా గెలుచుకోగా, ఇండియా కూటమి 238 సీట్లు గెలుచుకుంది. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వ సమస్య, మూస రాజకీయ విధానాలు, మూస ఆలోచనావిధానాల కారణంగా ప్రతీ ఎన్నికలలో ఓడిపోతూనే ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోవడమే ఇందుకు తాజా ఉ దాహరణ. దేశంలో అన్నిటి కంటే ఘనమైన చరిత్ర కలిగిన జాతీయపార్టీ ఇప్పుడు ఏ ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేయలేని దుస్థితికి దిగజారింది.

కాంగ్రెస్ బలహీనతలే బీజేపికి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని కూడా చెప్పవచ్చు. అయితే దేశంలో రాజకీయాలు మారాయి. ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం పెరిగింది. బీజేపి వంటి శక్తివంతమైన పార్టీ కూడా ప్రాంతీయ పార్టీలని కలుపుకొని ఎన్డీఏ కూటమిని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతోంది. కనుక కాంగ్రెస్ పార్టీ కూడా ఇండియా కూటమితో ముందుకు సాగడాన్ని ఎవరూ తప్పు పట్టలేరు. కానీ కూటమికి కాంగ్రెస్ బలమైన నాయకత్వం ఇవ్వలేకపోగా భాగస్వామ్య పార్టీలపై కర్ర పెత్తనం చేయాలను కోవడం, అన్నిటినీ కలుపుకుపోలేక పోవడం వలన ఇండియా కూటమి ఆశించిన ఫలితాలు సాధించలేకపోతోంది. ఎన్డీఏ ధాటిని తట్టుకొని ఎదురునిలువ లేకపోతోంది.





ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ వైఫల్యం మాత్రమే కాదు ఇండియా కూటమి వైఫల్యంగా భావించవచ్చు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ "మీరు ఇలాగే కీచులాడుకుంటూ కాలక్షేపం చేయండి.. బీజేపిని గెలిపిస్తూ ఉండండి," అని కాంగ్రెస్, ఆమాద్మీ పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. ఈ ఎన్నికలలో ఆ రెండు పార్టీలు పొత్తులు పెట్టుకొని పనిచేయాలని ఒమర్ అబ్దుల్లాతో సహా పలువురు చెప్పినా పట్టించుకోలేదు. కనుక రెండు పార్టీలు ఓడిపోయి బీజేపికి ఢిల్లీ పీఠం అప్పగించే శాయని అర్ధమవుతోంది. ఎన్డీఏ, ఇండియా కూటములకు ప్రత్యామ్నాయంగా బిఆర్ఎస్, ఆమాద్మీ, వైసీపీ, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలన్నీ కలిసి భవిష్యత్లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయని కేసీఆర్ అనుకున్నారు. కనుకనే ఆమాద్మీ పార్టీ భారీ మెజార్టీతో గెలవాలని కోరుకున్నారు. కానీ ఆమాద్మీ ఓటమితో కేసీఆర్ ఆశలు కూడా ఆవిరై పోయాయి. కనుక దేశంలో బీజేపిని ఢీకొని నిలువరించగల ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి లేనట్లే. కనుక బీజేపి కాషాయ సామ్రాజ్య విస్తరణకి సహకరించేవారు మాత్రమే మిగులుతారు.. మిగిలినవారు దాని ధాటికి కొట్టుకుపోక తప్పదేమో?

**– విద్య వెంకట్, 9391618181**

**బిజెపి-ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల జాబితా**

1. ఉత్తరప్రదేశ్ (బిజెపి)
2. మహారాష్ట్ర (బిజెపి)
3. మధ్యప్రదేశ్ (బిజెపి)
4. గుజరాత్ (బిజెపి)
5. రాజస్థాన్ (బిజెపి)
6. ఒడిశా (బిజెపి)
7. అస్సాం (బిజెపి)
8. ఛత్తీస్గఢ్ (బిజెపి)
9. హర్యానా (బిజెపి)
10. ఢిల్లీ (బిజెపి)
11. ఉత్తరాఖండ్ (బిజెపి)
12. త్రిపుర (బిజెపి)
13. గోవా (బిజెపి)
14. అరుణాచల్ ప్రదేశ్ (బిజెపి)
15. మణిపూర్ (బిజెపి)

**బిజెపి - మిత్ర పక్షాల ఎన్డీఏ సర్కార్లు**

16. ఆంధ్రప్రదేశ్ (టిడిపి)
17. బీహార్ (జెడియు)
18. మేఘాలయ (ఎన్పిపి)
19. నాగాలాండ్ (ఎన్డిపిపి)
20. సిక్కిం (ఎస్కెఎం)
21. పుదుచ్చేరి (ఎఐఎన్ఆర్సి)



## ప్రధాని మోడీ వరుసగా మూడవసారి

2024లో, ప్రధాని మోడీ వరుసగా మూడవసారి చారిత్రాత్మకంగా ఎన్నికయ్యారు, ఆయనను భారతదేశంలో ఎక్కువ కాలం పనిచేసిన నాయకులలో ఒకరిగా చేశారు. ఆయన నాయకత్వంలో, బిజెపి గత సంవత్సరం ఎనిమిది రాష్ట్రాలలో ఎన్నికలలో పోటీ చేసింది – ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశా, జమ్మూ – కాశ్మీర్, హర్యానా, మహారాష్ట్ర మరియు జార ండ్.ఫలితాలు మిశ్రమ బ్యాగ్గా ఉ న్నప్పటికీ ఇప్పటికీ బిజెపికి అనుకూలంగా ఉన్నాయి. పార్టీ మరియు దాని మిత్రదేశాలు ఐదు రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి – ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, హర్యానా మరియు మహా రాష్ట్ర. సిక్కింలో, SKM తో BJP పొత్తు ఎన్నికలకు ముందే తెగిపోయింది, అయినప్పటికీ రెండూ కేంద్ర స్థాయి–ఎలో పొత్తులో కొనసాగుతున్నాయి.



## ప్రపంచ రికార్డు సృష్టించిన సౌతాఫ్రికా బ్యాటర్

ఇంటర్నెట్ డెస్క్: ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట పాకిస్థాన్ వేదికగా న్యూజిలాండ్, సౌతాఫ్రికా, పాక్ మధ్య ముక్కోణపు సిరీస్ (వన్డే ఫార్మాట్) జరుగుతోంది. ఈ సిరీస్లో భాగంగా సోమవారం లాహోర్లోని గడాఫీ స్టేడియం వేదికగా న్యూజిలాండ్, సౌతాఫ్రికా మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్లో సౌతాఫ్రికా బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్కే అరంగేట్రం చేశాడు. 26 ఏళ్ల బ్రీట్జ్కే తొలి మ్యాచ్లోనే అద్భుతమైన ఆటతీరుతో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. 148 బంతులు ఎదుర్కొని 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 150 పరుగులు చేశాడు. దీంతో వన్డేల్లో అరంగేట్రంలోనే 150 రన్స్ చేసిన తొలి ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతకుముందు వన్డేల్లో అరంగేట్రంలో అత్యధిక స్కోరు చేసిన రికార్డు డెస్మండ్ హేన్స్ (148 పరుగులు, 1978లో ఆస్ట్రేలియాపై ) పేరిట ఉండేది. ఇక, న్యూజిలాండ్తో మ్యాచ్ విషయానికొస్తే.. మాథ్యూ బ్రీట్జ్కే దంచికొట్టడంతో సౌతాఫ్రికా 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. వియాన్ ముల్డర్ (64), జాసన్ స్మిత్ (41) కూడా రాణించారు. ఐపీఎల్ 2025 సీజన్లో బ్రీట్జ్కే లఖ్నవూ సూపర్ జెయింట్స్ తరఫున ఆడనున్నాడు. అతడిని ఎల్ఎస్జీ రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది.

**వన్డేల్లో అరంగేట్రంలోనే అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లు**

మాథ్యూ బ్రీట్జ్కే (సౌతాఫ్రికా)- 150: న్యూజిలాండ్పై 2025
డెస్మండ్ హేన్స్ (వెస్టిండీస్)-148: ఆస్ట్రేలియాపై 1978
రెహ్మనుల్లా గుర్బాజ్ (అఫ్గానిస్థాన్)-127: ఐర్లాండ్పై 2021
మార్క్ చాప్మన్ (హంకాంగ్)-124ి: యూఏఈపై 2015
కోలిన్ ఇంగ్రామ్ (సౌతాఫ్రికా)-124: జింబాబ్వేపై 2010



## సచిన్ టెండూల్కర్ కు షాకిచ్చిన రోహిత్ శర్మ



ఇంగ్లాండ్ తో జరిగిన రెండో వన్డేలో రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీతో (119 పరుగులు) అదరగొట్టాడు. ఈ ఇన్నింగ్స్ తో ఫామ్ లోకి రావడమే కాకుండా, కటక్లో భారత్ కు సూపర్ విక్టరీ అందించాడు. అలాగే ద్రవిడ్, సచిన్ టెండూల్కర్ రికార్డులను కూడా బ్రేక్ చేశాడు. ఈ సెంచరీతో అతను వన్డేల్లో అత్యధిక పరుగులు చేసినవారిలో టాప్ 10లోకి ప్రవేశించాడు. కటక్లో రోహిత్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. హిట్మ్యాన్ ఇటీవల పరుగులు చేయడానికి పడుతున్న ఇబ్బందిని తొలగించుకుని 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్లతో సెంచరీ (119 పరుగులు) కొట్టాడు. ఈ సమయంలో అతని అతని స్ట్రైక్ రేట్ 132.22గా ఉంది.

**వన్డేల్లో అత్యధిక పరుగులు-టాప్ 10లోకి దూసుకొచ్చిన రోహిత్ శర్మ :**

267 వన్డేల్లో, రోహిత్ 49.26 సగటుతో, 92.70 స్ట్రైక్ రేట్ తో 10,987 పరుగులు చేశాడు. అతనికి 32 సెంచరీలు, 57 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యధిక స్కోరు 264 పరుగులు. అతను వన్డేల్లో 10వ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ఉన్నాడు. ఈ విషయంలో ద్రవిడ్ ను దాటేశాడు. ద్రవిడ్ 344 మ్యాచ్లలో 39.16 సగటుతో 10,889 పరుగులు చేశాడు. అతనికి 12 సెంచరీలు, 83 అర్ధ సెంచరీలు ఉన్నాయి.అంతర్జాతీయ క్రికెట్లో ఓపెనర్గా భారత్ తరపున రెండో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ను రోహిత్ అధిగమించాడు. 343 మ్యాచ్లలో, అతను 45.43 సగటుతో 15,404 పరుగులు చేశాడు. అతనికి 44 సెంచరీలు, 79 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యధిక స్కోరు 264 పరుగులు.

**భారత ఓపెనర్ గా అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ ఎవరు?**

సచిన్ టెండూల్కర్ 346 మ్యాచ్లలో 48.07 సగటుతో 15,335 పరుగులు చేశాడు. అతనికి 45 సెంచరీలు, 75 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యధిక స్కోరు 200ి పరుగులు. ఓపెనర్గా భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు భారత ధాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్. అతను 321 మ్యాచ్లలో 41.90 సగటుతో 15,758 పరుగులు చేశాడు. అతనికి 36 సెంచరీలు, 65 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యధిక స్కోరు 319 పరుగులు.

**వివ్ రిచర్డ్స్ రికార్డును సమం చేసిన రోహిత్ శర్మ**

కటక్లో జరిగిన మ్యాచ్ లో నాలుగు వికెట్ల విజయం రోహిత్ కెప్టెన్గా 36వ వన్డే విజయం దక్కించుకున్నాడు రోహిత్. వన్డేల్లో కెప్టెన్గా అత్యధిక విజయాలు సాధించిన వారిలో అతను ఇప్పుడు వివ్ రిచర్డ్స్తో మూడో స్థానంలో ఉన్నాడు. క్లైవ్ లాయిడ్, రికీ పాంటింగ్, విరాట్ కోహ్లీలు 39 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నారు.
పురుషుల వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన షాహిద్ అఫ్రిది రికార్డును బద్దలు కొట్టడానికి రోహిత్ దగ్గరయ్యాడు. రోహిత్ తన 119 పరుగుల ఇన్నింగ్స్లో ఏడు సిక్సర్లు బాదాడు. దీంతో క్రిస్ గేల్ (331) రికార్డును అధిగమించాడు. రోహిత్ 338 సిక్సర్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అఫ్రిది 351 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.



**జడేజా అదరగొట్టాడు**

ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. జో రూట్ (72 బంతుల్లో 69 పరుగులు), బెన్ డకెట్ (56 బంతుల్లో 65 పరుగులు) అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడారు. లియామ్ లివింగ్స్టోన్ (32 బంతుల్లో 41 పరుగులు), జోస్ బట్లర్ (35 బంతుల్లో 34 పరుగులు) కూడా రాణించారు. ఇంగ్లాండ్ 304 పరుగులు చేసింది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా అదరగొట్టాడు. జడేజా మూడు వికెట్లు తీసుకున్నాడు.



**రోహిత్, గిల్ దుమ్ములేపారు**

రోహిత్ శర్మ (90 బంతుల్లో 119 పరుగులు), శుభ్మన్ గిల్ (52 బంతుల్లో 60 పరుగులు) 136 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. శ్రేయాస్ అయ్యర్ (47 బంతుల్లో 44 పరుగులు), అక్షర్ పటేల్ (43 బంతుల్లో 41 పరుగులు) కీలక ఇన్నింగ్స్ ఆడారు. దీంతో ఇంగ్లాండ్ పై భారత్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. ఇంగ్లాండ్ బౌలర్లలో జేమీ ఓవర్టన్ రెండు వికెట్లు తీసుకున్నాడు

## ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025 ప్రారంభం

**తొలి మ్యాచ్ లో ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాల జట్టుపై కేరళ టీం విజయం**

**ఉత్కంఠంగా సాగిన రెండో మ్యాచ్ లో కర్ణాటక జట్టుపై గెలిచిన తమిళనాడు టీం**

**(ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి)**

మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రతిష్టాత్మక ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025 ఘనంగా ప్రారంభమైంది. తొలిరోజు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వర్సెస్ కేరళ, తమిళనాడు వర్సెస్ కర్ణాటక మధ్య రెండు మ్యాచ్ లు ఆద్యంతం ఆసక్తిగా జరిగాయి. ఐపీఎల్ తరహాలో క్రీడాకారులు తమ ప్రతిభాపాటవాలను మైదానంలో ప్రదర్శించారు. క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పోటీల్లో పాల్గొనేందుకు రెండు ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు, దాదాపు 80 మంది క్రీడాకారులు మంగళగిరి స్టేడియానికి చేరుకున్నారు. సోమవారం ఉదయం 9 గం.లకు ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు జెండా ఊపి టోర్నమెంట్ ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు, విజయవాడ ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ భాస్కర్ కల్లూరి మాట్లాడుతూ నిరంతరం తమ పనిలో నిమగ్నమై ఉంటున్న ఉద్యోగులు ఈ క్రికెట్ పోటీలు ఆటవిడుపుగా ఉంటాయని తెలిపారు.. మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రతిష్టాత్మక ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో తొలిసారి నిర్వహిస్తోన్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ ఇది అని అన్నారు. క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనవలసిందిగా కోరారు. మంగళగిరి స్టేడియం క్రీడలకు అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. ఈ స్టేడియంకు వచ్చే అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు చేపడితే మరింత సౌకర్యవంతంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం తొలిసారి రాష్ట్రంలో ఈ మ్యాచ్ లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మ్యాచ్ ల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు రంజీ, ఐపీఎల్ వంటి టోర్నీల్లో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు.
టోర్నమెంట్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ టీమ్ ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. కర్ణాటకపై తమిళనాడు జట్టు 3 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత టాస్ గెలిచిన కేరళ టీం మొదట బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ చేపట్టిన ఆంధ్రప్రదేశ్- తెలంగాణ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది.. ఆంధ్ర, తెలంగాణ జట్టుకు చెందిన రవితేజ 40, యష్ కొటారి 26 పరుగులు చేశారు. కేరళ జట్టుకు చెందిన బౌలర్ అంకిత్ మిశ్రా నాలుగు ఓవర్లలో 17 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశారు. కార్తికేయ 11 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశారు. అనంతరం 97 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కి దిగిన కేరళ జట్టు కేవలం 18.3 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 100 పరుగులతో లక్ష్యం పూర్తి చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జట్టుపై ఘన విజయం సాధించింది..కేరళ జట్టులో మహమ్మద్ షన్ను 49 బంతులలో 43 పరుగులు చేశారు. శాలీ శ్యామ్సన్ 25 పరుగులు చేశారు. బౌలింగ్ విభాగంలో ఆంధ్రా, తెలంగాణకు జట్టుకు చెందిన రవితేజ 1 వికెట్ తీసి 9 పరుగులు సమర్పించుకున్నారు. సన్నీ 1 వికెట్ తీసి 15 పరుగులు ఇచ్చారు.
టోర్నమెంట్ లో భాగంగా రెండో మ్యాచ్ తమిళనాడు, కర్ణాటకల మధ్య ఆద్యంతం ఉత్కంఠంగా సాగగా చివరికి కర్ణాటకపై తమిళనాడు జట్టు 3 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత తమిళనాడు జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా మొదట బ్యాటింగ్ ప్రారంభించిన కర్ణాటక జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 4 వికెట్ల కోల్పోయి 169 పరుగులు చేసింది. కర్ణాటక జట్టు బ్యాట్స్ మెన్ లు హెచ్. అర్జున్ 47 పరుగులతో అజేయంగా నిలవగా శరత్ బీఆర్ 23 బంతుల్లో ఆరు ఫోర్లు, ఒక సిక్స్ తో 40 పరుగులు చేశారు. కర్ణాటక జట్టు కెప్టెన్ జె సుచిత్ 16 బంతుల్లో రెండు సిక్స్ లు, రెండు ఫోర్లతో 31 పరుగులు తీసి నాటౌట్ గా నిలిచారు. తమిళనాడు జట్టు బౌలర్లు విఘ్నేష్, అశ్విన్ బాలాజీ, పాండియా రాజ్ ఒక్కో వికెట్ తీశారు. తమిళనాడు రాష్ట్ర జట్టు 170 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించి చివరి ఓవర్ చివరి బంతి వరకు ఉత్కంఠంగా సాగిన పోరులో గెలిచింది. చివరి ఓవర్ లో ఆరు బంతులకు 8 పరుగులు తీయాల్సి ఉండగా ఐదు బంతుల్లో ఏడు పరుగులు తీసి మ్యాచ్ ను టై చేశారు. చివరి బాల్ ను బాట్స్ మెన్ ఎంతో చాకచక్యంగా బైస్ రన్ తీయటంతో మ్యాచ్ ను గెలుపొందారు. తమిళనాడు జట్టులో వేదాంత్ భరద్వాజ్ 57 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్ లతో 83 పరుగులు చేసి మ్యాచ్ ను విజయతీరాలకు చేర్చాడు. విఘ్నేష్ 27 పరుగులు చేసి మ్యాచ్ కు వెన్నుదన్నుగా నిలిచారు. కర్ణాటక బౌలర్స్ దర్శన్ 2 వికెట్లు తీసి 13 పరుగులు ఇవ్వగా, జై 2వికెట్లు పడగొట్టి 31 రన్స్ ఇచ్చారు.
మంగళవారం ఉదయం 9 గం.లకు ఆంధ్ర - తెలంగాణ జట్టు, తమిళనాడు జట్ల మధ్య, అనంతరం మధ్యాహ్నం 1 గం.ల నుండి కేరళ, కర్ణాటక రాష్ట్రాల మధ్య మ్యాచ్ లు జరగనున్నాయి. కార్యక్రమం ప్రారంభమైన అనంతరం ఆంధ్రప్రదేశ్ తరపున జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నీలం మణి శ్రావణిని నిర్వాహకులు అభినందించి బహుమతి అందజేశారు. గతంలో కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ సర్టిఫికేట్ పొందడమే గాక ఆక్లాండ్ లో జరిగిన 84 ప్లస్ కేజీల ఈక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ క్లాస్ సబ్ జూనియర్ కోటాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రావణి జాతీయ, అంతర్జాతీయ ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రభుత్వాలు, ప్రఖ్యాత వ్యక్తులు, సంస్థలు నుండి బహుమానాలు, ప్రశంసలు అందుకున్నారు.







## ఛాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడతాడా?

ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ఇంకా 9 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. అయితే, ఈ టోర్నమెంట్లో టీం ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడతాడా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. నిజానికి, ఈ ఐసిసి టోర్నమెంట్ కోసం జనవరి 18న బిసిసిఐ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఆ జట్టులో బుమ్రాకు కూడా స్థానం లభించింది. అయితే, ఆస్ట్రేలియా పర్యటనలో చివరి మ్యాచ్లో గాయపడిన జస్ప్రీత్ బుమ్రా రికవరీపై ఇంకా ఎటువంటి సమాచారం లేదు. కానీ ఇప్పుడు బుమ్రా విషయంపై బీసీసీఐ 24 గంటల్లోపు తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. జస్ప్రీత్ బుమ్రా ఫిట్నెస్పై అనిశ్చితి కారణంగా ఫిబ్రవరి 11న ఛాంపియన్స్ ట్రోఫీలో అతని భాగస్వామ్యంపై బీసీసీఐ తుది నిర్ణయం తీసుకుంటుందని వార్తలు వచ్చాయి. ఎందుకంటే అన్ని బోర్డులు తమ తుది జట్టు జాబితాలను ఐసిసికి సమర్పించడానికి ఫిబ్రవరి 11 చివరి తేదీ. అందువల్ల, అప్పటికి బుమ్రా ఫిట్నెస్ గురించి బీసీసీఐ ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తుంది. నిజానికి, బుమ్రా ఇటీవల బెంగళూరులోని %దీజజ×% సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో బ్యాక్ స్కాన్ చేయించుకున్నాడు. అందువల్ల, %దీజజ×% వైద్య సిబ్బంది త్వరలో బుమ్రా ఫిట్నెస్ నివేదికను సెలెక్టర్లకు సమర్పిస్తారు. ఆ తర్వాత, ఛాంపియన్స్ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా పాల్గొనడంపై నిర్ణయం తీసుకోనున్నారు.
ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లాండ్తో వన్డే సిరీస్కు భారత జట్టును ప్రకటించినప్పుడు బుమ్రా గాయం గురించి మాట్లాడిన బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, "బుమ్రాకు ఐదు వారాల విశ్రాంతి ఇచ్చారు" అని అన్నారు. అందువల్ల, ఇంగ్లాండ్తో జరిగే మొదటి రెండు వన్డేలకు బుమ్రా అందుబాటులో ఉండనని అతను చెప్పాడు. అయితే ఆ తర్వాత బిసిసిఐ బుమ్రా పేరును జాబితా నుండి తొలగించింది. అప్పటి నుంచి బుమ్రా సమయానికి ఫిట్ అవుతాడా లేదా అనే టెన్షన్ అభిమానుల్లో పెరిగింది. ..

**దుబాయ్ విమానం ఎక్కుతాడా?**

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్లతో పాటు గ్రూప్ %ూా%లో ఉంది. టీం ఇండియా తన అన్ని మ్యాచ్లను దుబాయ్లో ఆడుతుంది. రోహిత్ జట్టు ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్తో తొలి మ్యాచ్ ఆడనుంది, ఆ తర్వాత ఫిబ్రవరి 23న పాకిస్థాన్తో తలపడనుంది. ఆ తర్వాత వారు చివరి గ్రూప్ మ్యాచ్లో న్యూజిలాండ్తో తలపడతారు.






## చరిత్ర సృష్టించిన కేన్ 'మామ'

న్యూజిలాండ్ వెటరన్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ వన్డే క్రికెట్లో భారీ రికార్డు సొంతం చేసుకున్నాడు. ట్రై సిరీస్లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో ఐదున్నరేళ్ల తరువాత సెంచరీ చేసిన ఈ కివీస్ మాజీ కెప్టెన్.. భారత బ్యాటర్లు విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీలను వెనక్కి నెట్టాడు.
ఈ మ్యాచ్లో 113 బంతుల్లో 133 పరుగులు చేసిన విలియమ్సన్.. వన్డే క్రికెట్లో 7000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. న్యూజిలాండ్ తరఫున వన్డేల్లో అత్యంత వేగంగా 7000 పరుగులు చేసిన తొలి బ్యాటర్. ఓవరాల్గా రెండవ బ్యాటర్. ప్రోటీస్తో మ్యాచ్కి ముందు 158 ఇన్నింగ్స్లో 6868 పరుగులు చేయగా.. 7000 మైలురాయిని చేరుకోవడానికి 132 పరుగులు అవసరం. అటువంటిది కేన్ 'మామ' ఒక పరుగు ఎక్కువ కొట్టి 7వేల మార్క్ దాటాడు.

**వన్డేల్లో అత్యంత వేగంగా 7000 పరుగులు**

1. హషీమ్ ఆమ్లా: 150 ఇన్నింగ్స్
2. కేన్ విలియమ్సన్: 159 ఇన్నింగ్స్
3. విరాట్ కోహ్లీ: 161 ఇన్నింగ్స్
4. ఏబీ డివిలియర్స్: 166 ఇన్నింగ్స్
5. సౌరవ్ గంగూలీ: 174 ఇన్నింగ్స్

ఇక ట్రై సిరీస్ విషయానికొస్తే.. రెండు విజయాలతో కివీస్ జట్టు ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోగా.. ఇప్పుడు పాకిస్తాన్- దక్షిణాఫ్రికా అమీ తుమీ తేల్చుకోనున్నాయి. బుధవారం(ఫిబ్రవరి 12) ఈ ఇరు జట్లు తలపడనున్నాయి. ఆ మ్యాచ్లో గెలిచిన జట్టు ఫైనల్కు అర్హత సాధిస్తుంది.

suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

విజయవాడ
మంగళవారం
11 ఫిబ్రవరి 2025



## 'ఇట్స్ కాంప్లికేటెడ్' నా కెరీర్ లో స్పెషల్

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ రొమాంటిక్ కామెడీ మూవీ కృష్ణ అండ్ హిస్ లీల. 2020లో కరోనా మహమ్మారి సమయంలో ఓటీటీలో నేరుగా విడుదలైన ఈ సినిమా ఇన్స్టంట్ హిట్ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం లవ్ స్టోరీ పై ఒక రిఫ్రెషింగ్ టేక్. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. రానా దగ్గుబాటి ఈ పాపులర్ చిత్రాన్ని ప్రేమికుల రోజున థియేటర్లలో విడుదల చేయనున్నారు. డిజిటల్ లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఫిబ్రవరి 14న కొత్త ట్విస్ట్‌తో థియేటర్లలోకి వస్తుంది. ఈ సినిమా టైటిల్‌ను 'ఇట్స్ కాంప్లికేటెడ్'గా మార్చారు. ఈ కొత్త టైటిల్ మరింత ఆసక్తిని జోడించడమే కాకుండా, సినిమా



కంటెంట్ కి పర్ఫెక్ట్ గా యాప్ట్ అయ్యింది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్ మెంట్ వీడియో వైరల్ అయ్యింది. తాజాగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ..'ఇట్స్ కాంప్లికేటెడ్' సినిమా నాకు చాలా స్పెషల్. పాండమిక్ కారణంగా థియేటర్స్ లో రిలీజ్ కాలేదు. ఈ సినిమాని థియేటర్స్ లో చూస్తే ఎలాంటి రెస్పాన్స్ వచ్చేదో అనే ఆసక్తి వుండేది. ఈ మూవీ జర్నీలో నటుడిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నా. రవితో కొలాబరేషన్ ఎప్పుడూ కొత్తగా వుంటుంది. థియేటర్లలో విడుదల చేయలేకపోయమన్న బాధ నాకు, రవికాంత్‌కు ఎప్పుడూ ఉండేది. ఈ మూవీ రీ రిలీజ్ కోరుతూ అభిమానులు కొందరు రవికాంత్‌కు సోషల్ మీడియాలో మెసేజ్ చేసేవారు. వాటిని చూశాక.. నాకూ ఈ సినిమాని థియేటర్స్ కి తీసుకొస్తే బాగుంటుందనిపించింది. రానాకు చెబితే తక్కువ సమయంలోనే రిలీజ్ ప్లాన్ చేశారు. థియేటర్స్ లో ఆడియన్స్ రియాక్షన్ ఎలా వుంటుందో చుడాలనే ఎక్సయిట్మెంట్ వుంది. అప్పటి కంటే ఇప్పుడు ఈ సినిమా ఇంకా రిలవెంట్ అనిపిస్తోంది' అన్నారు.

## విశ్వక్‌సేన్ ఇండస్ట్రీలో జెండా పాతాలి



మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లేటెస్ట్‌గా విడుదలైన ట్రైలర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ మెగా మాస్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇలాంటి ఈవెంట్స్ కి రావడం వల్ల ఇక్కడున్న ఎనర్జీ నాకు ఎంతో ఉత్సాహం ఇస్తుంది. ఇంత ఎనర్జీ ఇచ్చిన అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. విశ్వక్ సేన్ ఫంక్షన్ కి వెళ్తున్నావా? అని అడిగారు. ఏం ఎందుకు వెళ్ళకూడదు? అతను మన మనిషి కాదు.. బాలకృష్ణ.. అప్పుడప్పుడు తారక్ అంటాడు. అంటే మనుషులంటే వేరే వాళ్ళ మీద అభిమానం ప్రేమ ఉండకూడదా? మా ఇంట్లోనే మా అబ్బాయికి సూర్య అంటే చాలా ఇష్టం. అంత మాత్రాన వాడి ఫంక్షన్ కి నేను వెళ్ళకూడదా? విశ్వక్‌కి ఈ ప్రశ్న అడగడం నేను చూశాను. దానికి విశ్వక్ చాలా చక్కని సమాధానం చెప్పాడు. మా ఇంటికి కాంపౌండ్ ఉంటుంది కానీ సినిమా ఇండస్ట్రీకి కాంపౌండ్ లేదు అన్నాడు. నిజంగా తనని అభినందిస్తున్నాను. అభిమానులు వాల్ పోస్టర్లు చింపుకోవడం నేను చూశాను. నెల్లూరు లో మా కజిన్స్ ఒకరు రామరావుని, ఒకరు ఏఎన్ఆర్ అభిమానించి ఒకరిని ఒకరు కొట్టుకునేవారు. హీరోలు బాగానే వుంటారు. అభిమానులు కొట్టుకుంటున్నారనే ఆలోచన ఆ రోజు నుంచే నాకు మొదలైయింది. నేను ఫిల్మ్ యాక్టర్ అయిన తర్వాత హీరోల మధ్య సఖ్యత సహ్రుద్భావ వాతావరణం ఏర్పాటు చేయాలని బలంగా కోరుకున్నాను. మద్రాస్ లో హనీ హౌస్ లో అందరం కలిసి పార్టీలు చేసుకునే వాళ్ళం. బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున మేమంతా కలసికట్టుగా వుంటాం. బాలయ్య 50 ఇయర్స్ వేడుకకు నేను వెళ్లాను. మా మధ్య ఎలాంటి అరమరికలు లేవు. అందరం కలివిడిగా వుండాలి. పుష్ప 2 పెద్ద హిట్ అయ్యింది. దానికి నేను గర్విస్తాను. ఇండస్ట్రీలో ఒక సినిమా ఆడింది అంటే అందరం ఆనందం పడాలి. ఆ ఆనందం ఇవ్వడానికి ఈ వేడుకకు వచ్చాను. ఇండస్ట్రీ ఒకటే కాంపౌండ్. ఈ సినిమా ట్రైలర్ చూసిన తర్వాత ఎక్కడో అనగారిపోయిన కోరిక గబుక్కున పెళ్ళుబికింది. లైలా గెటప్‌లో విశ్వక్ కసక్ లా అనిపిస్తున్నాడు(నవ్వుతూ). అంతగ్లామర్‌గా వున్నాడు. నేను, నరేష్, రాజేంద్ర ప్రసాద్ లేడి గెటప్స్ వేశాం. ఆ సినిమాలన్నీ హిట్ అయ్యాయి. లైలా కూడా హిట్ గ్యారెంటీ. తప్పకుండ ఈ సినిమాకి ఆడియన్స్ వెళ్తారు. ఎంజాయ్ చేస్తారు. విశ్వక్ మాస్ క్లాస్ ఇటు అమ్మాయిగా అద్భుతంగా చేశాడు. దర్శకుడు రామ్ చాలా ఎంటర్ టైన్మెంట్ తో తీశాడు. ఈ సినిమా బ్లాక్ బస్టర్. విశ్వక్ చాలా ప్రతిభావంతుడు. తన ఇండస్ట్రీలో జెండా పాతాలి. ఇప్పటికే ప్రూవ్ చేసుకున్నాడు. ఈ సినిమాతో మగవాళ్ళ గుండెల్లో స్థానం సంపాదించుకుంటాడు. అభిమన్యు సింగ్, పృధ్వీ, ఆకాంక్ష, కామక్షి అందరూ చక్కగా పెర్ఫార్ చేశారు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. సాహు నిర్మాతగా ఇప్పుడే బ్లాక్ బస్టర్ ఇచ్చిన అనిల్ రావిపూడి దర్శకత్వంలో నేను ఒక సినిమా చేయబోతున్నాను. సినిమా సమ్మర్ లో ప్రారంభం కాబోతోంది అన్నారు.

## 'డాక్టర్ భ్రమరం' క్యారెక్టర్ లో వెన్నెల కిషోర్



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి వెన్నెల కిషోర్ నటించిన డాక్టర్ భ్రమరం క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. డాక్టర్ భ్రమరం పాత్రలో వెన్నెల కిషోర్ నవ్వులు పూయించనున్నారు. గర్భగుడి వెల్ నెస్ సెంటర్ నిర్వహించే డాక్టర్ భ్రమరం తన దగ్గరకు సంతాన లేమి సమస్యలతో వచ్చే వారిని ఆయుర్వేద వైద్యాన్ని మోడరన్ మందులతో కలిపి ఎలా ట్రీట్ చేశారు అనేది హిలేరియస్ గా ఉండబోతోంది. డాక్టర్ భ్రమరం పాత్రలో వెన్నెల కిషోర్ చెప్పే డైలాగ్స్, కామెడీ టైమింగ్ ప్రేక్షకుల్ని థియేటర్స్ లో నవ్వుల్లో ముంచెత్తనుంది.

## ఫిబ్రవరి 28న 'గార్డ్' సపోర్ట్ చేయాలి



విరాజ్ రెడ్డి చీలం హీరోగా జగ పెద్ది దర్శకత్వంలో అను ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అనసూయ రెడ్డి నిర్మించిన చిత్రం 'గార్డ్'. రివేంజ్ ఫర్ లవ్ అనేది ఉప శీర్షిక. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 28న రిలీజ్ చేయబోతోన్నారు. సినిమా మొత్తాన్ని ఆస్ట్రేలియాలో షూట్ చేయడం విశేషం. హారర్, థ్రిలర్, లవ్ ఎలిమెంట్స్‌తో రాబోతోన్న ఈ చిత్రంలో మిమీ లియోనార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. విరాజ్ రెడ్డి చీలం మాట్లాడుతూ.. 'గార్డ్ మూవీ కోసం ఇలా మొదటి సారిగా మీడియా ముందుకు వచ్చాను. గార్డ్ కోసం చాలా కష్టపడ్డాం. మీడియా సపోర్ట్ ఉంటేనే ఇండస్ట్రీలో ఏదైనా సాధించగలం. మా టీంను మీడియా సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నాను. మా టీజర్ నచ్చితే మాకు సపోర్ట్ చేయండి. మా డైరెక్టర్, టీం ఆస్ట్రేలియాలో ఉంది. రాజేష్ ఎడిటింగ్ చాలా బాగుంటుంది. అవుట్ పుట్ బాగా ఇచ్చాడు. సౌండ్ డిజైనింగ్, మిక్సింగ్ చేసిన బీనా లేడీ బాస్ టైపులో ఉంటారు. పార్థ పోస్టర్లను చక్కడా డిజైన్ చేశారు. సందీప్ ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కష్టపడ్డారు. ప్రణయ్ మా సినిమాకు మంచి మ్యూజిక్ ఇచ్చారు. మంచి లవ్ సాంగ్స్ ఇచ్చారు. సిద్దార్థ్ బీజీఎం గురించి అందరూ మాట్లాడుకుంటారు. జగ పెద్ది మా సినిమాకు దర్శకుడు. ఆయన్నుంచి నేను చాలా నేర్చుకున్నాను. ఈ సినిమాలో ఏ ఒక్కరూ కొత్త యాక్టర్ అన్న ఫీలింగ్ రాదు. మిమి లియోనార్డ్, శిల్పా ఇలా అందరూ అద్భుతంగా నటించారు.

## తకిట తదిమి తందాన ఫస్ట్ లుక్

తక్కువ బడ్జెట్ చిత్రమా? కొత్త నటీనటులా అనే విషయాన్ని పట్టించుకోకుండా మంచి కంటెంట్‌తో ఫీల్‌గుడ్‌గా నిలిచే చిత్రాలు మంచి విజయాలను అందుకొంటున్నాయని తెలంగాణా రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కంటెంట్ ప్రధానంగా వచ్చే చిత్రాలే ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచుతున్నాయని ఆయన్ తెలిపారు. "తకిట తదిమి తందాన" చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కారం అనంతరం ఆయన చిత్రబృందాన్ని అభినందిస్తూ పైవిధంగా పేర్కొన్నారు. "మర్డర్" మూవీలో హీరోగా నటించిన ఘన ఆదిత్య, నూతన తెలుగు అమ్మాయి ప్రియ జంటగా యువ దర్శకుడు రాజ్ లోహిత్ దర్శక త్వంలో ఎల్లో మాంగో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానరుపై చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన "తకిట తదిమి తందాన" చిత్ర ఫస్ట్ లుక్ ను మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ, సినీటేరియా మీడియా వర్క్స్ అధినేత వెంకట్ బులెమోని, చిత్ర దర్శకుడు రాజ్ లోహిత్, నిర్మాత చందన్ కుమార్ కొప్పులతోబాటు, నటీనటులు, టెక్నీషియన్లు పాల్గొన్నారు.





## సందీప్‌కిషన్ రీతూవర్మ లవ్ ట్రాక్

శ్రీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ 'మజాకా' హ్యుజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ మూవీ టీజర్ హిలేరియర్స్ ఎంటర్టైమెంట్ ని అందించింది. ఈ చిత్రం ఎకె ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ ల కొలాబరేషన్ లో రాజేష్ దండా నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. రీతు వర్మ హీరోయిన్ గా నటిస్తున్న మజాకాలో రావు రమేష్ అన్షు కూడా కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. మొదటి సింగిల్ బ్యాచులర్స్ ఆంథమ్ సూపర్ హిట్ అయింది. ఇప్పుడు విడుదలైన సెకండ్ సింగిల్ బేబీ మా చార్ట్ బస్టర్ లవ్ సాంగ్. ఈ పాటలో సందీప్ కిషన్ ప్రేమలో పడిన కథను బ్యూటీఫుల్ గా చూపించారు. ఈ పాట సందీప్ తండ్రి రావురమేష్, అన్షు ప్రేమకథను కూడా ప్రెజెంట్ చేస్తోంది. ట్రాక్ సెకండ్ పార్ట్ లో ఆమె తనను వివాహం చేసుకోవాలని ఎంచుకుంటే జీవితం ఎంత అద్భుతంగా ఉంటుందో హీరో నమ్మకంగా చెబుతాడు. వారి జీవితాలు ప్రతిరోజూ వాలెంటైన్స్ డే లాగా ఉండాలని కోరుకుంటాడు. సందీప్ కిషన్ ఎనర్జిటిక్ గా కనిపించారు. ఎలిగెంట్ డ్యాన్స్ మూమెంట్స్ తో ఆకట్టుకున్నారు.

## 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' ట్రైలర్



పాపాండి, రాయన్ వంటి బ్లాక్ బస్టర్‌ల తరువాత ధనుష్ 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' అంటూ దర్శకుడిగా మరోసారి అందరినీ మెప్పించేందుకు రెడీ అయ్యారు. ధనుష్ హోమ్ బ్యానర్ అయిన వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌కె ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నారు. తెలుగులో ఈ మూవీని ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి విడుదల చేస్తోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్స్‌ను పెంచేశారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన పాటలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇక తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ట్రైలర్ ప్రారంభంలో.. ధనుష్ కనిపించి ఇదొక సాధారణ ప్రేమ కథ అని అసలు కథలోకి తీసుకెళ్తాడు. ఓ ప్రేమ, బ్రేకప్ నేపథ్యంలో ఈ సినిమా ఆద్యంతం వినోదభరితంగా ఉండబోతోందని అర్థం అవుతోంది. మాజీ ప్రేయసి పెళ్లి వెళ్లాల్సిన పరిస్థితి రావడం, అక్కడ ఎదురయ్యే సంఘటనలు, ఇలా అన్నీ కూడా యూత్ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి. ప్రజెంట్ ట్రెండ్‌కు తగ్గ స్టోరీతో ధనుష్ రాబోతోన్నాడని ఈ ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. జివి ప్రకాష్ కుమార్ అద్భుతమైన పాటలు, ఆర్ఆర్ ఈ సినిమాకు ప్లస్ అవుతాయని ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. పవిష్, అనిఖా సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్, మాథ్యూ థామస్, వెంకటేష్ మీనన్, రబియా ఖాటూన్, రమ్య రంగనాథన్ ఇలా అన్ని పాత్రలకు ఇంపార్టెన్స్ ఉందని ట్రైలర్ చూస్తేనే అర్థం అవుతోంది. ప్రియాంక అరుల్ మోహన్ స్పెషల్ అప్పియరెన్స్, ఆ పాటకు సంబంధించిన బిట్ కూడా ట్రైలర్‌లో పొందు పర్చారు.



## మాళవిక ప్లేస్ కొట్టేసిన శృతి



మలయాళ భామ మాళవిక మోహనన్ త్వరలో రాజా సాబ్ తో తెలుగు ఎంట్రీ ఇస్తుంది. ఐతే డైరెక్ట్ తెలుగు సినిమా చేయలేదు కానీ మాస్టర్ తో అమ్మడు తెలుగు ఆడియన్స్ ముందుకు వచ్చింది. తమిళ్ లో ఇప్పటికే ఆడియన్స్ ని అలరిస్తున్న మాళవిక తెలుగు ఆడియన్స్ మనసులు గెలుచుకోవాలని చూస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా మీద చాలా ఆశలు పెట్టుకున్న అమ్మడు ఆ సినిమాతో తన రేంజ్ పెరుగుతుందనే ఆలోచనలో ఉంది. ఇదిలాఉంటే లోకేష్ కనకరాజ్ తో మాస్టర్ సినిమా చేసిన మాళవిక ఆ టైం లోనే కూలీ సినిమా గురించి డిస్కషన్ వచ్చిందట. రజనీ కూతురిగా ముందు తననే అనుకున్నారని కాకపోతే ఆ ఛాన్స్ మిస్ అయ్యిందని అంటుంది మాళవిక. ప్రస్తుతం లోకేష్ కనకరాజ్ సూపర్ స్టార్ రజినీతో కూలీ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో శృతి హాసన్ ఫిమేల్ లీడ్ గా నటుస్తుంది. రజిని కూతురిగా ఈ సినిమాలో శృతి హాసన్ కనిపిస్తుందని తెలుస్తుంది. ఐతే లోకేష్ ఈ పాత్ర కోసం ముందు మాళవికని అనుకున్నారని తెలుస్తుంది. ఐతే మరి ఆమెను ఎందుకు వద్దనుకున్నారో ఏమో కానీ మాళవిక ప్లేస్ లో శృతి హాసన్ వచ్చి చేరింది. ఐతే శృతి హాసన్ ఈమధ్యనే లోకేష్ కనకరాజ్ తో ఒక వీడియో సాంగ్ చేసింది. ఆ కాంబినేషన్ సెట్ అవ్వడం వల్ల ఈ ఛాన్స్ వచ్చి ఉండొచ్చని అంటున్నారు. ఈమధ్య శృతి హాసన్ తన దాకా వచ్చిన ఛాన్స్ లను వదిలేస్తుంది. అడివి శేష్ తో డెకాయిట్ సినిమా ముందు శృతి హాసన్ నే హీరోయిన్ గా ఫిక్స్ చేయగా మధ్యలో ఏమైందో ఏమో కానీ ఆమె ప్లేస్ లో మృణల్ఠాకూర్ ని తీసుకున్నారు. లాస్ట్ ఇయర్ ప్రభాస్ తో సలార్ 1 సినిమా చేసిన అమ్మడు నెక్స్ట్ తెలుగు సినిమా ఏది ఓకే చేయలేదు. తమిళ్ లో కూడా శృతి హాసన్ కేవలం కూలీ ఒక్కటే చేస్తుంది. అక్కడ మాళవిక ప్లేస్ లో శృతి హాసన్ వస్తే.. ఇక్కడ శృతి ప్లేస్ లో మృణాల్ వచ్చింది. మరి శృతి కెరీర్ మీద అంత ఫోకస్ గా లేదన్న టాక్ ఎప్పటినుంచో వినిపిస్తుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.